తరువాత రోజున ఈ గొప్ప పండుగలలో పాల్గొనుటకు వచ్చిన వారు యేసు యెరూషలేమునకు వస్తున్నాడని విన్నారు. వారు కేకలు వేయుచు కర్జూరపు మట్టలు చేత బట్టుకొని ఆయనకు కలుసుకొనుటకు బయటకు వెళ్లుచూ, " హోసన్న! ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక" ( యోహాను 12 :12-13) అనిరి.

యేసు చేసినది ఆయన సామాన్యముగా చేసేదానిక పూర్తి విభిన్నముగా ఉన్నది. ఆయన ఖచ్చితముగా తన మాటల వైపునకు ప్రజల మనస్సు తిప్పవలెననే ఈలాగు చేసెను , ఎందుకనగా ఆయన మరణ సమయము ఆసన్నమాయెను. అయితే ప్రజల ఆలోచనలకు వ్యతిరేకముగా, ఇశ్రాయేలీయులను ఆక్రమించిన రోమీయులను నెట్టి వేసేవాడుగా యుద్ధ గుఱ్ఱము పై ఆయన రావడములేదు, కాని ఒక గాడిదపై సమాధాన కర్తయగు అధిపతిగా వచ్చుచున్నాడు.

ఆ కోపము తారాస్థాయికి చేరిన రోజేదనగా క్రీస్తు దేవాలయమును శుద్ధి చేసినప్పుడు - పాపులైన అన్యుల నుండి కాదు, కాని పాపులైన యూదులనుండి - మరియు నాయకులు మరియు ప్రధానయాజకుల కోపము కట్టలు తెంచుకున్నది. మత్తయి వ్రాస్తునట్లు వారు కోపముతో మండి పడిరి ( మత్తయి 21 : 15).

ఒక వెయ్యి సంవత్సరాల క్రితం, దావీదు గొప్ప జయధ్వనులు మరియు పాటలతో యెరూషలేములోప్రవేశించినపుడు, ఆయన ఎవరికైతే తన రాజ్యమును అప్పగించివేయాలనుకున్నాడో ఆ భార్య అతనిని తన కిటికీ నుండి తన భర్త బట్టలు లేకుండా దేవునియందు నాట్యమాడుచు మరియు ఆరాధించడం చూసింది. వెంటనే ఆమె బయటకు వెళ్లి ఆయన పై అరవడము మొదలు పెట్టింది, ' ఈ రోజు నీవు చాలా గొప్పవాడవు' మరియు ' నీవు ముసలివానివలె ప్రవర్తించితివి, నీ సేవకులు మరియు దాసీలముందు అర్ధ నగ్నముగా నాట్యమాడుచున్నావు' అని అన్నది.

కాని రాజు సమాధానమిస్తూ " ఇశ్రాయేలీయులకు తన జనుల మీద నన్ను అధిపతిగా నిర్ణయించుటకై నన్ను యేర్పరచుకొనిన యెహోవా సన్నిధిని నేనాలాగు చేసితిని ఇంతకంటే మరియెక్కువగా నేను తృణీకరింపబడి నా దృష్టికి నేను అల్పుడనై నీవు చెప్పిన పనికత్తెల దృష్టికి ఘనుడనగుదును.

అప్పుడు అసలైన వాక్యము వ్రాయబడింది మరియు మీకాలు పిల్లలను కనక యు ండెను ( 2 సమూ 6 : 20-23).

ఎందుకనగా ఈ పురాతన చరిత్ర జ్ఞాపకము చేసుకుంటున్నాము? ఎందుకనగా యేసు పనులను బట్టి యూదానాయకులు ఆయనను గద్దించిన వెంటనే ఆయన ఫ లించని అంజూరపు చెట్టును శపించెను - అది ఇశ్రాయేలుకు సూచన - 'ఇక మీదట ఎన్నటికిని నీవు కాపు కాయకుందువుగాక ' అని చెప్పెను ( మత్తయి 21 : 15-19) మ రియు 2000 సంవత్సరముల వరకూ క్రీస్తుకొరకు ఏర్పాటు చేయబడిన పెండ్లి కుమార్తె, ఇశ్రాయులు, ఆత్మీయముగా పిల్లలను కనకయుండెను.ఇవన్ని దావీదుమ రియు మీకాలు దినములలోనే ముందుగా చెప్పబడెను.

ఈ పురాతన మాటలు ఎంత ఖశ్చితము! అన్ని విషయములలో సర్దుకొని పోవుట అనేది మంచి లక్షణము - అన్ని విషయములలో కాని దేవునికి సరైన స్థానమిచ్చుట లో కాక మిగిలిన వాటిలో అయితే కాలిపోతున్న ఇంటిలోనుండి పారిపోకుండా, మరియు పడవ మునిగి పోతుండగా సంరక్షించు లైఫ్ బెల్టు వేసుకోకుండా సర్దు కుపోదాము అనే విధానము ఉండకూడదు. మన జీవితములు దేవుని దయ అనే దారముతో వ్రేలాడుచున్నాయి, మనము మన ఆశలను ప్రాపంచకమైన వాటిపై ఉం చి మనమే ఆ దారమును తెంచివేసుకుంటాము.దేవుడు ప్రేమిస్తే మనకు సమాధాన ము కలిగించే విషయములన్నీ మన కన్నుల నుండి దాచివేయబడును గాక!

యేసు ఈ పరిశుద్ధపట్టణమును చూచినప్పుడు కార్చిన కన్నీళ్ల గూర్చి ఏడ్చుచు, ' నీవు ను ఈ నీ దినమందైనను సమాధాన సంబంధమైన సంగతులను తెలిసికొనిన యెడల నీకెంతోమేలు, గాని యిప్పుడవి నీ కన్నులకు మరుగు చేయబడియున్నవి.( ప్ర భువు) నిన్ను దర్శించిన కాలము నీవు ఎరుగకుంటివి గనుక నీ శత్రువులు నీ చుట్టు గట్టు కట్టి ముట్టడివేసి, అన్ని ప్రక్కలను నిన్ను అరికట్టి, నీలో నున్న నీ పిల్లలతో కూడా నిన్ను నేల కలిపి, నీలో రాతిమీద రాయి నిలిచి యుండనియ్యని దినములు వచ్చు నని' చెప్పెను. ( లూకా 19 : 41 - 44).

యేసు ఈ మాటలు ప్రవచించిన 40 సంవత్సరములకు రోమా సైన్యము యెరూష లేము పట్టణమునూ మరియు ఆలయమును నాశనము చేసిరి. వందల వేలమంది చెరలోనికి వెళ్లిపోయారు, మిగిలిన యూదులు బానిసలుగా అమ్మి వేయబడ్డారు.

ఈసువార్త యూదులకు మొదట బోధించబడినది, అందుకే దేవుడు మొదటిగా వా రిని తీర్పు తీర్చాడు. ఈ రీతిగా వారు మిగిలిన అన్యరాజ్యములకు ఒక మాదిరిగా ఉ ంటూ ఎక్కడ ఈ సువార్త వినిపించబడినదో వాటన్నిటకి దేవుడు తీర్పుతీర్చును అని చెబుతున్నారు.

ఈ రీతిగా యేసు నశించిపోవుచున్నవారిని ప్రేమించుటే దేవుని హృదయము మరి యు సువార్త యొక్క ముఖ్య ఉద్ధేశము అని తెలియచేసారు. ఈ ఏడ్చిన రక్షకుని మన

ము నమ్మవచ్చును, ఆయన కనీళ్లు మన భయములను తొలగించును. దీని తర్వాత వెంటనే చీల్చబడిన మరియు మన పాపభారము భరించిన ఆయన శరీరము సిలువకు అంటగొట్టబడనై యున్నది. మానవులకు తెలిసిన ఏడ్చిన దేవుడు ఈయన ఒక్కడే, గాయపర్చబడిన దేవుడు, తన ప్రజలకొరకు, తనకు తానుగా బలిగా అర్పించబడిన ఏకైక దేవుడు.

ఈ పట్టణములో ప్రవేశించిన తరువాత యేసు ఆ పట్టణ అతి ముఖ్య ప్రదేశమైన ఆలయమునకు వెళ్ళెను. ఆయన తన పరిచర్య మొదటిలోను మరియు అంతములోను ఒక తీర్పరిగా ప్రవర్తించెను. ' యేసు దేవాలయములో ప్రవేసించి క్రయవిక్రయములు చేయువారినందరిని వెళ్ళగొట్టి, రూకలు మార్చువారి బల్లలను గువ్వలమ్ము వారి పీఠములను పడద్రోసి - నా మందిరము ప్రార్ధన మందిరమనబడును అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడి వారనెను' ( మత్తయి 21: 12,13).

ప్రపంచములో మంచి మతము గొప్పసంగతి అలాగే చెడ్డ మతము బహు చెడ్డదిగా యున్నది. అయితే సాధారణముగా చెడ్డ మతములను చూస్తాము, మరియు క్రీస్తు ఆలయమును శుభ్రపరుచుట సంఘములో నిత్యము జరుగవలసిన ఉత్తేజింప చేయటకు సూచనగా ఉన్నది.

ఒక వ్యక్తి కారులు నిలిపే ప్రాంతములో పండుకున్నంత మాత్రాన ఒక కారుగా ఎలా మారలేడో అలాగే ఒక వ్యక్తి సంఘమునకు వెళ్లినంత మాత్రన క్రైస్తవుడుగా మారలేడు. నిజమైన క్రైస్తవులు ఎవరనగా ఏ వ్యక్తి మరియు స్త్రీ జీవితములో క్రీస్తు వుంటాడో వారే. ఏ వ్యక్తి యొక్క జీవితములో లేక సంఘములో క్రీస్తు ముఖ్యస్థానములో ఉండకుండా తొలగించబడతాడో అప్పడు మతము చెడ్డదిగా మారిపోతుంది అప్పుడు మరలా ఉత్తేజింప చేయబడాలి.

క్రీస్తు మరియు కయపు కు మధ్య విభేదము మరింత హెచ్చు చేయబడినది.పొడువైన, మతబోధకుడు మరియు వృద్దుడైన కయిపు, ఒక మనుష్యుడు ప్రజలకొరకు చనిపోవుట ప్రయోజనకరమని చెప్పిన సన్నివేశమును ఆలోచించుకొండి.ఎన్నో వందల సంవత్సరాలు పరిశుద్ధ చరిత్ర గలిగి మరియు మెస్సియా రాకకొరకు సర్వ ప్రపంచమును సిద్దము చేయుటకు ఏర్పాటు చేయబడిన యూదామాత్రమే తాను ఆంాధించే దేవుని శిలువ వేయుటకు సిద్దపడినది. ప్రతి నిజాయితి గల వ్యక్తి లేక స్త్రీ ఆ రోజున క్రీస్తునైన లేక కయిఫాను ఎన్నుకోవాలి - ఎంతో ఘనత వహించిన చరిత్రగల, ఆచారాలు గల మతమా లేక దయ గల నేనే మార్గము, సత్యము మరియు జీవవు అని సెలవిచ్చిన వారిలో ఒకరిని ఎన్నుకోవలసిన సమయము.

ప్రతి సంఘము ప్రతి ఆచారమును, ప్రతి కట్టుబాటును మరియు ప్రతి అలవాటును దేవుని కుమారుని మాటలతో కొలిచి చూచుకోవాలి.

మీరు గమనించియుండి యుంటారు క్రీస్తు యెరూషలేములో ప్రవేశించగానే ఆయన పరిచర్య విధానమే మారి పోయినది. ఆయన పనులు మరియు మాటలు తీర్పును చూపిస్తున్నాయి. ఆయన ఆలయమును శుభ్రపర్చిన తర్వాత ఆయన ఉపవాసములు మరియు హెచ్చరికలు ఇశ్రాయేలు తప్పిదములను త్వరలో జరిగే ఉగ్రతను గూర్చియై యున్నవి.

# 5 యేసు గ్రీకులకు సువార్త ప్రకటించుట

యూదా ప్రధానులు యేసును ఎలాగైనా యూదుల నుండి తప్పించి మరియు రోవి
ాయుల చేత సమస్య ఎదుర్కోనులాగున చేయవలెననే ఆత్రుతతో - ఒక ప్రశ్నతో ఆ
యన యొద్దకు వచ్చిరి రోమా కు పన్ను చెల్లించ వలెనా లేదా ?

యేసు వారితో ఒక దేనారము నాకు చూపుడి, దీని మీద రూపమును పై వ్రాతయు
ఎవనివని? అడుగగా

వారు 'కైసరు' వనిరి

అందుకాయన -' అలాగైతే కైసరునకును, దేవునివి దేవునికిని చెల్లించుడని' వారి
తో చెప్పెను ( లూకా 20: 20-26).

క్రీస్తు జతచేసిన దానిని మనము వేరుచేయకూడదు. ఈ రాజ్యము కొరకు దేవుని ని
యమములను కాలరాయకూడదు; అలాగే ఒక రాజ్యములో క్రైస్తవులముగా మన
పనులు నెరవేర్చకుండ ఉండకూడదు.

యూదా ప్రధానులతో ఒక రోజు వాదోపవాదము తరువాత, యేసు ఒక ప్రశ్నతో
వారిని ఇరకాటములో పడవేసెను : 'మెస్సియా'ను గూర్చి మీకేమి తోచుచున్నది? ఆ
యన ఎవరి కుమారుడు? ( మత్తయి 22 : 42).

ఈ ఒక్క ప్రశ్నకు వారు సరిగా సమాధానమివ్వ గలిగితే వారు మిగిలిన అన్ని ప్రశ్నల
కు సమాధానము దొరికి యుండేది.

వారు, 'దావీదు కుమారుడు' అని అన్నారు.

క్రీస్తు ఇప్పుడు వారిని రెండవ ప్రశ్న అడుగుతున్నారు, దావీదు మెస్సియ్యను ప్రభువు
అని పిలిస్తే! ఆయన దావీదుకు ఎలా కుమారుడగును?

అందరికన్న ముందు ఉన్న దేవుని కుమారుడు దావీదు కుమారుడగా ఉండి కూడ
ా ప్రభువై యుండగలడు.

ఎవడును మారుమాట చెప్పలేక పోయెను. మరియు ఆదినము నుండి ఎవడును ఆ
యనను ఒక్క ప్రశ్నయు అడుగ తెగింపలేదు.

తరములలో ఎప్పుడు గెలిచే వానితో ఇంకా తర్కించడము వలన ఉపయోగము ఉం డదు.

ఒక రోజు క్రీస్తు మొదట ప్రశ్న నీకు భిన్నముగా అనిపించును నా గురించి క్రీస్తు ఏమ నుకొనును?

## గ్రీకులకు సువార్త

యేసు భూలోక జీవిత ప్రారంభములో తూర్పునుండి జ్ఞానులు ఆయన చూచుటకు వచ్చిరి. ఇప్పుడు, ఆయన జీవిత అంతములో పడమర నుండి అదే ఉద్ధేశముతో జ్ఞానులు వచ్చిరి. క్రీస్తు చాలా చిన్న రూపములో వారికేమి కావాలో అది యిస్తున్నార ు : ' మనుష్య కుమారుడు మహిమ పొందవలసిన గడియ వచ్చియున్నది. గోధుమగి ంజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించు వాడు దానిని పోగొ ట్టుకొనును ; ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించు వాడు నిత్య జీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను, ఒకడు నన్ను సేవిం చిన యెడల నన్ను వెంబడింపలెను, అప్పుడు నేను ఎక్కడ ఉందునో అక్కడ నా సేవ కుడును ఉండును; ఒకడు నన్ను సేవించిన యెడల నాతండ్రి అతని ఘనపరచును; (యోహాను 12 : 23-26).

మనకు మనము చనిపోవుటే జీవము యొక్క ముఖ్య ద్వారము ఇది ప్రపంచములో ఉన్న వేలకోట్ల వితనముల ద్వారా నేర్పబడుతున్నది. విత్తనము చావకపోతే పంటకో యుట కూర్చుకొనుట యుండదు.

కనుక ప్రశ్న ఏమనగా, ' మన మెలా జీవించాలి'? - గ్రీకులకు ఎన్నో శతాబ్ధములుగా ఇష్టమైన ప్రశ్నకు యేసు జవాబిచ్చాడు.

మనము కూడా, గ్రీకులవలె పట్టాభిషేకము కొరకు ఎదురు చూస్తున్నాము, కాని ము ందుగా సిలువ మరణము ఉండాలి. దేవుడు మనకు అవసరమైన వాటిలో మనకు అధిక ఇష్టమైనవాటిని త్యజించమని అడగడు, కాని మనము ఇష్టపడేవి మరియు హానికలిగించే వాటిని త్యజించమంటున్నారు.

యేసు సిలువలో చూపిన నియమమే మన హృదయములను, ఆలోచనలను మరి యు ఆశలను సరిగా నడిపించును. మనము కూడా యేసువలె మన స్వార్ధమును సిలువవేసి, ఇతరులకొరకు మనలను మనము త్యజించుకుంటే అప్పుడే మనము ని జముగా జీవించడం ప్రారంభిస్తాము. వేరే మార్గము లేదు ఈ సువార్తనే ఆ పెంతికొ స్తు దిన శక్తిని బట్టి ఈ భూ చరిత్ర అంత్యకాలములోనూ ప్రకటించుచున్నాము.

ఈ సమయములోనే యేసు: ఇప్పుడు ఈ లోకమునకు తీర్పు జరుగుచున్నది, ఇప్పు డు ఈ లోకాధికారి బయటకు త్రోసివేయబడును. నేను భూమి మీద పైకెత్తబడిన

యెడల అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందును అనెను ( యోహాను 12 : 31,32) .

అద్భుతములో అద్భుతము : తన దుర్మార్గతకు శిక్షగా ఈ లోకము సిలువ వేయబడ వలసి యుండగా, పాపరహితుడైన దేవుని కుమారుడు దానిని పొందుబోవుచున్నాడు. ప్రపంచము మంచికి, న్యాయమునకు మరియు దయకు వ్యతిరేకముగా చేసిన వాటికి శిక్ష పొందుటకు అర్హుడైయుండెను, కాని తన పై విశ్వాసముంచిన వారందరి పాపములను తనపై వేసుకొని, వారికి బదులుగా చనిపోబోవు చున్నారు.

ఇప్పుడే, ఒకే సమయములో క్రీస్తు శిక్ష దినము గూర్చి మరియు కలువరిని గూర్చి ఎలా మాట్లాడగలరు? ఎందకనగా సిలువ పైనే మన పాపముల కొరకు ఆయన తీర్పు తీర్చబడి చంపబడెను. దీని అర్థమేమనగా ఆయన తమకు బదులుగా బలియాయెనని ఎవరు విశ్వసిస్తారో వారికి ఆ మహాదినమున తీర్పు ఉండదు. ఎందుకనగా యేసు వారికొరకు ముందుగానే తీర్పు తీర్చబడెను. దేవుడు ఒకే పనికొరకు రెండు సార్లు వ్యయము చెల్లించమని అడగరు.

యేసు యొక్క రెండు రాకడలు ఉన్నాయి : ఆయన మొదటి రాకడలో ‘ యేసు క్రీస్తు పాపులను ం క్షించడానికి వచ్చారు’ (1 తిమో 1 : 15) మరియు ‘ ఆయన రెండవ సారి కనబడును, ఇప్పడు పాపము బరించుటకు కాదు, కాని ఆయన కొరకు ఎదురు చూస్తున్న వారికి నిత్యజీవము నిచ్చుటకు ( హెబ్రీ 9 : 28).

రెండు రాకడలు ఉన్నట్లుగానే, రెండు తీర్పులు ఉన్నాయి, యేసు మొదటి రాకడలో ఆయన పై విశ్వాసముంచు వారందరి కొరకు ఆయన తీర్పు తీర్చబడి చనిపోయాడు. ఆయన రెండవ రాకడలో ఆయన అభిషేక బలియాగము తమ కొరకే అని నవ్మని వారు వారివారి పాపములు కొరకు తీర్పు తీర్చబడి చంపబడుదురు.

యేసు సిలువలో దేవుని నుండి మరియు జీవము నుండి తుంచివేయ బడ్డాడో ( మత్తయి 27 : 46) అదే రీతిగా మార్పు చెందని పాపులు క్రీస్తు రెండవ రాకడలో దేవుని నుండి మరియు జీవము నుండి తుంచివేయబడుదురు( 2 థెస్స 1 : 7-9) కాని ఈ పాపులు నిత్యజీవమునకు మరలా పునరుత్థానము చెందరు ఎందుకనగా పాపము వారిలోనే యున్నది. యేసు మన కొరకు చని పోయినపుడు మన పాపము ఆయనపై యున్నది, ఆయనలో కాదు. పాపము ఆయన వ్యక్తిత్వముపై ప్రభావము చూపలేదు కనుక దేవుడు ఆయనను మరణము నుండి తిరిగి లేపెను.

మన ఆలోచనలలో ఎప్పడూ యేసు రెండు రాకడలను ఉంచుకోకపోయినట్లయితే , ఆయన రెండవ రాకడకు సిద్ధపడలేము, క్రీస్తు మన న్యాయాధిపతిగా ప్రపంచమునకు వచ్చుటను, ఆయన మన రక్షకుడు అని తెలుసుకోకుండే ఆలోచిస్తే బహు భయంకరముగా అనిపిస్తుంది. ఆయన కలువరిని ముందుగా ఆలోచించకుండా ఆ గొప్ప తీర్పుదినమును గూర్చి ఆలోచించుట ప్రాణాంతకమే అవుతుంది.

యోహా 12 : 31-33 లో క్రీస్తు కలువరిలో తన మరణమును గూర్చి ముందుగానే చెప్పినప్పుడు ఆయన రెండు సున్నితమైన అంశములను ఒక దానిపై ఒకటిగా ఆయన ఉంచారు. ఆయన చెబ్తు ' 'ఇప్పుడు ఈ లోకమునకు తీర్పు జరుగుచున్నది - కలువరిలో క్రీస్తు భూమికి మరియు ఆకాశమునకు మద్య వ్రేలాడ బడ్డాడు, ఆయన సర్వ మానవాళిని రెండుగా విభజించిన న్యాయాధిపతి - రక్షింపబడిన వారు మరియు నశించినవారు - ఆయన ఎలాగున కల్వరిలో రెండు దొంగలను విభజించారో అలాగే.

యేసు మన కొరకు బలియాయెను అనే సువార్త ప్రపంచమంతటా ప్రకటింపబడినప్పడే దాని విన్నవారందరికీ తీర్పుదినము అని యోహాను సువార్త బోదించుచున్నది . ఎవరైతే ఈ సువార్తను విని యేసు వారికి బదులుగా మరణించెనని విశ్వసిస్తారో వారి తీర్పు తీర్చబడి ఆ సమయములో విడుదల చేయ బడతారు. అయితే ఎవరు ఈ మాట విని క్రీస్తు మరణము నాకు బదులుగా అని విశ్వసించరో వారు తీరు తీర్చబడి ఆ సమయములో మరణమునకు అప్పగింప బడుదురు. బైబిలులో ' ఆయన యందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపని వాడు దేవుని అద్వితీయ కుమారునినామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునపే తీర్పు తీర్చబడెను' (యోహాను 3 : 18).

ఈ తీర్పు సిలువలో ప్రారంభించబడి యేసు రెండవరాకడతో ముగియును. తీర్పులో నీ పేరు యేసు నీకు బదులుగా చనిపోయి నీ పాపపరిహారము చెల్లించెను అనే సువార్త విన్నప్పడే బయటకు వస్తుంది. బైబిలులో ఏలయనగా మనమింకా బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనుల కొరకు చనిపోయను' ( రోమా 5 : 6, 8).

యేసు నీ కొరకు చనిపోయాడన్న దానిని నీవు గ్రహించే విధానమే నీ గమ్యమును నిర్ణయిస్తుంది ఆయన నీకు బదులుగా బలియాయెనని నీవు అంగీకరిస్తే ఆయన తిరిగి వచ్చినప్పడు అమర్త్వ స్థితినిచ్చును. ఆయన బలియాగమును తృణీకరిస్తే ఆ రోజున నీవు నిత్యజీవమును పోగొట్టుకుందువు యేసు తిరిగి వచ్చినప్పడు చేసే తీర్పు నీ గమ్యమును నిర్ణయించదుకాని - నీవు సిలువను చూచినప్పడే నీవే నిర్ణయించుకొందువు. యేసును ప్రభువుగా మరియు రక్షకుడుగా నీవు అంగీకరిస్తావా లేక తృణీకరిస్తావా అనే దానిపైనే యేసు తిరిగి వచ్చినప్పడు తీర్చే తీర్పుగా నీ కొరకు నిర్ణయించబడుతుంది.

# 6 చెడ్డ మతముపై యేసు తీర్పు

ఇప్పుడు మనము యేసు ప్రజలందరి మద్య చేసిన చివరి ప్రసంగము దగ్గరకు వచ్చాము. దీని తర్వాత కేవలము తన శిష్యులతో మరియు రహస్యముగా మాత్రమే ఆయన మాట్లాడటము చూస్తాము.

మత్తయి 5 లో యేసు తన పరిచర్యను 8 ఆశీర్వాదములతో ప్రారంభించారు. ఇక్కడ మత్తయి 23 లో యేసు తన పరిచర్యను ఎనిమిది ముఖ్య అభియోగములతో ముగిస్తున్నారు.

యేసు ఉపన్యాసము ఒక చెడ్డమతములోని అన్ని సాధారణ విషయములను గూర్చి అనేకమైన మతములు చెడ్డవని మర్చిపోవద్దు. ఒక వేళ నా మతము నన్ను యేసువలె, క్షమించ గలిగే వానిగా, మంచివాడుగా, సత్యవంతునిగా మార్చక పోయినట్లయితే అది బైబిలు పరమైన మతముకాదు. ఒక వేళ నీవు అనుకరిస్తున్న మతము పరలోకము నుండా లేక పాతాళము నుండా అని తెలుసుకోవాలనుకుంటే మత్తయి 23వ అధ్యాయము ఆ విషయము చెబుతుంది.

మనలో కొంతమంది మత్తయి 23 ఉత్తేజబరిత అధ్యాయముగా కనుగొన్నాము, ఎందుకనగా కేవలము అబద్ద మతములే ప్రజలను ఒత్తిడి చేసి, అదిమి యుంచునని తెలియజేస్తుంది. **యేసు** ఆయన కాలములో ఉన్న మతనాయకులను : మోయ శక్యముకాని భారమైన బరువులు కట్టి మనుష్యుల భుజములమీద వారు పెట్టుదురేగాని తమ వ్రేలితోనైన వాటిని కదలింపనొల్లరు( 4 వచనము) ' నీకు నిజమైన విశ్వాసము ఉంటే - నిజ మతము - అది భారము కాదు, అది భరించలేనిది కాదు' అనేది క్రీస్తు చెప్పే విధానము.

అనేక నియమాలు నిబంధనలు కలిగిన ఏ మతమైనా పక్షపాతముగల మతమే , నిజమైన మతము నీకు రెక్కల నిచ్చునుగాని భారమును కాదు అది పక్షికి రెక్కల వలెను మరియు ఓడకు చుక్కాని వలె నుండును నిజ మతముయొక్క ముఖ్య విషయము పాపక్షమాపణ, ప్రేమ మరియు దయ, మరియు విజ్ఞానము మరియు మనలను రక్షించి సహాయము చేయగల పరలోక తండ్రి యొక్క శక్తి. నిజమైన మతము విశ్వాసము, నమ్మకము మరియు ప్రేమను గూర్చినదై యున్నది ( 1 కొరింథి 13 : 13).

అపవాధి మతములో ఉన్న విషయములను ఒకటి తర్వాత ఒకటిగా క్రీస్తు వివరిస్తు న్నారు. మొదటిది మతపర గర్వము అది దేవునికి చెందవలసిన గౌరవమును నాయ ంకులు తమకు అన్వయించుకోవడములో ఉంటుంది ( 1-12 వచనములు) ఆ గర్వమ ు వారిని బైబిలులో లేని నియమాలను ఏర్పాటు చేసి వాటిని బోదించునట్లు చేస్తుంది . ఒక రోజు వచ్చును ఆ రోజున ఈ విషయములన్నీ వేళ్లతో సహా పెరికివేయబడును ( మత్తయి 15 : 13) రెండవది, దేవుని వద్దకు మరియు నిత్యజీవమునకు ద్వారమును తెరచి యుంచుటకు బదులు దానిని మూసివేసి ప్రజలను పరలోకమునకు వెలుప ల ఉంచివేసిరి. మూడువది, ఒక వ్యక్తి మార్చడానికి వారు భూమిని మరియు సము ద్రములన్నిటి చుట్టు వచ్చేస్తారు కాని ఆ వ్యక్తి తమతో కలిసిన తరువాత అతనిని తవ ంకంటే రెండింతలు హెచ్చుగా నరకవారసునిగా మార్చివేస్తారు ( 15 వచనము).

తమ మతము కొరకు ప్రజలు గెల్చుకోనే అనే తప్పుడు బోదనలు కలవు కాని క్రైస్తవ లు మాత్రము ప్రజలను క్రీస్తు కొరకు మాత్రము జయించాలి. వర్గము ద్వారా రక్షణ వ ంటిది ఎక్కడా లేదుకాని, రక్షణ యేసునందు విశ్వాసము వలన మాత్రమే సంఘము యొక్క పని మార్పుచెందిన వారికి వారి ఆలోచన వైపు త్రిప్పడముగాని, క్రీస్తువైపు తిప్పుట.

క్రీస్తు నాల్గవ హెచ్చరిక ఆ కాలములో ఉన్న మొక్కులు మరియు ప్రమాణములకు వ్య తిరేకముగా పరిశయ్యులు ప్రజలకు కొన్ని సందర్భములో అబద్ధము చెప్పడము పం ్వలేదు అని బోదించారు. యేసు మొక్కు కోవడములో ఉన్న ఖఠిన నియమాలు గూ ర్చి చెబుతూ అన్ని సమయములలో నిజము చెప్పడము శ్రేయస్కరము అని చెప్పారు. ( 16 - 22 వచనాలు).

ఆయన ఐదువ హెచ్చరిక చిన్న వాటిని పెద్దవిగా మరియు పెద్దవాటిని చిన్నవిగా మార్చువారిని గూర్చి ఆయన మత నాయకులను చిన్న ఈగను వదిలి ఒంటేలను మి ంగివేసే గృడ్డి మార్గదర్శులుగా చిత్రీకరించాడు. ' పుదీనాలోను, సోపులోను, జిలకఱ్ఱ లోను పదియవ వంతు చెల్లించి. ధర్మ శాస్త్రములో ప్రధానమైన విషయములను, అ నగా న్యాయమును కనికరమును, విశ్వాసమును విడిచి పెట్టితిరి, వాటిని మానక వాటిని చేయవలసి యుండెను (23 - 24వచనాలు).

అబద్ధ మతము యొక్క ఆనవాలు ఏమనగా చిన్నవాటిని ఎంతో గొప్పగా చూపు టము మరియు విశ్వాసము,నమ్మకము మరియు ప్రేమఅనే క్రీస్తు బోధించినవాటిని విడిచిపెట్టుట.

యేసు ఆరవ హెచ్చరిక బయటిరూపముపై ప్రాధాన్యత ఇచ్చి తన ప్రజల హృదయ ములను పట్టిచ్చు కోని మత్తము పై అబద్ద మతాలు బయటికి మంచి రూపమును చ ూపిస్తాయి కాని లోపల కేవలము లోబత్వము మరియు స్వార్ధము కలిగి యుంటాయి ు' యేసు గిన్నెయు పళ్ళెమును వెలుపల శుద్ధియగునట్లుగా ముందు వాటి లోపల శు ద్ధిచేయుము. ( 25, 26 వచనాలు).

ఏడవ హెచ్చరిక తనకు సమీపముగా వచ్చిన వారిని కూడా పాడుచేసిన సున్నము కొట్టిన సమాధుల వంటి మతమునకు వ్యతిరేకముగా ఆయన  వేషధారులైన నాయ ుకులు సున్నము కొట్టినసామాధుల వంటి వారు అని అన్నారు.బయట అవి అందము గా ఉంటాయి కాని లోపల కుల్లిపోయిన మాంసము మరియు  చచ్చిపోయిన మను ష్యుల ఎముకలు ఉంటాయి. 'మీరు అలాంటివారే ' అన్నారు ' మీరు బాహ్యముగా మంచివారు కాని లోపల చెడ్డవారు' అయితే హృదయములో మార్పు తెచ్చుటకు ప్ర యత్నించమని యేసు చెప్పెను.

( 27, 28 వచనాలు).

యేసు చివరి హేచ్చరిక దేవుని చేత పంపబడిన ప్రవక్తలను చంపిన తమ పితరుల తో మాకు సంబంధములేదు అని చెప్పకొనుటకు వారికోసం కట్టడాలు నిర్మిచిన ఎ ారికి వ్యతిరేఖముగా

వారి పితరులు ప్రవక్తలను చంపిరి ఎందుకనగా ప్రవక్తలు వారి ఆచారములు దురా ్ర్గమైనవి వారిని ఎదిరించిరి, అలాగే యేసుకూడా పరిశయ్యుల మరియు మత బో ధకుల దుర్మార్గబోదలను వ్యతిరేకించిరి. మేము ప్రవక్తలను ఎంత మాత్రము చంపలే దనే వేషధారులే యేసును చంపుటకు కారకులు ( 29 - 35 వచనాలు).

36వ వచనములో యేసు ఆయన దినము యొక్క తీర్పు యూదుల దశము పైకి ఈ విషయములన్నిటిని  బట్టి వస్తుందని  చెప్పెను. ఆ తీర్పు రోమా సైనికులు ఆ దేశము ను ఆక్రమించారు,  అన్ని పట్టణాలను ఆక్రమించుకున్నారు, చంపివేశారు మరియు అందరు ప్రజలను బానిసలుగా మార్చుటకు క్రీ. శ॥ 70లో వచ్చింది.

చివరిలో ఎంతో భాదతో యేసు ' యెరుషలేమా, యెరుషలేమా,, ప్రవక్తలను చంపు చును నీ యొద్దకు పంపబడిన వారిని  రాళ్ళతో కొట్టుచును ఉండుదానా, కోడి తన ప్లిలను రెక్కల క్రింద కేలాగు చెర్చుకోనునో అలాగే నేనును నీ పిల్లలను ఎన్నోమారు లు చేర్చుకొనవలెనని యుంటిని గాని  మీరు ఒల్లకపోతిరి. ఇదిగో  మీ యిల్లు మీక ు విడువబడియున్నది. ఇది మొదటుకొని - ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడు ను గాక మీరు చెప్ప వరకు నన్ను చూడరని మీతో చెప్పచున్నాను. ( 37 -39 వచ నాలు)

ఇక్కడ ఏ వ్యక్తి మాట్లాడడము లేదు, అనేక సార్లు యెరూషలేమును      కాపాడడాని కి ప్రయత్నించారు, ఎలాగున ఒక కోడి తన పిల్లలను  రెక్కలక్రింద కాపాడినట్లుగా, ఆయన మంచి, సౌమ్యమైన మరియు దయగల దేవుడు. ఇది తప్పకుండా అంత దు ర్మార్గమైన మతమును గూర్చి దైవకృపతో మాట్లాడిన మధురమైన మాటలు అని చె ప్ప వచ్చు మనము ఆయన తీర్పుకు అర్హులమేకాని మనము ఆయన ప్రేమను ఆపలే ము. ఆయన హృదములో మన యెడల ఎప్పడు ప్రేమ ఉంటుంది. మనము ఆయన ను వెడుకుంటే సహాయమ చేయుటకు ఆయన ఎప్పడు సిద్దమే.

మత్తయి 23 అధ్యాయము చివరిలో యేసు ఎంత అద్భుతమైన రూపమును చూపించారు. ఇక్కడ తల్లి కోడి యున్నది. అది అపాయమును గ్రహిస్తే వెంటనే చిన్న శబ్ధము చేస్తుంది వెంటనే పిల్లలు పరుగెత్తుతూ దగ్గరకు వచ్చివేస్తాయి. అవి ఎక్కడవాటికి నెమ్మది మరియు ఆధరణ లబిస్తుందో ఆ తల్లి రోమ్మన అనుకొని ఆ దట్టమైన రెక్కల చాటున దాగుకుంటాయి. ఆకాశము లో ఎగురుచున్న ఆ భయంకర గ్రద్ద ఆ పిల్లలను ఏమి చెయ్యలేదు. అవి తమ తల్లి రెక్కల క్రింద ఉన్నాయి. అవి ఖశ్చితముగా సురక్షితముగా, సౌకర్యవంతముగా మరియ సంతోసముగా ఉన్నాయి. మనము వాటి వలె ఉండుట మన ధన్యత మనము దేవుని గూర్చి సరిగా తెలుసుకుంటే మనము ధన్యులము కాగలము.

## 7 అంత్య కాలమును గూర్చిన యేసు ప్రవచనము

యేసు మత్తయి 24, 25, లూకా 21 మరియు మార్కు 21 లోని ప్రవచన ప్రసంగ మును యెరుషలేమునకు పైగా వ్యాపించిన ఒలీవా కొండపై నుండి చేసారు కనుక ఒలివా ప్రసంగము అంటారు. ఈ ప్రసంగములో ఆయన తన ప్రజలకు లోకాంతవ ును గూర్చి మరియు ఆ సమములో వారేమి చెయ్యాలో చెప్పారు. యేసు వాటిని క్రీ॥ శ॥ 70లో యోరుషలేము పడద్రోయబడుటకే కాక అంత్యకాలములో జరిగే సంగ తులకు కూడా సరిపోయే విధముగా చెప్పారు. ఇంకొక మాటలో చెప్పాలంటే యెర ుషలేమునకు జరిగినట్లే ఈ మత ప్రపంమునకు కూడా ఇంకా హెచ్చయిన విదముగ ా అంత్యకాలములో జరుగును.

ఈ ఒలీవా సందేశమంతా క్రీస్తును గూర్చియే ఎందుకంటే క్రీస్తు నీకు మరియు నాకు బదులుగా చనిపాయెనను సువార్త సర్వలోకములో ప్రకటింపబడవలెను అటు త రువాత అంతము వచ్చును ( మత్తయి 24 : 14) మనకొరకు చనిపోయిన ఆయనే రాజులకు రాజుగా మరియు ప్రభువుల ప్రభువుగా మహిమతో తిరిగి రానైయున్నా రు. ఇది తరువాత అధ్యాయములకు గొప్ప గుర్తింపు ఇచ్చినది!

యేసు ప్రసంగములో మొదటి నుండి చివరి వరకు ఉన్నది హెచ్చరిక మరియు సత్య మును చెప్పడము కాదుగాని సత్య ప్రవర్తన కలిగి యుండునని ప్రొత్సహామే.

దానిలో జరుగబోవు సంగతులు కూడా ఉన్నాయి : మత పర కలహాలు మరియు హింసలు; దేశ మరియు ప్రపంచ పరిస్థితులలో పెరిగిపోతున్న అయోమయ పరిస్థి తులు, భూకంపములు, సువార్త ప్రపంచమంతటా ప్రకటింపబడుట, మతములు ది గజారిపోవుట, మహా శ్రమలకాలము, అంత్యక్రీస్తు ఆగమనము, సృష్టిలో మార్పులు ‿ కీస్తు తన ప్రజలకొరకు వచ్చుటతో పూర్తిచేయబడును.

ఈ విషయములన్నీ మూడు భాగములుగా విభజంచవచ్చు: శ్రమకాలమునకు ముం దు వచ్చు పరిస్థితులు, శ్రమల కాలములోని పరిస్థితులు, మరియు ఆ శ్రమల నుండి ‿ కీస్తు తన వారిని విడిపించుట. ఈ శ్రమకాల ప్రారంభము ‘నాశనకరమైన హేయవ స్తువు పరిశుద్ద

స్థలమందు నిలుచుటతో ( మత్తయి 24 : 15) జరుగును.

క్రీస్తు అనుభవములో ఉన్న హెచ్చరికలు మరియు బైబిలులో 2 థెస్స 2, ప్రకటన గ్రంధము మరియు ఇతర ప్రవచనములతో కలిపి చూచినట్లఇతే బవిష్యత్తుని గూర్చిన క్షణ మైన సంగతులను అర్ధము చేసుకోగలము. ప్రవచనాలు మనము ఎప్పుడు ప్రాధాన్యత ఇచ్చేవిదముగా ఆధ్యాత్మికము కాని లోక పరమైనది కాదు అన్నదానికి వ్యతిరేకత లేదు, మరియు ఆ ప్రవచనాలు నెరవేరిన తరువాతే వాటిని సరిగా అర్ధము చేసుకోగలము.

మొదటిగా, ప్రపంచ మతములలో సత్యమైన మరియు అసత్యమైన ఉత్తేజములు ప్రారంభమగును. ఈ పరిస్థితులో క్రూరమైన మరియు దుర్మార్గమైన మొదటి శతాబ్ధకాల రోమా ప్రపంచములో ఉన్నట్లుగానే యుండును. ఇది ప్రపంచ దేశముల మధ్య విభేదములు మరియు దేశములలో సాంఘిక నియమాలు దిగజారిపోయే సమయవు. ఇవన్నీ బౌతికముగా భూమిపన సముద్రములో మరియు ఆకాశములో జరిగే సూచనల చేత సహకరించబడతాయి.

భవిష్యత్ కార్యాములు ప్రజలను ఒక వేడి గృహములో ఉంచినట్లుగా చేసి వారి ఆత్మీయతను అభివృద్ధి చేస్తాయి. ఈ పరిస్థితులలో మంచి మరియు చెడుగు అమితముగా అభివృద్ధి చెందును. సువార్త ప్రపంచమంతటా ప్రకటింప బడుట వలన అది సామాన్య ప్రజల చేత అంగీకరింపబడి మరియు మతనాయకుల చేత వ్యతిరేకించబడినది. క్రీస్తు మట్టలాదివారములో ఉన్న ఉత్సాహము ప్రతి ప్రదేశములో పునరావృతవగును.

దీని వ్యతిరేకమయిన మతములలో, అబద్ద మతములు ఇంకా ఇంకా అభివృద్ధి చెందును. ఇది మొదటి శతాబ్ధములో క్రీస్తు సువార్త అప్పటికీ బాగాపాతుకు పోయిన అబద్దమైన అన్య మతములకు వ్యతిరేకముగా నిలువబడ నప్పడు ఎలాగున తమ ఉనికిని కాపాడుకొనుటు ప్రయత్నించెనో అలాగే యుండును. ఎవరైతే పరిశుద్ద వాక్య సత్యములో పడిపోవుదురు. తమ ప్రాణమును కాపాడుకోవాలను కొనువారు నిజ కాపరి స్వరము విని సువార్తను వెంబడించెదరు. వారు తరువాత తాము పొందుకొనిన దానిని ఇతరులకు వివరించెదు.

సంగ చరిత్ర చూస్తే యోహాను మరణించే సమయానికి 60 లక్షలమంది సువార్తను అంగీకరించారు, మరియు ఈ కృపాకాలాంత సమయానికి అనేక దేవుని కృపను పొందుకుందురని పరిశుద్దగ్రంధము ముందుగానే తెలియచేస్తుంది. ఈ సర్వ పపంచము దేవుని మహిమచేత ప్రకాశించును, మరియు ప్రకాశించే ముఖముల తో యేసువారికి చేసినదానిని ప్రకటించెదరు.

క్రీస్తు దినములలో ఒకరి ఒకరు వెతిరేకులైన మతపరమైన మరియు తత్వజ్ఞానులు ఒకటై ప్రపంచసమస్యలు పరిహరించేందుకు ఏర్పాటైన మతము వైపుకు అందరినీ నడిపిచెదరు. ప్రపంచక పరిహారమును బలవంతముగా అమలు చేయుమని మత నాయకులు రాజ్యములపై ఒత్తిడి చేయుదురు భూమిపై ఉన్నవారిలో ఎక్కువ మంది

పై అపవాది విశ్వాసాలు ప్రభావమును చూపుతాయి. ఈ విదానాలు అనుసరిచ తగి నట్టు గా ఉండును మరియు దేవుని నియమాలలో ఎక్కువ నియమాలు పాటించుట కు కష్టముగా అనిపించును. హేరోదు ఎలా అనేక మంచి పనులు సంతోషముగా చేసినా చివరకు యోహానును చంపివేస్తాడో అలాగే మతపర ప్రపంచములోనూ ఉండును. హానికరమైన హేయ వస్తువు - మతము మరియు రాజకీయము ఏకమై - దేవుని ఆజ్ఞలను పాటిస్తూ క్రీస్తుకు నమ్మకముగా ఉన్న కొద్ది వారిని శ్రమలు పాలు చేయను.

ఖటిన హృదయమును బట్ట, ఈ ప్రపంచమంతయు క్రీస్తు రాకడను ఇంతకు ముందే జరిగి పోయెనని గొప్ప అపోహలోనికి వెళ్ళిపోయినది ( 2 థేస్స 2 : 1-2) ఆ సమ యములో దేవుని నిజముగా వెంబడించి మరియు ఆయన కొరకు చనిపోవుటకు సహితము సిద్ధపడినవారు తెలియ చేయబడుదురు . ఆరు దేవుని పరిశుద్ధాత్మవల న ముద్రవేయబడుదురు. యేసు నందు విశ్వాసముంచిన వారి శ్రమలు అప్పడు ప్ర పంచమునకు శ్రమలుగా మార్చబడును ఎందుకనగా దేవుని ఉగ్రత వారిపై కుమ్మ రించబడును. ప్రపంచమంతా రెండు గుంపులుగా విభజించబడును. పెద్ద సమూ హము వారి నాయకుడైన సాతాను రూపము చూపించును. అతని వలె వారు అబ ద్ధికులు మరియు హంతకులు చిన్న సమూహము క్రీస్తు స్వరూపమును చూపించు ను వారిని శిక్షించే వారి కొరకు వారు ప్రార్థిచుదురు. ప్రపంచము కోతకు సిద్ధపడి నట్లుగా మంచి చెడులను చూపించును. అప్పడు మనుష్యకుమారుని సూచన ఆకా శములో కనిపించును, అన్ని దశములు ఆయనకు బట్టి ప్రళాపించును, అయితే చెద ర గొట్టబడిన క్రైస్తవులు మాత్రము వారి విడుదల సమయము వచ్చినదని ఆ సమ యమున ఉత్సహించెదరు.

ఈ సువార్త సర్వ ప్రపంచమునకు ప్రకటింపబడిటే యేసు త్వరగా వచ్చుట సమీపమ ుగా

ఉన్నదనుటకు సూచన యున్న సంగతిని మనము గుర్తువచుకోవాలి (మత్తయి 2 4 : 14) కృప అందించబడే చివరి సమయములో ప్రపంచము కుళ్ళిపోయిన శవము లా ఉండును అనునది ఆ సమయమును గూర్చిన ప్రాముఖ్యమైన హెచ్చరిక ( మత్తం ు 24 : 28).

ఈ ప్రవచనము హేయకరమైన నాశనవస్తువైన అంత్యక్రీస్తును గూర్చి మరియు ఆ కాశములో మనుష్యకుమారుని సూచన చూపే క్రీస్తు రెండవ రాకడను గూర్చి తెలి య జేస్తుంది. (మత్తయి 24 : 15 ,30).

‘ నాశనకరమైన హేయవస్తువు ’ అనేది సంఘము మరియు రాజ్య కలయికలో ఏర్ప డే అంత్యక్రీస్తుగా చూపే పదము కశ్చితముగా చెప్పాలంటే విగ్రహ శక్తి, అవిశ్వాసు ల చేత ఆరాధించబడుతూ, దేవుని బిడ్డలను నిందించి శిక్షిపచేయును. సంగము వ

ంరియు లోక రాజ్యము కలయిలతో ఏర్పడిన హేయవస్తువు దేవుని నిజ బిడ్డలను న
ాశనము చేయు ప్రయత్నించును.

ఈ 'నాశన కరమైన హేయవస్తువు' యేసు చివరి వారములో ఉపయోగించ బడి నదా? నిజమునకు వాడబడినది అది యూదాలో నెరవరినది. ఆయన యూదా అ ధికారుటను మరియు రోమాసైనికులు తనకు యేసును కనుగొని అప్పగించుటక ంగాను ఉపయోగించుకొనెను అయితే అంతా చీకటి అయిపోయినదా? లేదా ! సు వా ర్త వ్యాప్తి మరియు ఎన్నిక జనులకు ఆయన సంరక్షణ వాగ్ధానము చేయబడిన ది ( మత్తయి 24:14,22,31) దానికి తోడుగా, తరువాత అధ్యాయములోని చివరి మూడు కథలు, మత్తయి 25, ఆయన సేవకులకు నమ్మకమును మరియు క్రైస్తవుల ము అని చెప్పకుంటూ క్రీస్తును వారి జీవనములో కలిగియుండని వారికి హెచ్చరిక ను తెలియచేస్తున్నది.

మత్తయి 24 :35 వ వచనము చెప్పబడిన వన్నీ నెరవేరును అనుటకు రుజువు ఈ ఒక్క వచనమే క్రీస్తు మెస్సియ్య అని మరియు ఆయన సువార్త నిత్యము నాలుచును అని రుజువు చేస్తుంన్నది.

మత్తయి25

క్రీస్తు ఒలీవ కొండ ప్రసంగము రెండవ భాగము మత్తయి 25లో ఉన్నదని మర్చి పో వద్దు ఈ నాల్గు కథల సారాంశము ఒక్కటే అది ' చూడుడి' మరియు 'సిద్ధముగా' ఉ ండుడి అనే పధములను తెలియబడు చున్నది. తీర్పు సమీపముగా ఉన్నది, దానిని ఎ వ్వరూ తప్పించుకోలేరు.

24 వ అద్యాయములో 45- 51 వచనములలోని మొదటి కథమగింపు ఒక ప్రశ్న ' నమ్మకమైన మరియు బుద్ధివంతుడైన సేవకుడు ఎవరు? ఈ పశ్న అలాంటి వ్యక్తి ఉ ండుట అరుదు అని సలహా ఇస్తున్నది. ఆ చెడ్డ దాసుడు చూపించిన దుర్మార్గ ప్రవర్త నను పోలిన ప్రవర్తన కల వారు సంగములో ఉన్నత సంగములో ఉన్న స్థానములల ో ఉండే ఆ చీకటి దినము దృష్టిలో ఉంచుకొని యేసు ఈ పశ్న డిగెను.

మత్తయి 24 చివరి కథ మరియు 25 యొదటి కథ యేసు రాకడ అందరు ఎదురు చూచిన సమయములో జరుగదు, కాని ఆలస్యము చేయబడుతుంది ఆ పదిమంది కన్నకల కథలో పెండ్లికుమారుడు (యేసు) నక్షత్రములు కనబడే సాయంత్రా 6 గం॥ లకు రాలేదు,లేక రాత్రి 10గం॥ మద్య రాత్రి 5 నిముషాలు ముందు ఆయన రాలేదు. ఆయనకొరకు ఎదురు చూస్తే పదిమంది గాఢనిద్రలోనికి వెల్లిపోయారు, అయితే అది తప్పగా చెప్పబడలేదు, అయితే ఆయన ఆలస్యముకొరకు సిద్ధపడకపోవుట త ప్పగా ఎంచబడినది. ప్రతి కన్యక ఎప్పటి కప్పుడు నూనె అందిస్తేనే గాని సరిగా వెల గలేని ఆ దీపములతొ పోల్చబడు చున్నాయి. ఆ నూనె పరిశద్దాత్మకు చిహ్నాము. అ ఐ దుగురు బుద్ధిలేని కన్యకలు వారి అవసరాలకు ఉన్న నూనె సరిపోతుందిలే అనుకొ

ని మత్తయి 24 చివరి కథ మరియు 25 యొదటి కథ యేసు రాకడ అందరు ఎదురు చూచిన సమయములో జరుగదు, కాని ఆలస్యము చేయబడుతుంది ఆ పదిమంది కన్నకల కథలో పెండ్లికుమారుడు (యేసు) నక్షత్రములు కనబడే సాయంత్రాకి 5 నిముషాలు ముందు ఆయన రాలేదు. ఆయనకొరకు ఎదురు చూస్తే పదిమంది గాఢనిద్రలోనికి వెల్లిపోయారు, అయితే అది తప్పగా చెప్పబడలేదు, అయిత ఆయన ఆలస్యముకొరకు సిద్దపడకపోవుట తప్పగా ఎంచబడినది. ప్రతి కన్యక ఎప్పటి కప్పడం నూనె అందిస్తేనే గాని సరిగా వెలగలేని ఆ దీపములతో పోల్చబడు చున్నాయి. ఆ నూనె పరిశద్దాత్మకు చిహ్నాము. అ ఐదుగురు బుద్దిలేని కన్యకలు వారి అవసరాలకు ఉన్న నూనె సరిపోతుందిలే అనుకొని ఇంకొక సీసాలో నూనె తెచ్చుకోలేదు. కాని పెండ్లికుమారుడు అనుకున్న సమయానికి రాకపోవడముతో వారి దీపాలు ఆరిపోనాగాయి. కేవలము తమతో నూనె ఎక్కవ నూనె తెచ్చుకున్న బుద్ధిగల కన్యకలు తమ దీపములు వెలుగ నిచ్చుకొనిరి, ఆయన మరియు ఆ బుద్ధిగల కన్యకలు మాత్రమే విందుశాలలో ప్రవేశించిరి మరియు తలుపులు మూయబడినవి.

ఎందురు చూస్తున్న కన్యకలలో సగం మందిా అనగా క్రైస్తవులో సగం ప్రజలూ క్రీస్తు వచ్చే సమయానికి వారి జీవితములో పరిశుదాత్మ ( నూనె) లెకపోవుటవలన నిత్య జీవమును కోల్పోదురు. ఏ సమూహమునకు నీవు చెంది యున్నావు?

తలాంతులను గూర్చున ఉపమానము ( మత్తయి 25 : 14–30) యేసు ఇచ్చే తలంతులు వ్యక్తి నుండి వ్యక్తికి మారును అని రుజువు చేయుచున్నది. అయినప్పటికీ వారం కలిగియున్న తలాంతులను బట్టి తీర్పు తీర్చబడరు కానీ వాటిని వాడు కొని విధానముపై కొంతమంది తమ తలాంతులను అభివృద్ధి చేసుకొనుటకు నమ్మకముగా కృషి చేసి క్రీస్తు తిరిగి వచ్చినప్పడు ఆయనను గౌరవించాలి అనుకుంటున్నారు. అంయితే కొంత మంది తమను గూర్చి మాత్రమే ఆలోచించుకొనుచు తమ తలాంతులు అభివృద్ధి చేయుటకు ఏమాత్రము కృషి చేయడము లేదు. ఈ రెండవ గుంపుకు దేవుని రాజ్యములో స్థానము లేదు.

> ఒక్కసారి 31 నుండి 46 వచనములకు చూద్దాము అక్కడ క్రీస్తు పరలోక దూతలతో కూడా మహిమలో వచ్చినప్పడు ఉందే తీర్పుదినమును గూర్చిన ప్రవచనాలు ఉన్నాయి. అది ఉంత ఆశ్చర్యముగా అని పిస్తుందో . మొన్రొయి గారు వ్రాసింత గొప్పగా మరియు హృదయమును కదిలించే విదముగా వివరించినట్లు ఎవరునూ వివరించలేదు. జె మొన్రొయి గిబ్సన్ గారు వ్రాస్తు మాత్రం ఒక మాట అయిననూ , వదలగలిగే ఏ పదముకాని, సహాయముకొరకు ఒక ఆలోచనకూడా ఇవ్వబడదు. అది మనము చేప్పే వ్యక్తి యొక్క దైవత్య పరముగా చూచిన, లేక ఆయన మనము చేప్పేవ్యక్తి యొక్క దైవత్య పరముగా చూచిన, లేక ఆయన మానత్వము వైపు నుండి చూచిన కశ్చితమయినట్లు గానే కనిపిస్తుంది ( కామెంట్రీ అన్ మాత్యూ, 366)

గొఱ్ఱెలు మరియు మేకలు గూర్చిన ఉపమానములో ఒక్కసారే యేసు తనను తాను రాజుగా  పిలుచుకున్నారు. ఆ రాజు పలికిన రెండు మాటల మధ్య ఉన్న గొప్ప అగాధమును  గమనించండి  ' నా యొద్దకు రండి' ' నా నుండి పొండి' ముఖ్య విషయమేమనగా నీవు క్రీస్తును నీవు ఎలా పరిచర్య చేస్తున్నావు? ఇంకొక  ప్రశ్న  క్రీస్తు కొరకు పేదలైన వారికి నీవు ఎలా పరిచర్య చేస్తున్నావు?దీనిలోనే మొదటి ప్రశ్న కు నీకు సమాదానము దొరుకుతుంది.

## 8 యేసు తన శిష్యుల పాదములు కడుగుట

యోహాను 12 వ అధ్యాయములో యేసు పాదములు సుగంధ ద్రవ్యముతో అభిషేకించబడి కన్నీటితో కడగ బడ్డాయి. యోహాను 13 వ అధ్యాయములో యేసు తన శిష్యులకు ' పరిపూరణ ప్రేమను' చూపడముతో ప్రారంభించబడినది.

ఒకవేళ యేసు తన శిష్యులు మరికొన్ని గంటలలోనే అవమానకరముగా తనను వదిలివేస్తారు. అని ఎరిగిననూ వారిని ప్రేమించడమును మానివేయలేదు. యేసు తాను కూర్చున్న స్థలము నుండి లేచి, తన పై వస్త్రమును తీసివేసి నడుమునకు తువాలు కట్టుకొనెను. ఒక గిన్నెలో నీళ్ళు పోసుకొని తన శిష్యుల పాదములు కడుగుటకు మొదలు పెట్టెను మరియు తన తువాలుతో తుడిచెను.

ఈ సమయములో యేసు చేసినపని ఆయన పరిచర్యను గూర్చిన ఉపమానము ఆయన పరలోక స్తుతియాగములనుండి లేచి, తన భాష్య మహిమను తీసివేసి, మానవత్వమును కప్పుకొని, మన ప్రతిరోజు జీవనములోని మురికిని కడిగి వేయుటకు వంగెను.

ఎవరైతే యేసు తమ పాపములు కడుగుటకు నిరాకరిస్తారో వారిని గూర్చి ఆయన ' నేను నిన్ను కడగని యెడల నాతో నీకు పాలు లేదనెను'(యెహాను 13 : 8)

యేసు ఈ పరిచర్య ద్వారా మనము ఒకరికి ఒకరు ఎలాగున సహకరించకోవాలో ఉదహరించాడు ( యోహా 13 : 15) మనము మన సహోదరుల పాదముల పై ఉన్న మురికిని చూచి అపహసించ కూడదు; మనము యేసు అందిచే శుద్ధికరణను వారు అంగీకరించులాగున దీనమనస్సతో సహాయము చెయ్యాలి.

# 9 యేసు ప్రభురాత్రి భోజనమును పరిచయముచేయుట

మనది చెడుగు మరియు మరణముతో నిండిన ప్రపంచము. ఈ ప్రపంచములో ని గొప్పవని పిలవబడ్డ మనసులు ఈ చెడుగును గూర్చి అర్ధము చేసుకొనుటకు లేక సమస్యను అదిగమించుటకు మనకేమి సహాయము చేశారు? సోక్రటీసు 40 సంవత్సరాలు, ప్లాటో 50 సం॥ మరియు అరిస్టాటిల్ 40 సం-- మొత్తం 130 ఉపన్యాససించారు. కాని ఈ అతిముఖ్య సమస్యను పరిహరించుటకు వారు చేసిన కృషి దేనికీ పనికిరాలేదు. ఆ తర్వాత నజరేతువాడైన యేసు వచ్చాడు కేవలము మూడు సంవత్సరాలు బోదతోనే ఈ చెడుగు మరియు మరణయులనే సమస్యలకు అవసరవైన పరిహారమును చెప్పాడు. ఈ రెండు సమస్యలకు పరిహారము ఏమనగా ఆయన్.

మార్కుగారు 14 : 22 -24 వరకు యేసు మాటలను ఇలాగు వ్రాసెను. వారు భోజనము చేయుచుండగా ఆయన యొక్క రొట్టెను పట్టు కొని, ఆశీర్వ దించి విరిచి, వారికిచ్చి - మీరు తీసుకొనుడి ఇది నా శరీరమనెను పిమ్మట ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దాని వారి కిచ్చెను; వారందరూ దానిలోనిది త్రాగిరి అప్పుడాయన ఇది నిబంధన విషయమై అనేకులకొరకు చిందింప బడుచున్న నా క్తము అని చెప్పెను.

ఆయన అలాంటివాడు గనుకనే క్రీస్తు మాటలు సాదికాంతను కోరుకోలేదు. ఇంక ొక ప్రదేశములో ఆయన లోకము తన భారమును ఆయనపై మోపవలెను ( మత్తయి 11 : 28) అన్నారు. మరియు యోహాను 15 : 5 లో ఆయన లేకుండా ఉపయోగకరమైనదేది చేయలేరు అని అన్నారు. ఒక వేళ ఈమాటలు క్రీస్తు కాక మరే సావాన్య వ్యక్తి మాట్లాడినట్లయితే అందరూ అతనిని అపహసిస్తారు.

పభురాత్రి భోజనమును గూర్చిన విషయాలు ఇక్కడ చక్కగా వివరించ బడ్డాయి తవ ుకు తాముగా ఆ పోక్షింపబడిన రక్షము యొక్క సంరక్షణ లోనికి వచ్చిన వారందరి పాపపరిహార పస్కా గొర్రెపిల్ల తానే అని యేసు చూసుకొను చున్నారు

చంపబడే విధానములు అనేకము ఉన్నాయి, విషప్రయోగము లేక మెడ నులిపి వేయబడడము వంటివి, కాని యేసు పస్కా గొర్రెపిల్ల వదింపబడినట్లు గానే వథింపబడాలి. ఆ యేసు రక్తము పై ఉంచే విశ్వాసమును బట్టె మనము పరిశుద్ధులముగా

ను మరియు నీతిమంతులుగా మార్చదు, కాని మనము నీతిమంతులమని ప్రకటిం పబడతాము. యేసు ఒక బహుమానముగా ఈ నీతిని మన పాపము లేకుండ ఉం డటకు మనకు బదులుగా ఇచ్చారు ( 2 కొరింథి 5 : 21) యేసు మన ము పాపము లేకుండా ఉండుటకు మనకు బదులుగా పాప క్రయధనమును చెలించి వేసారు. మ నము నివసించునట్లు ఆయన మరణించాడు.

పరలోకములో ప్రవేశించాలంటే మనము దేవునిచే నీతిమంతులమని తీర్పు తీర్చ బడాలి, అది నూరు శాతము యేసు అనుగ్రమించు ఉచిత బహుమానము కాని మ న మంచి పనులద్వారా సంపాదించుకునేది ఎంత మాత్రమూ కాదు. నిత్యజీవము ఎ ొందుకోవాలంటే నూరుశాతం నీతి కావాలి, యేసు దేవుని నుండి ఇచ్చే ఉచిత బహ ుమానమైన నీతిని విశ్వాసము ద్వారానే పొందుకో గలమని ఒప్పుకోవాలి. ఎవ్వరు తమ నీతిపై విశ్వాసముంచుతారో వారు పొందుకోలేరు ఎందు కంటే నూరు శాత మునకు క్రింద అయితే అపజయలుగా ఉండాలి. మనము ఏమి కలిగి యున్నాము.

అనేది కాదు గాని మనము ఎవరిని కలిగి యున్నాము అనేది ముఖ్య విషము.

ఏప్పుడైతే యేసు తన సంపూర్ణ నీతితో మన హృదయము లోనికి వస్తాడో, అప్పుడు ఆయన మనలో నుండి నివసిస్తూ రోజు రోజునకు మనలను నీతి మంతులుగా చే స్తారు. ఈ నీతి మనలను రక్షించదు కానీ మనము రక్షింపబడ్డాము అని చూపిస్తుం ది మనము రక్షింప బడటానికి మంచి వారముగా ఉండనవసరము లేదు కాని మ ంచివారముగా ఉండటానికి రక్షింపబడాలి.

ఈ ప్రభురాత్రి బోజనము మనకు ఏమి నేర్పిస్తుందంటే క్రీస్తు సిలువ మరణము దు:ఖ కరము కాదుగానీ ఇది లోకమును రక్షించుటకు దేవుని మార్గము విరువబడిన రొ ట్టె సిలువల విరువబడే ఆయన మనకొరకు కార్చే రక్తమునుచూపిస్తుంది. ఈ రొట్టే ను మరియు రసమును పుచ్చుకొనుల క్రీస్తు మనకొరకు బలియాయెనని ఒప్పుకొన ుటకు చూపిస్తుంది.

## 10 భయపడకు, అని యేసు చెప్పెను

యోహాను 14 నుండి 16 అధ్యామము క్రీస్తు సిలువ వేయబడక మందు చెప్పెను చివరి బోధనలకు తెలియ చేస్తాయి. కొందరు క్రైస్తవులు బైబిలంతటిలో యోహాను 14వ అధిక నల్లని ఉత్తేజపర్చుగల అధ్యాయముగా భావిస్తారు. ఇక్కడ ఆయన హృదయమును కదల్చగల మాటలు, ఎంతో ఉన్నతముగా ప్రకాశించే అస్థమయ సూర్యుడు, ధట్టమైన మబ్బులతోచుట్టబడినట్లు మరియు అస్తమించే సమయములో ఇంకా అధిక నల్లని మేఘములతో చుట్టబడినట్లు గొప్ప మెరుపులతోను, ఉరుములతో నిండిన మేఘముల మధ్యఉన్నట్లుగా అనిపిస్థాయి.

అద్భుతములను మించిన అద్భుతము ఏమనగా, వీటన్నిటిని బట్టి క్రీస్తు భయముతో కృంగిపోక తన శిష్యులను రానున్న పరీక్షల కొరకు సిద్దము చేస్తున్నాడు. ఈ అధ్యాయములో రెండుసార్తు మీ హృదయములను కలవర పడనియ్యకుడి అంటున్నారు.

మీరు ఎంత జ్ఞానులైనా, ధనవంతులైనా, అందవంతులైనా, మరియు బలవంతులైనా సరే జీవితము అన్ని సందర్భములలో సాఫీగా ఉండదు. సి. ఎస్. లెవిస్ చెప్పినట్లు ' జీవితములోని సగము అందము నీడలతోనే నిండి యుండును' ఈ నీడలు దేవుని ప్రేమ మరియు జ్ఞానము ను బట్టి అనుమతింపబడినవి మరియు అవి ఉంతో కాలము ఉండవు అని నమ్మినట్లయితే అప్పడు మన జీవితములోని సమస్యలను అధిగమించగలము!

అనేక ఉపద్రవములు ఏ హెచ్చరివా లేకుండానే వచ్చును. మనలో ఎవ్వరికీ ఎరోజు ఏమి జరుగుతుందో తెలియదు అందుకే మనము యేసు సలహాను పాటించాలి. మీ హృదయములను కలవర పడనియ్యకుడి మనము భయపడవలసిన అవసరము లేదు ఎదుకనగా అది ఎండవేడి అయిన లేక తుఫానైనా ఆయన మకు తోడుగా ఉన్నారు.

యేసు మనము ఎందుకు కలవరపడకూడదో ఏడు హేతువులు చెబుతున్నాయి.

1. మొదటిది దేవుడు మనకొరకు స్థలము ఉంచాడు, దానిని మనకొరకు సిద్ధవు చేయడానికి యేసు వెళ్లాడు ( 14 : 2).
2. రెండవది, యేసు మనలను తండ్రి యొద్దకు తీసుకొని వెల్లుటకు మళ్లీ రానున్నారు. ( 14 : 3).

3. మూడవది, తండ్రి యొద్దకు మార్గము యేసే. ఆయనద్వారా తప్ప ఎవ్వరూ త
ండ్రి యొద్దకు చేరలేదు (14 : 6).
4 నాల్గవది యేసు నందు విశ్వాసముంచిన వారు ఆయన కున్న గొప్ప కార్యమ
ులు చేయుదురు. ఉదాహరణకు పేతురు పెంతుకోస్తు దినమున 300 ఆత్మల
ను రక్షించుటకు ఉపయోగించబడ్డాడు( 14 : 12).
5. ఐదవది, యేసు తనకు బదులుగా మరొక బోధకుని, ఆదరణ కర్తను మరి
యు ఉత్తేజపర్చగల ఆత్మను పంపమని తండ్రిని వేడుకొనును 9 14 : 16-18).
6. ఆరవది ఈ నూతన సహాయకుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపి
ంచును - క్రీస్తు జీవన, మరణ మరియు పునరుత్థానమును గూర్చిన సత్యము ( 1
4 : 25)
7. ఏడవది క్రీస్తు వారికి శాంతిని విడుచును. ' శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచ
ున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చు నట్లుగా నేను మీ
కనుగ్రహించుట లేదు; మీ హృదయమును కలవరపడనియ్యకుడి, వెరవనియ
్యకుడి. ( 14 : 27).

కీస్తే మార్గము, సత్యము మరియు జీవము ( 14 :6) అయినసూ ఆయన పేరుకూడా వినసటువంటి అనేకులు రక్షింపబడుదురు. అనగా హెబ్రి॥ లో యేసు గురించి మా త్రమూ ఎరుగని వారున్నారు, అయినప్పటికీ యేసు సిలువలో వారికొరకు చేసినదానిని బట్టి వారు దేవుని రాజ్యములో ఉంటారు. కేవలము చేసినదానిని బట్టి వారు దేవుని రాజ్యములో ఉంటారు. కేవలము కల్వరి ద్వారానే ఎవ్వరైనా రక్షిపబడుదురు. విద్యుత్తు ఎలా మరియు ఎక్కడ ఉత్పత్తి అవుతుందో తెలియక పోయినా ఎలా అనేకులు విధ్యుత్తును ఉపయోగించు అలాగే క్రీస్తు బలియుగము ఎలా మరియు ఎక్కడ జరిగిందో తెలియ పోయినా దాని బహుమానమును అందుకొందురు.

ఒక్క రోజున వారందరూ యేసే బలియాగమును గూర్చి తెలుసు కొందురు.

యోహాను 14 : 15-18లో యేసు తన శిష్యులతో నిత్యమూ ఉండు ' ఆధరణ కర్తను' పంపుదునని వాగ్ధానము చేసెను. యేసు మొదటి ఆధరణ కర్త; రానున్న పరిశుద్ధాత్మ మరొక ఆదరణ కర్త, ఈ పరిశుద్ధాత్మ ద్వారా యేసు తన ప్రజలయొద్దకు వచ్చున ు 9 14 : 18) ఈ ఆత్మ దేవుని ఆత్మ మరియు క్రీస్తు ఆత్మ అని పిలువ బడుతుంది ( రోమా 8 : 9) ఇదేలాగు జరుగును? అదెలాగనగా దేవుడు ఒక్కడే. ఒక వేళ యేసు పరలోకములో ఉండి తండ్రి భూలోకములోనికి మన కొరకు చనిపోయియుంటే, మనకే వ్యత్యాసము కనిపించి యుండదు. మనము యేసును చూసియుంటే మనము తండ్రిని చూసియున్నాము ( 14 : 8-11) అదే రీతిగా మనము పరిశుద్దాత్మను కలిగి యుంటే యేసును కలిగి యున్నట్లే .

యేసు మరియు పరిశుద్ధాత్మ ఒక్క నాణేనికి ఉన్న రెండు ప్రక్కల వంటి వారు : వారు పూర్తిగా రెండు వేరువేరు వ్యక్తులు అయినా ఒక్కరు లేకుండా మరొకరిని కలిగి యుండుట అసాధ్యము.

ద్వితి. కాం 6 : 4లో దేవుని 'ఒక్కడు' అని చెప్పినప్పుడు హెబ్రి భాషలో (ఒకకడుకు) ఎ ాడబడిన పదము 'ఎఖడ్' ఇదే పదము ఆది 2 : 24 లో ఆధ్యాయము మరియు అవ్వలు ఒక్క శరీరము ఆయెను అన్నప్పుడు వ్రాయబడినది. యేసు, ఆయన మరియు తండ్రి ఏకమైయున్న లాగున ఆయన శిష్యులు కూడా ఒకట్టే యుండవలెనని ప్రార్థించెను ( యెహో 17 : 21 -22) ఈ ఏకత్వము అంకెలలో చూపే ఏకత్వము కాదు, కాని పరిశుద్ధాత్మలో ఏకమైయుండుట వలన వచ్చే ఏకత్వము ( యెహో. 17 : 23)

మత్తయి 7 : 11 ను లూకా 11 : 3 తో కలిపి చూస్తే ఒక వచనము రెండిటి లోను ఒకలాగుండును. మత్తయిలో మీరు చెడ్డవారై యుండుయూ మీ పిల్లలకు మంచి యీవుల నియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీతండ్రి తన్ను అడుగు వారికి అంత కంటే ఎంతో నిశ్చయముగా మంచి యీకుల నిచ్చును . మరో వైపున లూకా గారు, 'కాబట్టి మీ చెడ్డవారైయుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్య నెరిగిఉండగా పరలోకమందున్న మీ తండ్రి తన అడుగువారికి పరిశుద్ధాత్మను ఉంతో నిశ్చయముగా అనుగ్రమించును' అంటే ఈ రెండు వచనాలు సారాంశము పరిశుద్ధాత్మను కలిగియుండుట దేవుని యొద్దనుండి బహుమానము అందుకోవటము వంటిది. క్రైస్తవులు ఎంత గొప్పవారు!

యేసు ఆ ప్రభువురాత్రి బోజన సమయములో తన శిష్యులతో తండ్రి యొద్ద వారికి స్థలము సిద్దపర్చవెల్లుచున్నాను అన్నారు. యోసేపు తన కుటుంబమును కాపాడు కోవడానికి ఐగుప్తులోనికి వెళ్ళి ధాన్యాగారములను నింపాడో అలాగే యోసు ' కొంత కాలము' తన కుటుంబమునకు రక్షణ ఇవ్వడానికి దూరముగా వెళ్లారు.

# 11 యేసు : ఫలములకు ఏకైక ఉత్పత్తిస్థానము

యోహాను 14వ అధ్యాయము ‘ లెండి, యిక్కడినుండి వెల్లుదము’ అనే మాటతో ము గిస్తుంది. అంటే తరువాత మూడు మిగిలిన మూడు ఆధ్యాయములలోని మాటలు ఆ యన గెత్సేమనే తోటకు వేళ్లే మార్గములో చెప్పెనని వారు పౌర్ణమి వెన్నెల వలుతురు లో నడుచుచుండగా వారు ఆ తోటలో ద్రాక్ష తీగల నుండి కత్తిరించ బడిన కొమ్మల ు ఇంకా కాలుతూ ఉండగా ఆ మంటలను చూస్తున్నారు.

ఈ సమయములో యేసు తన శిష్యులవైపు తిరిగి: నేను నిజమైన ద్రాక్షవల్లిని, నా త ండ్రి వ్యవసాయకుడు.నాలో ఫలింపనిప్రతి తీగెనుఆయన తీసి పారవేయును; ఫలి ంచు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింప వలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసి వేయును. నేను మీతో చెప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు. నాయ ందు నిలిచి యుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగెద్రాక్షావల్లిలో ని లిచి యుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, అలాగే నాయందు నిలి చియుంటేనే కాని మీరును ఫలింపరు? ( యోహా 15 : 1 - 4).

కొన్ని తీగెలు అస్సలు ఫలింపవు. ఇవి ద్రాక్షతీగెకు బాగా కాపు కాయుటకు అవసర మైన బలమును అకొమ్మలను చేరకుండా పీల్చివేస్తాయి అందుకే తోట కాపరి వాటి ని నరికి పారవేయును అవి కాపు కాయువు కనుక.

దాక్ష గుత్తులు ఫలించు తీగలు సహితము వాటి బలము ద్రాక్షగుత్తులకు కాక అవస రములని కొమ్మలు మరియు ఆకులలోనికి పోకుండా యుండుటకు అట్టి కొమ్మలు కత్తిరించ బడవలెను. కత్తిరించబడుట కష్టముగా ఉండును కాని పర్యవస్దానము అ ద్భుతము దేవుడు నీ జీవితములోనుండి ఆయన రాజ్యముకొరకైన ఫలింపని తీగెల ను కత్తిరిస్తు ఆయనకు ఆపకండి. ఎవరైతే దేవుడు అవసరములేని ఉపయోగము లెని వాటిని కత్తిరించుటకు ఒప్పకుంటారే వారే పరిపూర్ణ శాంతి మరియు సంతో షములు కలిగియుండు నిజమైన క్రైస్తవులు.

ముందు అధ్యాయము చివరిలో క్రీస్తు బల్లనుండి లేచి ఆయనతో నడువుమనే ఆహ్వా నమునుము చదువుతున్నాయి. ఈ అధ్యాయము పునరుత్ధాన జీవితమును గూర్చి - పునరుత్థానుడైన క్రీస్తు జీవము. రొట్టె మరియు ద్రాఓరసము తీసుకొనుట వలన సిలువ వేబడిన క్రీస్తును పొందుకున్నాము అని చూపించినవారు ఇప్పుడు యేసు

ఆత్మ యొక్క బలము చేత నడుచుదురు. వారు మరి ఎక్కువగా ఫలించెదరు. ఫలించుట లేకుండా నిజమైన క్రైస్తవుడుగా ఉండట అసాధ్యము. ఏక్రైస్తవుడైనా ప్రేమఫలముసు మించిన ఫలమును ఫలించ లేడు.

ఈ ఉపదేశములో యేసు అనేకసార్లు నిలిచియుండుట అనే పదము వాడారు, క్రైస్తవుని జీవితము యేసులో నిలిచి యుండుటతో ముడిపడి యున్నది. కొమ్మ ద్రాక్షా తీగెలో నిలిచి యున్నట్లు మనము యేసులో నిలిచి యుండాలి; ద్రాక్షా జిగురు కొమ్మలో ఉన్నట్లు యేసులో మనలో నిలిచియుండాలి. ద్రాక్షా చెట్టునుండి నరకబడుట యేసే నుండి మనము ఆత్మీయముగా చనిపోతాము ఈ నరక బడ్డ కొమ్మలు ఉండే ఒకే ప్రదేశము అగ్ని ఫలములేని కొమ్మలు దేనికీ ఉపమోగపడవు.

మనము మన అవసరత ఎరిగి యున్నంత కాలము రక్షకునిలో నిలిచి యుంటాము. కాని ఎప్పడైతే నేను మంచివాడను, జ్ఞానవంతుడను మరియు బలవంతుడను అనుకుంటామో ఆ క్షణమే ఆ ద్రాక్షాతీగనుండి వేరు పడే అపాయము వచ్చిందని తెలుసుకొండి.

ఆపిల్ చెట్టు ఆపిల్ కాయలు కాయడానికి ఎక్కువ కష్టపడదు. మరియు ద్రాక్షతీగె దాక్షాపళ్లు కాయటకు కష్టపడదు. అది అలాగే జరుగుతుంది. మనము క్రీస్తు జీవములో మనలో ఉండులాగున ఆయనను అనుకొని నివసిస్తే మనము సాధారణముగానే మంచిఫలములు ఫలిస్థాము.మనము ఫలించని ఎండల అగ్నిలో పడవేయ బడుదురు అని ప్రభువు ఎందు అన్నారు?ఎందు కంటే ద్రాక్షతీగ యొక్క ఉద్ధేశము ఫలించుట, అంటే మనము ప్రేమ అనే ఫలము ఫలింపకుటే క్రీస్తు రాజ్యములో ఉండ వలసిన అవసరత లేదు. మన హృదయము మంచిదైతే మన జీవితాలు మంచిగా ఉంటాయి.

9 నుండి 13వచనాలలో ప్రేమను గూర్చి ఎనిమిది సార్లు చదువుతాము మనము ఫలించలేనిదానిని ఫలించుటకు పిలువబడలేదు యేసు సిలువ కలపదే కాని ఇనుపది కాదు. మనము ప్రేమించబడ్డామని ప్రేమ పూర్ణుడు తెలుసు కోవాలనుకుంటున్నారు. క్రీస్తు తానెలా వుంటే అలాగే క్రీస్తు తనను ప్రేమిస్తున్నాడని తెలుసుకోకుంటే ఆయనను ప్రేమించలేదు. మనము కూడా ప్రేమతో అనేకులను ఆయన యొద్దకు నడిపించగలము మనకు రెండే మార్గములు ఉన్నాయి. ఇతరులచేత ప్రేమించబడుట లేక ద్వేషించబడుట.

ఏడవ వచనములో ‘ నా యందు మీరును మీ యందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును’ అని అన్నారు. ఈవచనము దేవుని కొరకు ఫలించుట అనే సన్నివేశాను సారముగా చూడాలి. ఒక వేళ ప్రేమ అనే ఫలము కావాలంటే దాని గురించి ఎడతెగక ప్రార్ధించండి అది మీ కనుగ్రహింపబడును. నీకు నిజముగా యేసుకొరకు ఆత్మలను గెలవాల

నుకుంటే, దాని కొరకు ప్రభువును వేడుకొండి ఆయన మీకు దానిననుగ్రహించున ం ఆయనకొరకు మీరలాంటి ఫలము ఫలించాలనే ఆయన ఆశపడుతున్నారు.

యోహాను సువార్త 15వఅధ్యాయము క్రీస్తు చివరి ఐదు ఆజ్ఞలను చెబుతుంది. రమ్ము ' నేర్చుకొనుము' , 'విశ్వసించుము' 'వెంబడించుము' మరియు 'నిలిచియుండుము ' వీటిని పాటించే క్రైస్తవుడే ఫలించే క్రైస్తవుడు.

# 12 యేసు చివరి ఉపదేశము.

యేసు తన శిష్యులతో చెప్పే చివరి ఉపదేశము సాధ్యముకానటువంటి పనిని గూర్చి వారిని బలపర్చుటకు - ఈ అవిశ్వాస ప్రపంచమునకు సిలువ వేయబడిన మరియు పునరుత్థానుడైన మెస్సియాను గూర్చిన సువార్తను తీసుకొని వెల్లుట. యేసు వారిని విడిచి వెళ్లిపోతుండగా అది ఎంతవరకు సాధ్యము?

యేసు ఈ తన శిష్యులతో పరిశుద్ధాత్మ తనస్థానములో రావాలంటే తను విడిచి వెల్లక తప్పదు అని చెప్పడం ప్రారంభించారు. యేసు మానవశరీరములో ఉన్నారు కనుక ఒక్కసమయయములోనే ప్రపంచములోని అందరు విశ్వాసుల దగ్గరయుండుట అసాధ్యము. అది పరిశుద్ధాత్మను సాధ్యము ఎందుకనగా ఆయనకు అవధులు లేవు.

శిష్యులు క్రీస్తు తనతో ఉన్నప్పడు శత్రువులకు భయపడలేదు. ఆయన సన్నిధి వారికి డాలువంటిది. కాని ఇప్పడు వారు కనబడని పరిశుద్దాత్మ సన్నిధిపై విశ్వాసముంచాలి.

పరిశుద్దాత్మ వచ్చినప్పడు ప్రజలకు వారి ముఖ్యమైన పాపము యేసునందు విశ్వాసమును నిరాకరించడమే.అనియు నిజ నీతి దేవుని బహుమానమని, మరియు భవిష్యత్తులో తీర్పు ఉన్నదని తెలియచేస్తాడని యేసు వారితో చెప్పెను.

పాపము, నీతి మరియు తీర్పు అనేవి జీవితములో జరిగే నిజాలు .పాపము మరియు దాని వ్యతిరేక నీతి ఎప్పడూ పోరాడు కొనుచు తీర్పును తీసుకొని వచ్చును. ఈ రోజు నిన్న కొరకు తీర్పు ఎలాగైతే చిన్న చిల్లు ఓడను ముంచివేస్తుందో అలాగే ఒక్క పాపము ఆ పాపిని నాశనము చేస్తుంది.

మన ప్రభువు పాపమును గూర్చి చెప్పినప్పడు, యేసు మనందరికొరకు చేసిన బలియాగములోని దేవుని ప్రేమను తమంతట తాముగా నిరాకరించుట కాక మరే పాపమునూ తన మనస్సులో అనుకోలేదు.

ఈ సర్వలోకము అందించే వాటిలో ఉత్తమమైన దానిని వైపు మన వీపు చూపిస్తే వన మానవనైజములోనే అతి క్రింది స్థాయికి మనము పడిపోయినట్లే. యేసును నారాకరించుట అనగా నిండా బహుమతులు కల చేతులను, మనము సురిక్షితముగ

ా, శాంతిగా మరియు సంతోషముగా నివసించుటకు అవసరమైన ఆశీర్వాదములి చ్చు చేతులను విడిచి వెళ్లి పోవుటే.

18వ వచనము ఆత్మమనకు మొదట మానవ అనారోగ్యమైన పాపము గూర్చి, తరువాత దానికి మందు నీతి అని చెప్పినని ఉన్నది. యేసు ఇచ్చు ఈ మందు ఉచితము కాని అది మేకుల చిల్లులతో నిండిన పునరుత్థానుడైన క్రీస్తు వద్ద మాత్రమే లబిస్థుంది.

ఆదాము అవిధేయత వలన పాపులుగా మార్చబడిన మనమందరము, క్రీస్తు విధేయంత వలన నీతిమంతులుగా మార్చబడిన మనమందరము, క్రీస్తు విధేత వలన నీతివంతులుగా మార్చబడుదుము ( రోమా 5: 19).

ఆయన యందు విశ్వాసముంచిన వారందరికీ ఆయన విధేయతను అనుగ్రహించను. అదాము మన కొరకు చేసిన దానిలో ఏ సంబంధము లేనట్లుగానే, క్రీస్తు మన కొరకు చేసిన దానిలో ఏ సంబంధము లేదు. అయితే మనము ఎవరిని వెంబడిచాలో అని తీసుకొనే నిర్ణయము పైనే ఆధారపడి యుంలుంది. మనము ఆధామును వెంబడించి పాపులముగా ఉండి పోగలము, లేక మనము యేసును వెంబడించి ఆయనిచ్చే ఉచిత బహుమానమైన నీతిని అందుకోగలము.

ఈ పాపము మరియు నీతి తరువాత తీర్పు వచ్చును ( యోహాను 16 : 8-11) మనవు పాపమునే పట్టుకుంటే తార్పు తీర్చబడి మరణమునకు అప్పగింప బడతాము, పాపము యొక్క జీతము మరణము ( రోమా 6 : 23) యేసు యొక్క నీతి అనే దేవుని బహుమానమును అందుకుంటే, మనము నిత్యజీవములను పొందుకుంటాము ( రోమా 6 : 23) యేసు మన పాపములకొరకు తీర్పు తీర్చబడి మరణించాడు కనుక మనము తీర్చబడము. క్రీస్తు యేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు ( రోమా 8 : 1).

తీర్పు దానము ఎప్పుడు వచ్చుననగా నీవు క్రీస్తును కలుసుకొని ఆయన నీ కొరకు చేసిన బలియాగమును అంగీకరించడము మరియు నిరాకరించడము తో వచ్చును . నిరాకరించడము యేసును తృణీకరించడముతో సమానము, యేసుతో లేనివాడు ఆయనకు విరోధి. అయితే యేసును ఎన్నుకున్నవాడు ‘ నిత్యజీవము గలవాడు, వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటి యున్నాడు’ ( యెహాను 5 : 24).

నీవు ఇప్పుడే నీ తీర్పు ఎలా ఉండాలో, నీ గమ్యమేమిటో నిర్ణయించు కోగలవు. బైబిల ు ‘ కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్య జీవముగలవాడు, కుమారునికి విధేయుడు కాని వాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రతవాని మీద నిలిచి యుండును ( యెహా 3 : 36).

# 13 యేసు చివరి ప్రార్థన

యోహాను 17 వ అధ్యాయములో యేసు తన సిలువ మరణ నీడలు సమీపించుట వ
లన చేసిన ప్రార్థన యున్నది. అయితే ఈ ప్రార్థన యున్నది. అయితే ఈ ప్రార్థన లో
నున్న అమోగమైన విషయమేమనగా యేసు ఆ సిలువను తాను హెచ్చింప బడిన
స్థలముగాను, తండ్రి మహిమపర్చబడే స్థలముగా, మరియు ప్రపంచమునకు రక్షణ
అందించబడే స్థలము గా చూస్తున్నాడు.

ఈ ప్రార్థనలో యేసు తనను తాను బలియాగమునకు సిద్ధము చేసుకుంటున్నాడు,
ఒక్కడ ఆయన బలిని అర్పించే యాజకుడుగా మరియు అర్పింపబడే గొఱ్ఱెపిల్లగా రె
ండు విధములుగా యున్నారు. ఆయన తన శిష్యులకు ఆర్థిక సంపదలు కలగాలనో
, లేక వారికి గొప్ప పలుకుబడి యుండాలని ప్రార్థించుట లేదు కాని వారు ఐక్యముగ
ా ఉండాలని ప్రార్థిస్తున్నారు. ' వారు నీ వాక్యమును గైకొని యున్నారు' అని తండ్రితో
చెబుతున్నాడు ( 6 వచనము) ఈ తప్పుచేసే సామాన్య మనుష్యులకు యేసు యొక్క
పరిపూర్ణత జమకట్టబడినది. అది మనకు కూడా ఇవ్వబడినది దేవుడు మనలను
చూచినప్పుడు మన రక్షకుడు మనపై వేసిన నీతి అనే వస్త్రములో మనము కప్పబ
డి యుండుట చూస్తారు.

కీస్తునందు విశ్వాసముంచిన వారనందరినీ తండ్రి సంరక్షించ వలెనని ఆయన ప్ర
ార్థించెను. మనలను మనము రక్షించుకోలేముకాని మనలను ప్రేమించే సహోదరు
ని వలె దేవుని చేసి మనపై ఉండి రక్షించును. ఆయన మనలను ఎన్నడనూ విడువ
డు మనము యేసును ఆనుకొని మరియు ఆయన ఉండుటను కొరుకున్నప్పడెంత
మాత్రమూ తప్పిపోము.

ఈ ప్రార్థనలో అనేక సార్లు యేసు తనను వెంబడించేవారి మధ్య ఐక్యత కొరకు ప్రా
ర్థించాడు ( 11, 22-23 వచనాలు) ఐక్యత అందరికీ సమానముగా రాదు. ఐక్యత
అంటే యేసును వెంబడించే వారందరిలోని బ్రమలతో ఏకీబవించబడం కాదు.
కాని మన అనంగీకారమును ఏమాత్రము విబేధములు లేకుండా వ్యక్తము చేయగ
లగాలి. ఒక వేళ క్రైస్తవుల మధ్యలో బోదలు మరియు ఆచార వ్యవహారాలలో బేధాల
ు ఉండవచ్చు కాని మనమందరము ఆ ఒకే పరలోకపు తండ్రిని బట్టి సహోదరులమ
ు మరియు సహోదరీలము.

అనేక సంఘములు వారి నాయకులు చెప్పినట్లు గానే నమ్మలని అడిగి ఎంతో తప్పు చేస్తునారు. అలాంటివారు ఒకేరకమైన బూటులు చేయు యంత్రాగారము వంటి వారు. ఆలోచనలు తప్పయి యుండవచ్చు కాని ప్రేమ తప్పకాదు కనుక ఆలోచనల ోని ఐక్యతను మరియు హృదయములో ఐక్యత కొరకే యేసు ప్రార్థించారు.

పభువు ప్రార్ధన ముగింపులోనికి వచ్చినప్పడు: ' నీతిస్వరూపుడవగు తండ్రీ ......నీవు నాయందు ఉంచిన ప్రేమ వారి యందు ఉండునట్లును, నేను వారియందు ఉండు నట్లును, వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియ చేసెనని చెప్పెను .

తనను వెంబడించు వారి యొక్క పనులు మరియు మాటలులో పరలోకము కనబ డులాగున - ఆ పరలోకము భూమిమీదకు రావాలని యేసు ఆశించెను.

# 14 గెత్సెమనెలో యేసు

గొప్పరాజు నిరుత్సాహముతో యెరూషలేమును విడిచి వెళ్లుచున్నారు. ఆయన కనీ ళ్లుతో తనతో ఉన్న కొద్దిమంది స్నేహితులతో కెద్రోను వాగు ను దాటి ఒలీవా కొండ కు ఎక్కుచున్నారు. ఆయన ఎంతో ప్రేమించిన, తనకు విరోధముగా మారిన దేశమ ును వెనుక విడిచిపెట్టి, తన వారిలో ఒకడు, తనను అప్పగించేవాడు ఆ పట్టణముల ో ఉన్నారు.

ఈ కథ 2 సమూయేలు 15 - 18 వరకు కనబడుతుంది అక్కడ దావీదు అబ్సాలోము చేత మోసగింపబడుచున్నాడు. ఒక వెయ్యి సంవత్సరాల తర్వాత ' దావీదు కుమా రుడు ' రాజైన యేసు, యూదా ఇస్కారియోతు చేత అప్పగింపబడువాడు, తన శిష్యు లతో యెరూషలేమును విడిచి, కెద్రోను వాగును దాటి ఒలీవా కొండను ఎక్కివెళ్లుచ ున్నారు.

గత్సేమనే తోటను సమీపించిన తరువాత యేసు ' పేతురును యాకోబును యోహా నును వెంటబెట్టుకొనిపోయి, మిగుల విభ్రాంతి నొందుటకును చింతాక్రాంతుడగు టకును ఆరంభించెను. ' నా ప్రాణము మరనమగు నంతగా దు:ఖములో మునిగి య యున్నది' అని వారితో చెప్పెను ( మార్కు 14 : 33-34).

ఆయన ఎందుకు విభ్రాంతి చెందుతున్నాడు? ఎందుకనగా సర్వలోక పాపమును త న మీద మోపబడుటకు మరియు దాని క్రయధనము చెల్లించుటకు ఆయన ఏర్పాటు చేయబడాడు, అది తనకునూ తన తండ్రియైన దేవునికి ఎడబాటును కలుగజేయనై యున్నది. బైబిలులో ' దేవుడు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను' ( 2 కొరింథి 5 : 21 ) లో ఉన్నది.

యేసు గేత్సేమనెలో చేసుకున్న నిర్ణయమును మించిన నిర్ణయము అంతకు ముంద ు ఎప్పడూ జరుగలేదు మరియు ఒక ఎన్నటికినీ జరుగదు. గెత్సేమనెలో మనకు బదు లు మరణించుట ద్వారా మనము నిత్యము జీవించాలి అనే నిరణయమును ధృడప ర్చుకున్నారు. ఆయన సిలువలో సంపూరణమైన తరువాత జీవితములేనటువంటి మరణము అనగా రెండవ మరణమును ఆయన పొందుకో బోతున్నారు. ఇటువం టి భాదపూరిత నిర్ణయమును తీసుకున్న ఆయన వేధన మరియు విభ్రాంతి నొందు టలో ఆశ్చర్యములేదు.

దేవుడు ప్రజలకు, కుటుంబాలకు మరియు దేవములకు అపకారము కలిగించు పాపమును అసహ్యించు కుంటున్నారు, అందుకే దానిని నాశనము చేయుటకు ప్రణాళికను సిద్ధము చేస్తునన్నారు. కాని ప్రజలకు బయట పాపము ఉండదు .నీవు 2 కే.జీ.ల పాపాన్ని మరియు 4 లీటర్ల అపవిత్రతను తెచ్చుకోలేవు. పాపము ప్రజల హృదయములోని చెడుగు; అది దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపించుట, అది

చంపుటలో ,వ్యభిచారములో,దొంగతనములో మరియు అబ్ధములాడుటలో కనిపించును.

పాపము మానవులలోనే ఉండును కనుక దేవుడు మానవులలోనే దానిని అంతవు చేయును. వీటినిన ఆయన రెండు రీతులలో చేయును. ఆయన మనలో ఆ పాపమును తనమీదకు వేసుకొని మనకు బదులుగా నశించి పోవడము, లేదా మనలను నశింప చేయుటతో పాపమును నశింప చేయును. ఆయన ప్రేమగల దేవుడు కనుక, మనకు బదులుగా నశింపబడుటను ఎన్నుకొనెను. ఆయన సిలువలో మన పాపముల క్రయధన మంతటినీ చెల్లించెను. ' అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎల్లయనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను' ( రోమా 5 : 8).

అయితే కొందరు పాపమును ఎంతగా ప్రేమిస్తారంటే దానిని విడిచిపెట్టనంతగా, వారు వారి పాపపరిహారము చెల్లించుటకు యేసుకు అప్పగివచరు. అంత్యతీర్పులో వారి పాపములకు వారే పరిహారమును చెల్లించుకొందురు. యేసు మన పాపములకై మరణించుట లేక మనము మన పాపములకు మరణించుట దానిని మించిన మార్గము లేదు.

మనము అంత్యతీర్పులో నశింపబడుట ఎందుకనగా దేవుడు క్రీస్తు ద్వారా అందించిన ఉచిత బహుమానమును అందుకొనక మన వీపును చూపుటను బట్టియే; అది కూడా మనము యేసు కన్నా పాపమును ఎక్కువగా ప్రేమించాము కనుక. అనిటిన్నీ మించిన పాపమేమనగా, దేవునితో మనకు రావలసిన ఎడబాటు అను రెండవ మరణమును మనకు బదులు అనుభవించిన యేసును నిరాకరించుట.

ఈ గేత్సేమనే తోటలోనే యేసు, మన పాపములకొరకు రెండవ మరణమును పొందు కోవాలా లేక మన పాపముల పరిహారమును మనమే చెల్లించునట్లు ఊరుకోవాలా అన్న నిరణయమును ఎన్నుకోవాలి.

నిత్య జీవధారి అయిన సర్వసృష్టినీ సృష్టించిన ఆయన ఇట్టి గోర నిర్ణయము తీసుకున్నారు కనుకనే ఆయన చెమట నేలను పడు చున్న రక్త బిందువు వలె ఆయన అని వాయబడినది. అందుకనే ఆయనను బలపర్చడానికి దేవుడు దూతలను పంపెను ( లూకా 20 : 41 - 44).

మనము దు:ఖములో ఉన్నప్పుడు యేసు వలె ప్రార్థించాలని దేవుడు కోరుకొను చున్నాడు. ఆ తోటలో యూదులు సర్వలోక నాధుని ఎప్పుడూ సంబోధించని పేరుతో తండ్రిని పిలిచు చున్నాడు 'అబ్బా' అనగా ' తండ్రీ' అని అర్ధము (మార్కు 14 : 36) మన దేవుడు ప్రేమగల తండ్రి కనుక మన హృదయమును అర్ధము చేసుకొనును మనము మంటివారమని ఆయన జ్ఞాపకము చేసుకొను చున్నాడు. ' తండ్రి తన బిడ్డల యెడల జాలిపడునట్లు, ప్రభువు తన వారియెడల జాలిపడును' మనము దేవునిని ' తండ్రి'గా గ్రహించనంత వరకు సమస్యలలో శాంతిని పొందుకొనలేము.

మత్తయి 26 : 39 లో ' కొంత దూరము వెళ్లి, సాగిలపడి...' మనము ఎన్ని బాధలలో ఉన్నా, యేసు కొంత దూరము వెళ్ళినని దానిని మించిన శ్రమ అనుబవించెనని మరిచిపోకండి. మనలను బయపెట్టే ప్రతి ముల్లునూ ఆయన పాదములు అణచివేసాయి. బైబిలులో 'రనమగు నంతగా నా ప్రాణము బహు దుఖ:ములో మనిగియున్నది' ( మత్తయి 26 : 38) అని యున్నప్పుడు ఆయన నశించిపోతున్న మన కొరకు దేవునితో ఎడబాటును అనే దు:ఖమును అనుభవించనైయున్నాడని ఎరుగును. ఈ రహస్యమే మిగిలిన అన్ని రహస్యములను చేదించును. ఒక్క సారి మనము దైవమానవుని ఈ శ్రమను అర్ధంచేసుకుంటే, మన రక్షణ యొక్క తాళపు చెవిని కనుగొంటాము. ఆయన అంధకారమునకు కారణమును మనము అర్ధంచేసుకుంటే, మనలోని అంధకారము అంతర్ధానమై పోవును.

గత్సేమనే మరియు కలువరి మనిషి తన సృష్టికర్తను చంపుట అనే ప్రపంచము ఇప్పటివరకు చేడని భయంకర పని చేస్తుంటే, అదే గెత్సెమనె మరియు కలువరి ప్రపంచములో ఎన్నడూ జరుగని గొప్పపని అయిన మానవుడు పాపములేనివాడుగా ప్రపంచములో నిత్యమూ నివసించుటకు దేవుడే ఉచితముగా తన ప్రాణము నిచ్చే పని జరిగినది.

గత్సేమనె మరియు కల్వరి మన కష్టములు మనము ఒంటరివారము కాదు అని చెబుతున్నవి. యేసు కల్వరిలో వేసిన కేక ' దేవా, ఓ దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి '.

యేసు చనిపోయినప్పుడు దేవునికిని మనకును మధ్య ఎడబాటు నంతటినీ తనపైన వేసుకొనెను గనుక ఇప్పుడు దేవుడు మనయెడల ప్రేమనే కలిగి యున్నాడు.

ఏదేసులో ఆదాముపై ప్రవచించిన శాపమంతయూ యేసు పై వేయబడెనన్న సంగతి మీరు గమనించారా? ఆదాము పాపము చేసినప్పుడు : ' ప్రయాసముతోనే నీవు బదుకు దినములన్నియు దాని పంట తిందువు; అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును' అని చెప్పబడ్డాడు. గెత్సేమనెలో యేసు చెమట రక్తమాయెను, మరియు సిలువ వేయబడుటకు ముందు ఆయన తలపై ముండ్ల కిరిటము పెట్టబడినది.

ఆదాము పాపము చేసినపుడు అతని జీవితములో పరిశుద్ధాత్మ పోవుట అనే దిగం
బరత్వము వచ్చినది. అలాగే యేసు సిలువ వేయబడినప్పడు ఆయన అర్ధనగ్నముగా
ఉండెను. మరొక్కసారి గెత్సేమనెను జ్ఞాపకము చేసుకుందాము, యేసు ప్రార్ధన చే
యుచు ' నా తండ్రి, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగి పోనిమ్ము అయినన
ు నా యిష్టాప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్మనెను' ( 39 వచనము) లోక
పాపములతో నింపబడిన ఈ గిన్నె యేసునకు అందించబడినది ఇప్పడు అది తాగ
ాలా లేక వద్దా అన్నది. యేసు ఎంచుకోవాలి. ఆయన నిరాకరిస్తే మనలో ప్రతి ఒక్క
రూ మన స్వాంత పాపముల గిన్నెను త్రాగవలెను . ఒక వేళ యేసు మన గిన్నెను త్రా
గాలి లేక మనము గిన్నెను త్రాగాలి. చివరిగా ఆయన ప్రార్ధన చేస్తు, నా తండ్రి నేను
దీనిని త్రాగితేనే గాని యిది నాయొద్దనుండి తొలగిపోవుట సాధ్యము కాని యెడల,
నీ చిత్తమే సిద్ధించుగాక ( మత్తయి 26 : 42) మనకు బదులుగా గిన్నెను త్రాగులకే
యేసు నిర్ణయించుకొనెను.

గెత్సేమనె లోని శ్రమ యేసును సిలువలో శ్రమకు సిద్ధము చేసెను . గెత్సేమనె నిరణ
యము తీసుకునే స్థలము కల్వరిదానిని అమలు చేసే స్థలము.యేసు మరియు య
ూదా గెత్సేమనెలో తమ చివరి నిరణయములు చేసుకొనిరి. యేసు మనకొరకు నిర
ణయించుకుంటే, యూదా క్రీస్తుకు వ్యతిరేకముగా నిర్ణయము తీసుకున్నాడు. ఒక
తోటలో మానవాళి నశించిపోయినది. అయితే మనవాళి రక్షణ కొరకైన నిరణయ
ము ఒక తోటలో తీసుకొనబడినది.

కీస్తు గెత్సేమనెలో ప్రార్ధన చేయుచుండగా రోమాసైనికులు మరియు దేవాలయ ప
రిచారకులు ఆయకను బందించుటకు వచ్చిరి. ( యెహాను. 18 : 2-3), వారిని అక్క
డికి ' నాశన పుత్రుడైన ' యూదా నడిపించెను (యెహాను 17 : 12 ) వారుసమీపిం
చగా యేసు ముందునకు వచ్చి వారితో ' మీరు ఎవరిని వెదుకుచున్నారు'? అని అ
డిగెను.

' నజరేయుడైన యేసును' అనివారు జవాబిచ్చిరి.

యేసు ' నేనే ఆయనను ' అని జవాబివ్వగా, వారు వెనుకకు తగ్గి నేలమిద పడిరి.
యేసు తన శత్రువుల మీద తనకు సార్వాధికారము కలదు అని చూపించు కొనె
ను మరియు వారు ఆయనకు చేయతలపెట్టినదెల్ల ఆయన అంగీకారముతోనే చే
యగలరని తెలియజేసిరి.

గెత్సేమనే తోటకు యోహాను పట్టుకోవడానికి వచ్చిన వారిని ఆయన శిష్యులలో ఒక
డైన యూదా నడిపించెను . యూదా వారందరి సొమ్మును బద్రము చేయు మంచి
తలాంతుకల శిష్యుడు . దురదృష్టికరముగా తన కొరకు దానిలో నుండి సొమ్మును
దొంగలించెను. యూదా యేసుకు సంపూర్ణముగా సమర్పించుకోలేదు, మరియు
యూదా దురాశను గూర్చి యేసు గద్దించగా ఆ కక్షను యేసును యూదా మతాధిక
ారులకు అప్పగించుటతో తీర్చుకొనెను ( యెహాను 12 : 3 - 7 , మార్కు 14 :6-10).

ఇది మనలను శ్రమలకాలమునకు నడిపించును. యేసుకాలములోని ఇశ్రాయేలు వలెనే అప్పుడు క్రైస్తవ సంఘము మతనాయకులు, వారిని వెంబడించువారు ఒక గుంపుగా మరియు యేసును హృదయ పూర్వకముగా వెంబడించువారుగా ఉండదరు. యూదా వలే ఎన్నుకొనబడిన 'నాశన పుత్రుడు' విశ్వాసులను మోసగించును ( యోహా 17 : 12, 2 థేస్స 2: 3) యూదులు మరియు అన్యులు ఏలాగున క్రీస్తును తప్పించుటకు ఏకమయిరో అలాగే సంఘము మరియు రాజకీయములు యేసు యొక్క నిజ విశ్వాసులను తప్పించుకొనుటకు ఏకమగుదురు( ప్రక 13 : 15)

స్నేహితుని చేత మోసగించబడుట ఊహించలేనిది కాని స్నేహితుని ముద్దు చేత మోసగించబడుట ; ముద్దు ప్రేమకు మరియు గౌరవమునకు సాదృశ్యము అంత్యకాలవములో ఆలాగుండును . అంత్య క్రీస్తు క్రీస్తు అనుచరులకు విశ్వాస పాత్రముగా ఉందునని ప్రయాణము చేయును కాని అది వారిని నాశనము చేయుటకే.

ఆత్మకథలు అనేక కారణములవలన ప్రసిద్ధిచెందుతుంటాయి. ఒక కారనమేమంటే దు:ఖములు , పరీక్షలు, విజయాలు, నిరుత్సాహాములు మన జీవితము లోని దు:ఖమంలను , పరీక్షలను మరియు నిరుత్సాహములను చూపిసక్షుంటాయి. యూదా పడిపోయిన విధానము మనము కూడా అనేక సార్లు ముపై వెండి నానెముల కన్న తక్కువకే యేసును మోగించాము అని గుర్తు చేస్తున్నది.

ఒక వేళ ఆ ప్రదేశములో మన పాపములను పెట్టుకొని చూస్తే ' యూదా నీ వేమి చేయుటకు వస్తున్నావు? ' నేను నిన్ను మోసగించుటకు వస్తున్నా ప్రభు' జూలీ నీవేమిచేస్తున్నావు? నేను అబద్ధమాడుతున్నా ప్రభు' ' జాక్, నీవేమి చేస్తున్నావు?' ' నేను దొంగిలించు చున్నాప్రభు' మార్కు నీవేమి చేస్తున్నావు?' 'నేను వ్యభిచరించుచున్నాను ప్రభు. మనము మన పాపాలు నిజాయితీగా ఒప్పుకుంటే యూదాలో మన చెడుగును మాత్రమే కాదు,దేవుని ఆపే శక్తిని కూడా చూడగలము ఈశక్తినే స్వేచ్ఛ అంటారు. దేవుడు మనలను స్వతంత్రులుగా చేసాడు అయితే ఈ స్వాతంత్రములో ఉనలేని భాధ్యత నిండి యున్నది! స్వాతంత్ర్యము కలవారు గొప్ప మంచినైనా లేక గొప్ప చెడుగునైనా చేయగలరు.

దేవుడు చాలా మంచి వాడు; ఆయన ను వెంబడించమని ఎప్పడూ వత్తిడి చేయడు . ధనికుడైన యవ్వన నాయకుడిని జ్ఞాపకము చేసుకోండి? ( మార్కు 10 : 17-23) అతడు భాదపడుచు యేసు యొద్ద వెళ్లిపోయెను, అయినా క్రీస్తు అతనిని వెళ్లనిచ్చెనం ఆయన అతని వెనుక పరుగెత్తి వెళ్లి చేతితో గట్టిగా పట్టుకొని నన్ను ఇంకొంతసేపు నీతో మాట్లాడనాయి' అని అనలేదు . అది భయానకము. దాని అర్ధము ఆ స్వాతంత్ర్యమును నేను నిరర్ధకము చేసుకుంటానేమో అని ఎప్పడూ జాగ్రత్త కలిగియుండాలి.

కీస్తు దైవత్వము చూసి భూమిపై పడి పోయిన ఆ సైనికులను చూడండి . వారు దాని ద్వారా నేర్చుకున్నారా ? లేదు! ఒక వేళ మాల్కసు చెవి ముట్టి బాగుచేసిన ఆశ్చర్య

కియ చూసైనా నేర్చుకున్నారా ( లూకా 22 : 49 -51) వారువారి చెడుగులోనే ఉం డి పోయారు. అదే రీతిగా కొన్ని సార్లు నీవు నేను ఉండి పోతున్నాము.

వారు క్రీస్తు చేతులు కట్టునట్టుగా చదువుతాము. మనము అలాగు చేస్తే తప్పిదముల ు కూడా కలిగి యున్నాము. మన జీవితములో క్రీస్తుతో గడపటానికి సమయములే నంతగా పనులలో మునిగి పోతె, మనము ఆయన చేతులు కట్టి వేస్తాము. మనము మన బిడ్డలకోసము కూడా సమయము కేటాయించలేకుండా వారిని రక్షించాలను కుంటే, ఆయన చేతులు కట్టివేసినవారము గానే యుంటాము . మనము ప్రేమను మన పనులలో చూపించ లేక పోతే మనముకూడా ఆ సైనికులవలె ఆయన చేతుల ు కట్టి వేసిన వారమే.

యేసు బందించ బడిన తరువాత ప్రశ్నించబడుటకు ప్రధాన యాజకుని ఇంటికి తీ సుకొని వెళ్లబడుతున్నాడు. మిగిలిన అందరు శిష్యులు వారు కూడా బందింపబడత ారనే బయముతో పారిపోయారు. కొంతసమయము తరువాత యోహాను మరి యు పేతురు దూరముగా ఆయన వెంబడించిరి. ప్రధాన యాజకుని ఇంటి లోపలి కి వెళ్లడానికి వారు అనుమతించబడ్డారు.

పేతురు చతురస్రాకారములో రాళ్లతో కట్టబడిన రెండవ అంతస్తులు గల బవంతి యొక్క ముంగిటిలోనికి వచ్చెను. అది చలి రాత్రులు కనుక దాని మద్యలో చలి మంట వేయబడి యున్నది. . పేతురు చలికాచుటకు ఆ మంట యొద్దకు వెళ్లెను. ఆప్రాతమ ులో పనిచేసుకొని చున్న చిన్నది అక్కడ ఉన్న పేతురును గమనించినది. ఆమె ఆయ నను పరిశీలనగా చూచూ ' నీవు నజరేయుడైన యేసుతో నున్న వాడవే కదా 'అని అన్నది.

అపవాది తెలివైన వాడు మనము అనుకొన్న రీతిలో అతడు మనపై దాడి చేయడు. ఒక వేళ పేతురు కయిఫ ఎదుటకు తీసుకొని రాబడితే అతనికి యేసునందు ఉన్న వి శ్వాసమునకు ప్రభువును ఎరుగనని అబద్ధమాడక చనిపోయి యుండేవాడు.ఏదైన ప్పటికి ఈ సమయములో ఆయనను ప్రశ్నించినది ఒక యవ్వనస్తురాలు. ఆమె ఒక గోలచేసే ఈగ అనుకొని పేతురు ఒక అబద్ధముతో సముదాయించాలనుకున్నాడు. కాని ఆ అబద్ధము చిన్నదైనా దానితోటే అపవాది పేతురును యేసు నుంచి వేరుచె యాలనుకున్నది.

పేతురు వారి దగ్గరనుండి తప్పించుకోవడినికి ఆ మంటనుండి లేచి గుమ్మము దగ్గ రకు వెళ్లెను. ఈ సేవకురాలు అక్కడ పేతురుని చూచి అక్కడ చుట్టూ ఉన్న వారితో, ' ఈయన కూడా ఆయనను వెంబడించిన వారిలో ఒకడు ' అన్నది. ఒకసారి ఆయన ను ఎరుగనని చెప్పి రెండవ సారి నేను యేసు శిష్యుడనే అని చెప్పకొనుటకు సిగ్గుప డెను, అందుకనే రెండవసారీ అబద్ధమాడెను. క్రీస్తు పట్టుబడుటతో సంతోషిస్తున్న లేవీయులు పేతురుని చూచి ' నీ రూపమును బట్టి నీవు గలిలయుడవని అర్ధమగుచ

ఎన్నది కనుక నీవునూ ఆయన శిష్యులలో ఒకడవు' అన్నారు. ఇప్పుడు పేతురు ఆయ
నను ఎరుగనని ఒట్టుపెట్టుకొనెను.

అదేసమయములో కోడి రెండవ సారి కూసింది. అప్పుడు పేతురు యేసు తనతో చె
ప్పిన మాట జ్ఞాపకము చేసుకున్నాడు : ' నీవు ముమ్మారు నన్ను ఎరుగననువరకు క
ోడికూయదు' అదే సమయములో మేడపై బంధింపబడియూ పేతురువైపు తిరిగి
చూచెను. అది నిరుత్సాహముతో నిండిన చూపు, ప్రేమతో నిండిన చూపు, మరియ
ు క్షమాపణతో నిండిన చూపు. ఆ చూపు కోడికూయుటను మించి పేతురును కుది
పివేసినది - ఆయన హృదయము పగిలి పోయినది గట్టిగా ఏడ్చుచు ఆ ఇంటి నుం
డి బయటకు వెళ్లిపోయాడు (మార్కు 14 : 66- 72) అక్కడే దేవునితో ఒంటరిగా , ే
ఎతురు తిరిగి జన్మించడు . అంతకు ముందు ప్రభువు అతనితో 'పేతురు, నీవు మా
రిన తరువాత, నీ సహోదరులను బలపర్చుము' అన్నాడు. కనుక ప్రభువు దీనిని ము
ందుగానే చూచాడు . మరియు ఆయనను క్షమించి తిరిగి చేర్చుకున్నాడు. ఎలాంటి ప్రే
ఎమ!

ఇది క్రైస్తవులు తెలుసుకోనే కథ కాదు. దీనిలో ఒక సత్యము కలదు నాలుగు సువా
ర్తలలో కొన్ని సంగతులు మాత్రమే వ్రాయబడ్డాయి, ఇది వాటిలో ఒకటి. మిగిలిన మ
ూడు సువార్తికులు దీనిని వ్రాసినా, పేతురు యేసుతో సహవాసమును లేదని అబద్ధ
మాడుట యోహానుకు ముఖ్యముగా అనిపించినది కనుక దానినివ్రాసాడు.

ఈవివరణలో ఉన్న ప్రతి సన్నివేశము నాటకీయముగా ఉన్నవి. చిన్ని చిని మాటలు
కూడా గొప్ప గుర్తింపు కలిగి యున్నవి. ఎందుకు పేతురు వెనుకకు తిరిగి యేసును
వెంబడిస్తూ ప్రధానయాజకుని ఇంటి వరకూ వెళ్లాలి? అది అతడు గర్వములో చేస
ాడు. అంతకుముందు అతడు గర్వముతో మిగిలిన శిష్యులు నిన్ను విడిచినా నేను మ
ాత్రము నిన్ను విడువను అని చెప్పకున్నాడు ( మార్కు 14 : 29 - 31). అతడు పారిప
ోతే ఇతరులను ఎలా ఎదుర్కోగలడు?

ఆ కథ మన కథే, ఎందుకంటే నీవు మరియు నేను కూడా పేతురు వంటివారమే. క్ర
ీస్తు దృష్టాంతము అప్పుడు ప్రధానయాజకుని ఇంటిలో విచారణలో ఉన్నట్లుగానే
ఇప్పుడునూ విచారణలో ఉన్నది. ఇది పాతకాలములో ఉన్నదికాదు. నేడు జరుగు
చున్నది. క్రీస్తు దృష్టాంతము నేడు విచారణలో ఉంటే మనము కూడా పేతురు వలె
ఎరుగను అని అబద్ధమాడెదము. మనము యేసును వెంబడించువారము కానట్లు
గా ప్రవర్తించ వచ్చు, కాని ఒక్క విషయము గుర్తుంచుకోవాలి, ప్రతి చెడ్డమాట మ
రియు పని ఒక విత్తనము వలె ఉంటూ ఒక పెద్ద చెట్టను ఎదుగునట్లు చేయును. ప్ర
తీ చెడ్డపని దానంతట అదే అభివృద్ధిచెందును.

ఎంత పెద్ద గోలుసైనా దాని అతుకు దగ్గర బలహీనముగా ఉండును, మరియు చిన
్న రంధ్రము పడవను ముంచి వేయును అలాగే ఒక్క పాపమైనా పాపిని ముంచి వేయ
ును. ఒకే ఒక సురక్షిత ప్రదేశము అది యేసుతో సమీపముగా ఉండుట. ఆచారము

లో చూస్తే ఆ తరవాత సంవత్సరములలో పేతురు ఎప్పుడు  ఉదయకాల సమావేశ ములో వాక్యము బోధిస్తున్నప్పుడు కోడికూస్తె బోదించడం ఆపివేసేవాడట. ఆయన తిరిగి ప్రారంభించినపుడు ఎంత సౌమ్యత్వము మరియు అతని గూర్చిన సున్నితత్వప ు అది అతనితో  ఉన్నవారందరినీ కరిగిపోవునట్లు చేసినది.

యేసు పడిపోతున్న  పేతురును మరలాలేపి, తన మరణ మరియు పునరుత్థానము ను చేయునట్లు ఉపయోగించుకొనెను. పేతురు క్రీస్తు వలె విశ్వాసము కొరకు సిలు వేయబడే వరకు గొప్ప బోదకునిగా ఉపయోగించుకున్నాడు.

పరలోక రాజ్యమునకు వ్యతిరేకముగా రెండు విదములైన ద్రోహములు చేయవచ్చు. మొదటిది క్రీస్తును వెంబడించకపోయినా  వెంబడించిన వాని వలె ప్రవర్తించుట; ‾ ెండవది క్రీస్తును వెంబడించుచూ వెంబడించిన వాని వలె ప్రవర్తించుట. యూదా మొదటి వరుసకు చెందిన ద్రోహి, పేతురు రెండవ వరుసవాడు, యుదా యేసును మోసగించుటకు ప్రణాళిక వేసాడు, పేతురు త్రొట్రిల్లాడు.  యూదాకు  యేసు  కొర కు  పనిచేయాలనే ఏ ఉద్దేశము లేదు కాని పేతురు కలిగియున్నాడు.

పేతురు కత్తితో యేసును కాపాడగలననుకున్నాడు, కాని శత్రువు వంగాడు కనుక అతని తలను నరకలేక కేవలము చెవిని నరికాడు. ఎప్పుడైనా సంగము కత్తితో దేవు ని రాజ్యమును అభివృద్ధి చేసి కాపాడాలనుకుంటే అది జయము పొందలేదు.

పేతురు వైపు నుండి  చూస్తే, ఎందుకు అతని కత్తి వేరొకని ప్రాణమును తీయలేకపో యిన దంటే జీవించుచున్న యేసు సముకమలో ఎవ్వరూ చనిపోలేదు. ఆయన ఎవ్వ రి భూస్థాపనకు వెల్లినా దానిని చనిపోయినది ఆయనే.

కాని క్రీస్తు మన  తప్పులను  తుడిచి వేయుటకు సమర్థుడు. ఆయనన మరణములో నుండి జీవమును, అపజయములోనుండి విజయమును తీసుకొని రాగలరు. మీర ు అపాయములో ఉన్నప్పుడు ఇతరుల చెవులను కత్తిరించుటకు త్వరపడవద్దు మీర తా చేస్తే దేవుని ప్రణళికను అభ్యంతరము చేసిన వారగుదురు. యేసు గట్టిగా పేతు రుతో, ‘ కత్తి ఒరలో ఉంచుము, తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగు కుందునా’ ( యోహాను 18 : 11) అనెను. యేసు మనము  కల్పించుకోవాలను కోవడ ం లేదు. కాని ఆయనకు  మరియు      ఆయన ప్రణళికకు విధేయత చూపించాలను కుంటున్నారు.

ప్రభువు గెత్సేమనెలో తనకు తానుగా అప్పగించుకొంటున్నట్లు, బందింపబడుటక ు తానే ముందుకు వెలుతున్నట్లు, తన చేతులు కట్టుటకు అనుమతిస్తున్నట్లు మరియు శిలువలో మెల్లని స్వరముతో ‘నేను నేను కాపాడుకుంటే, మిమ్మును కాపాడలేను’ అ ని అటున్నట్లు చూడగలము. నేను నాముకమును అపహాస్యము మరియు ఉమ్మి ఊ యించు కొనుటనుండి తిప్పివేసుకోను. తద్వారా మీముఖములు సూర్యునివలె ప్రకా శించును.   నీవు ఒక రోజున రాజదండము ధరించునట్లు నేను సిలువను మోసాన

ం. నీవు మహిమ అనే కిరీటము దరించుటకు, నేను ముండ్లకిరీటము దరించాను. నీవు విజయమును పొందులట్లు నేను శ్రమలను బరించాను. నీవు ఉన్నతమైన స్థలములో ఉండునట్లు నేను పాతాళమునకు వెళ్లితిని.

ఒక వేళ యేసు ప్రేమ మనలను మంచికి మార్చకపోతే మన హృదయములు రక్షణకు ఆవలనే ఉండిపోయినవి.

క్రీస్తు కేవలము రోమసైనికులు, దేవాలయ పరిచారకులు, యూదా కయిఫ మరియు అన్న లేక పొంతి ఫిలాతు చేత మాత్రమే పట్టుబడి సిలువ వేయబడ్డాడు అని అనుకోకూడదు. ఆజ్ఞలు ఆయనను పట్టుకున్నవి, దేవుని తీర్పు మరియు న్యాయము ఆయనను వెదికినవి, ఎందుకనగా పాపులకు బదులుగా ఎర్పర్చబడిన వాడు ఆయనే. క్రీస్తునకు ఏదైతే జరిగినదో అది పాపికి జరుగ వలసియున్నది. మనము కట్టబడుటను, ఉమ్మివేయబడుటను, దున్నబడుటను మరియు సిలువను పొందుకోవలసిన వారము. కాని యేసు నా మరణమును తీసుకున్నాడు గనుక ఆయన యందు విశ్వాసముంచుట వలన నేను నిత్యజీవము పొందుకున్నాను. ఆయన నా అవమానమును బరించాడు గనుక నాకు మమిమ వచ్చినది. ఆయన నాదోషమును బరించాడు గనుక నాకు నీతి కలిగినది.

# 15 విచారణలో యేసు

యేసు బోదలను గూర్చి అన్నా అడిగినప్పుడు, యేసు జవాబిస్తూ నేను యూదులు క
లుసుకొను సినగోగులోను మరియు సినగోగులోను మరియు ఆలయములోను,
బాహాటముగానే బోధించాను కాని రాక్షసత్వముగా ఎప్పుడునూ బోధించలేదు అని
అన్నారు. ఆయనకు సాక్ష్యాలు ప్రజలే కనుక అన్న వారిని అడగాలి.

రహస్యములో మాట్లాడిన దాని వ్యతిరేకముగా మన ప్రభువు ప్రకాశించే సూర్యుని
వంటి వారు అలాగే యేసును వెంబడించు వారు చేయు ప్రతీదీ స్వచ్ఛమైనదిగా స
ూర్యుని కాంతి వలె ఉండాలి.

యేసు అన్నకు ఇచ్చిన ఈ జవాబునకు అక్కడున్న అధికారులలో ఒకడు ఆయన చె
ంప పై కొట్టగా , యేసు అతనితో ' నేను కాని మాట ఆడిన యెడల ఆ కాని మాట ఏ
దో చెప్పుము, మంచి మాట ఆడిన యెడల నన్నేల కొట్టుచున్నావనెను. ' యేసు తుడి
చి ఆవల పెట్టివేయు వస్తువు కాదు. క్రైస్తవులుగా ఉండుట అనగా కళ్లు తుడుచుక
ొను బట్టవలె ఉండటకాదు కానీ సత్యము కొరకు ధృడమైన రాతివలె నిలుచుట.

దురదృష్ట కరముగా ఈ సభవారు తరువాతకి మార్గము చూపించిరు. అప్పటి నుం
డి రెండు వేల సంవత్సరముల వరకూ సూవార్త సత్యమును అనుకరించే వారిని ఆ
సువార్తను తృణీకరించిన మత సిద్దాత సంఘములు కష్టపెట్టుచునే యున్నారు. సు
వార్త సత్యము దానిని వ్యతిరేకించే ' మనుష్యుల ఆచారములతో' పోరాడు చున్ననూ,
మానవ కల్పితములైన ఆయారములు సువార్తను అణిచి వేయుచునే యున్నవి.

యేసును అప్పుడు అప్పటి మత కార్యములన్నిటికీ అధికారి అయిన ప్రధాన యాజక
ుడైన కయఫ యొద్దకు తీసుకొని వెళ్ల బడ్డాడు. ఈ గొప్ప అధికారము అతనిలో గ
ర్వమును పెంచినది. దాదాపుగా 20, 000 యాజకులు ఆయన క్రింద పనిచేయు
చున్నారు, ఇశ్రాయేలు దేశమంతా 'దేవుని వాక్కుగా' ఆయనను గౌరవించు చున్నా
రు.

ఆయన పని ఏమిటి? ఎంత కష్టమైనా మత ఆచారములను కాపాడుట కాని ఎప్పు
డైతే మానవ ఆచారాలు దేవుని ఆజ్ఞలకును మద్య పోరాటము జరిగితే అది ప్రజలను
రెండు భాగములుగా విభజిస్తుంది.

మత్తయి 23 లో యేసు కయిఫాకును మరియు అతని దుర్మార్గ పనులు గల అన్యాయపు మాటలు, ఆచారాలు,వ్యాపారాలు, పరిచర్యలు మరియు వారి ఆద్యాత్మికతలకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఇది ముఖా ముఖిగా జరిగిన వాదోపవాధము. ఇప్పుడు అయితే ఈ అపవిత్ర విధానాలు చనిపోవాలి లేక క్రీస్తు చనిపోవాలి, కయిఫా వద్ద దీనికి ఒక జవాబు ఉన్నది. ' యూదా మతమును బలి చేసుకోవడము కన్నా ఒక వ్యక్తిని బలి చేయడం మంచిదని మీకు అనిపించుట లేదా ఓ మూర్ఖులారా ' ( యోహాను 11 : 49-50) అని అన్నాడు.

కాని క్రీస్తు వారి బల్లలను పడద్రోసెను. ఒక సమయము వచ్చును అప్పుడు ఆయన వారిపై తీర్పు తీర్చును అని అన్నారు. ఇంకొక మాటలో చెప్పాలటే, వారేమి చేస్తున్నారో అలాగే ఆ భవిష్యత్తు కార్యములో వారికినీ చేయబడును.

యేసు ఏడు విచారణలను ఎదుర్కోన్నారు: మొదటిది అన్న ఎదుట, రెండవది కయిఫా సన్హేడ్రిను సభలో సాయకాలము, మరియు తరువాత రోజు ప్రాత:కాలములో, తరువాత ఉదయమున ఆ తరువాత పిలాతు ఎదుట, తరువాత హేరోదు, మరలా పిలాతు ఎదుట. యూదులు యేసుకు వ్యతిరేకముగా ఏడు నింధలు మోపుచున్నాడు; ఆయన దేవాలయము పడగొట్టే దనన్నాడని.ఆయన నేరస్థుడని, ఆయన దేశములో అల్లరి రేపుచున్నాడని, ఆయన రోమునకు పన్ను చెల్లించ వదన్నాడని, ప్రజలను వ్యతిరేకులుగా ప్రేరేపించు చున్నాడు, ఆయన రాజుగా చెప్పకుంటున్నాడని, ఆయన దేవుని కుమారుడని చెప్పకుంటున్నాడని.

దానికి వ్యతిరేకముగా ఏడుగురు యేసు నిర్దోషిత్వమును గూర్చి సాక్ష్యమిచ్చిరి?మరియు పొంతి ఫిలాతు దగ్గర జరిగిన చివరి విచారణ ఏడు భాగములుగా జరుగగా ఆయన ఫిలాతు సముఖములో ఒకదానిలో నిలువబడితే ఒంకొక దానిలో నిలువ బడ లేదు. యోహాను సువార్త పిలాతు క్రీస్తు ఏడుప్రశ్నలు అడిగినట్లు చెప్పచుండా నాలుగు సువార్తలు ఫిలాతు ఏడు మారులు ఆయనలో ఏదోషమూ లేదని చెప్పినట్లు వ్రాసిరి. యేసు ఏడు అన్యాయపు శిక్షలు భరించెను: ఆయన ముఖముపై కొట్టిరి. ఆయనను గుద్దిరి, సంరక్షకులు ఆయనను కొరడాలతో కొట్టిరి. ఆయన వీపును దున్నిరి, ఆయనపై ఉమ్మిరి, ఒక కర్రతో ఆయనను తలపై పలుమార్లు కొట్టిరి, చివరికి ఆయన ను సిలువ వేసిరి. సిలువ వేబడిన క్రీస్తు కు ఏడు గాయములయినవి ఆయన సిలువ మరణము ఏడు గంటలు పట్టినవి: ఆరు గంటలు సిలువలో ఉండగా, ఒకగంట ఆయనను క్రిందకు దింపుటకు పట్టినది. సిలువలో యేసు ఏడు మారులు మాట్లాడగా, అవి యేసు సిలువలో వ్రేలాడుతూ చేసిన గొప్ప వాక్యములుగా ప్రసిద్ధి చెందినవి.

ఈ ఏడు అనేది అనకొనని విధముగా జరిగినవి కాదు. ' శెబ' అనె హెబ్రీ పదము ఒకటి ' ఏడు అని లేక 'నిబంధన' అని తర్జుమ చేయబడెను. ( ఆది 21 : 27 - 31) దేవుడు మన పాపముల నుండి రక్షించెదనని నిబంధన చేసేను, మరియు మనము ఆ

యన రక్షణను అంగీకరిస్తే ఆయన ప్రజల మగుదుము. సిలువ లో క్రీస్తు మన రక్షణ కొరకై రక్తమును చిందించెనుఅనేకుల పాప పరిహారము కొరకు చిందించబడుచ ున్న ' నిబంధన రక్తము' నేనే (మత్తయి 26 : 28) మనము ఎప్పుడు ఈ రక్తము ను త్రాగినా అప్పడే యేసు మన రక్షకుడని ఒప్పకొంటుసన్నాము.

పైన చెప్పబడిన ఏడు నిబందన వాగ్ధానముపై దేవుని సంతకము - దేవుడు మనల ను రక్షించుటకు చేసిన నిబంధనను పూర్తిచేయువాడు యేసని తెలియ చేయుటకే

# 16 యేసు/కయఫ

యేసు మరియు కయఫ కలుసుకోవడము ఆత్మీయ ప్రపంచము ఎన్నడూ చూడని అద్భుతమైన సమావేశ సమయము. దేవుని కుమారుడైన క్రీస్తు, మత పెద్ద అయిన కయఫను ఎదుర్కోవడము. దేవుని మతము ఒక వేయ్యి సంవత్సరములుగా ఉన్నా ఇప్పుడు విత్తనమంత చిన్నదిగా మారిపోయినది. అది మర్యాద పూర్వకమైన మరియు ఆచారములనే గంతల చేత మొద్దుబారిపోయినది. క్రీస్తు దానిని సూన్యమైనదిగా మరియు దేవుడి విడిపోయిన దేవాలయముగా నిందించాడు ( మత్తయి 23 : 38) యాజకులు ప్రజలను పోషించుటకు బదులు చీల్చివేస్తునన్నారు. కయఫ యేసు వెాపిన నిందలతో కోపగించి తన శరీరములో ముల్లువంటి ఈయన నుండి తప్పించుకోవాలంటే యేసు చావాలి అని అనుకున్నాడు.

అయితే వారి ముందు ఒక ముఖ్య సమస్య ఉనన్నది, యూదులకు ఎవ్వరినీ సిలువవేసే అధికారము లేదు. ఆ అధికారము వారిని పాలిస్తున్న రోమీయులకు మాత్రమే ఉన్నది. అయితే రోమా గవర్నయిన పొంతి ఫిలాతు ముందు నిలబడగల అభియోగవు మోపుట వారి ముందు ఉన్న సమస్య అయితే దానికి అవసరమైన ఏ శిక్షా వారికి దొరక లేదు. క్రీస్తుకు వ్యతిరేక మయిన ఈ అభియోగము ఇక నిలువదు అనట్లు కనిపించింది. ఇక్క యేసు వారిని తీర్పుతీర్చేవాడుగా నిలువ బడ్డాడు.అట్టి సమయములో ప్రధాయాజకుడు తన ఓర్పును కోల్పోయి గట్టిగా : ' నీవు దేవుని కుమారుడివా? మాతో చెప్పు' అని అన్నాడు. దానికి జవాబుగా యేసు నేను భవిస్యత్తులో వారిని తీరప్ప తీర్చుటకు వచ్చెదనని మరియు చెడుగునంతటినీ మంచిగా మార్చెదనని చెప్పెను.

యేసును ప్రేమించి, సేవచేసేవారు కొద్దివారైనా వారితో ఉండుటకు భయపడవదద్దు. నీవు తప్పు అని చెప్పే సమూహాములకు నీవు జడియవద్దు. నీవు యేసుతో నిలబడితే, మరియు యేసు నీతో నిలబడితే, ' బల్లలు త్రిప్పివేయబడు సమయము వచ్చునని మరియు మొదటివారు కడపటివారు మరియు కడపటివారు మొదటి వారు అగుదురని' చెప్పగలవు.

ఇంకా చాలా తక్కువ సమయములోనే కయఫ మరియు అతని అనుచరుల పాదముల క్రింద ఉన్న భూమి వణకుచు సామాధులు తెరువబడి మృతులు సజీవెలుగా బయటకు వచ్చుట జరగనైయున్నది ( మత్తయి 27 : 50 - 53) దేవుని సన్నిధికి వార్గమిచ్చుటకై సూర్యుడు తన వెలుగును దాచుకున్నాడు మరియు దేవాలయ తెర

ంండుగా చినిగినది. ఇవన్నీ కూడా యేసు ప్రపంచమును తీర్పు తీర్చుటకు న్యాయా ధిపతిగా రానైయున్నారని తెలియజేస్తున్నవి. ఆరోజు సమాదులు మరలా తెరువబడును ( యోహాను 5 : 28-29) ఆరోజున మేక బోచ్చుతో చేయబడిన గోనెసంచివలె సూర్యుడు నల్లగా మారిపోవును ( ప్రక. 6 : 12),మరియు దేవుని తన్నుతానుగా అందరికీ బయలు పర్చుకొను (ప్రకట 6 : 16 -17).

యేసు న్యాయాదిపతిగా రానైయున్నారు. ఆయన ఒక్కొ కరినీ, మతాలను, సంస్థలను సోసైటిలను, దేశాలను మరియు ప్రపంచమంతటినీ తీర్పు తీర్చుటకు రానైయున్నారు. ఆ శిక్షానుండి తప్పించుకొనుటకు ఒకే ఒక్క మార్గము అదేమంటే సిలువలో మనకొరకు మరనించిన యేసుకు మన పాపములను అప్పగించుకొనుట వల్లనే. ఆలాగు చేసిన వారు ఎంతో ఉత్సామముతో ఆయన రాకడకు ఎదురు చూచెదరు ( 2 తిమో. 4 : 8);

(1 యోహాను 2 : 28) అలాగున చేయని వారు ఆయన రెండవ రాకడనుబట్టి భయముతో జీవించెదరు ( ప్రక 1 : 7, 6 : 12 -17). వారి వారి పాపములచేత నశించిపోదురు.

కయఫ సంగము కాపాడబడాలంటే క్రీస్తు చనిపోవాలి అని నిర్ణయించుకున్నాడు. కాని క్రీస్తు సంగమును రక్షించుటకు వచ్చెను. వీరిద్దరిలో ఎవరి పక్షమున మనము ఆ రోజున నిలువబడ్డాము? కయఫ వైపు నిలువబడి సంఘమును దాని చెడుగును మరియు ఆచారముల బోదలను సమర్ధించే వైపా నిలువబడి సంఘమును దాని చెడుగును మరియు ఆచారములుల బోదలను సమర్దించే వైవా? లేక క్రీస్తు మరియు దేవుని వాక్యము వైపా? మనము ఎప్పడూ క్రీస్తొ లేక సంగమా,ప్రసిద్ది చెందినదా లేక సత్యమైనదా,చెడ్డదా లేక మంచిదా అనే వాటి మద్య ఎన్నిక చేసుకోవాలి.డా॥ ఆర్థర్ బెయిట్జ్ చెబుతూ: ‘ ఒక సమాజమును రక్షించుటకు క్రీస్తును సిలువ వేయవలసిన అవసరములేదు. క్రీస్తు నివసించకపోతే ఆ సమాజము చనిపోయినట్లే !

మనము యేసుతో ఏమి చేస్తున్నాము అనే దానిపై మన గమ్యము ఆధారపడి యున్నది. క్రీస్తుగా పిలువబడే యేసుతో మనము ఏమి చేస్తున్నాము? ప్రతి సమయము ఎవరిని మనము ఎన్నుకుంటున్నాము. యేసునా, కయిఫనా; మనము నరకమునా లేక పరలోకమును ఎన్ను కుంటున్నామా.ఎప్పడైనా క్రీస్తు మన ముందుకు సత్యాలను మరియు మాటలను తీసుకొని వస్తే మనము మన గమ్యమును ఎన్నుకుంటుంన్నట్లే.

యూదా కయఫతో ఉండుటను ఎన్నుకున్నాడు, కాని యేసును తృణీకరించుట తప్ప నిర్ణయమని చివరికి తెలుసుకున్నాడు.ఆయన యేసును అప్పగించుట ద్వారా వచ్చిన సొమ్మును ప్రదాన యాజకులకు పెద్దలకునూ తిరిగి ఇచ్చివేసి నిరపరాధి రక్తము ను అప్పగించితినని ఒప్పకున్నాడు ( మత్తయి 27 : 3-5).

సంగములో నేడు ఇలాంటి యూదులు ఎంతోమంది ఉన్నారు, మత వ్యవస్థలనుండి సొమ్మును అందుకుంటూ యేసును మరియు సువార్తను అమ్మివేస్తున్నారు. విశ్వాసము వైపున మరియు మీ అవసరతలను తీర్చెదని ప్రమాణము చేసిన యేసు వైపు నిలువ బడకుండా ( మత్తయి 6 : 25 - 34) ఈ లోకములో వారికి ఆర్థిక సురక్షితను కలిగించు వారివైపు నిలువ బడుతున్నారు. నిర్ణయము మనదే : యేసునందు విశ్వాసమా, లేక చేతిలో వెండా.

తమను సంరక్షించు యేసుపై విశ్వాసమును కాక చేతలో వెండిని ఎన్ను కున్నవారు ఒక రోజున అవిశ్వాసముతోను మరియు దూరదృష్టి లేని యూదావలె చేసినందుకు పశ్చాత్తాపపడి తమ తప్పును ఒప్పుకున్నా అప్పటికీ జరగవలసిన ఆలస్యము జరిగిపోతుంది. వారి పాపము కాదు వారిని నాశనముచేసేది కాని యేసువైపు నిలబడలేక పోవుట పాపము దానివైపు చూసినంత కాలము అందముగా కనబడుతుంది, కాని ఒక్కక్షణం మనము పాపముచేస్తే వెంటనే దాని మహిమ విడిచి పోతుంది. మనము పాపము చేయక ముందు పాపము చిన్నదిగాను బహుమానము పెద్దది గాను కనబడుతుంది కాని దాని తరువాత అవి తమ స్థానాలు మార్చుకుంటాయి బహుమానము ఇప్పుడు చిన్నది గాను మరియు పాపము పెద్ద కొండలా పెరిగి పోతుంది. అపవాది కాళీ వాగ్ధానాలతో ప్రలోభపెడుతుంది, కాని తరువాత మన అపరాధ బరువు మనలను నాశనము చేయగలిగినంతగా అయిపోతుంది. పాపమెప్పడు అది వాగ్ధానము చేసినది కలిగి యుండుదు కాని దాని కాటు కృరమైన ముల్లు కలిగి యుంటుంది.

యూదా మాటలకు యాజకులిచ్చిన జవాబును పరిశీలించండి; ‘ దానితో మాకేమి పని ’ ? వారు అవమానించుచు ‘ అది నీ విధి’ ( మత్తయి 27 : 4) అని అన్నారు. తన సహోదరుని చంపిన కయ్యీను వలె వారు తమ సహోదరుని కాపరి ధర్మమును తమపై వేసుకొనుటకు అంగీకరించలేదు. మనము మన సహోదరుల యెడల చూపే ప్రవర్తన ద్వారానే మనము క్రీస్తు వారమూ లేక సాతాను వారమా అని చెప్పవచ్చు మనము మనకొరకే ఆలోచించుకొనుచు అవసరతలో ఉన్న సహోదరీలను పట్టించుకోక పోతే మనము సాతాను సంబందులమే.

మనగురించి నిజముగా ఆలోచించేవారు ఒకరున్నారు. ఆయన‘ ప్రయాసపడి భారము మోసికొను చున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును’ అని ఆయన పిలుచుచున్నారు. ( మత్త 11 : 28).

# 17 యేసు - పిలాతు

యేసు మత పెద్దలచేత తీర్పు పొందునట్లుగా చూసాము. ఇప్పడు ఆయన రాజ్యాధి కారులచేత తీర్పు తీర్చు  బడుటను చూద్దాము.

ఇశ్రాయేలు ముఖ్య నాయకుల యేసుకు త్వరపడుచూ పాలాస్తీనాపై రోమా గవర్నర యిన పొంతి ఫిలాతు వద్దకు తీసుకొని వచ్చారు. ఫిలాతు తన గృహమునుండి సమ ంద్ర తీరమున గల పట్టణ మైన మర్తిమ సీజరియకు వచ్చెను.  ఆయన  ఎక్కవగా యె రూషలేముకు రాడు ఎందుకనగా దానిని అతడు అంత ఇష్టపడడు ఉత్సామపరిచే అందం కనిపంచే ప్రదేశమును ఆయన ఎక్కవగా ఇష్టపడతాడు. అయితే ఆయన వ ఛ్చినప్పడు హేరోదు కోటలు నివసిస్తాడు  అక్కడి కే క్రీస్తును వారు తీసుకొని వచ్చిరి.

యూదులు పండుగలకు ముందు అన్యుల ఇంటిలోనికి వెల్లరు ఒక వేళ అపవిత్రుల గుదురనే బయముతో , ఒక వేళ వారు అపవిత్రులైనట్లుయితే అది వారిని పస్కా ఆచ రించకుండా అడ్డుకొనును గనుక యేసుతో పాటుగా వారు అనేక ఉధ్యానవనము లు గల అంధమైన మార్గముగల అందమైన చెట్లతో చుట్టూ నింపబడిన చిన్నచిన్న క ాలనులు గల ప్రదేశము చేరెను. ఆవరణమును దాటిన తరువాత అక్కడి సైనికులో ఒకరికి తాము ఫిలాతును చూడవలెనని మరియు బంది  అయిన  యేసును ఆయ నను అప్పగింపవలెనని  సైగచేసిరి. కాని వారు ప్రశ్నించబలేదు.

ఈ యూదా పెద్దలకు యేసును అన్యులకు అప్పగించుట ద్వారా మెస్సియాను నిరాక రించి అన్యులకు ఆయనను ఇచ్చి వేస్తునట్లు గ్రహించుకోలేక పోయారు.

ఫిలాతు ఉదయమే ఆరుగంటలకు పడకనుండి లేవవలసి వచ్చింది కనుక ఎంతో చిరాకు పడ్డాడు. ఎందుకనగా పిలాతుకు యూదులకు కలుసుకోవడము  ఆయన పనులో  ఇష్టము  లేని పని. ఆయన యూదులను అసహ్యించు కుంటున్నాడు. యూ దులు ఆయనను అసహించు కుంటున్నారు.

ఫిలాతు వచ్చిన యూదుల సమూహమును కలుసుకోవడానికి బయటకు వచ్చి యే సును చూచి, ' ఈ మనుష్యుడు చేసిన నేరమేమి'? అని అడిగెను.

వారు అతని ప్రశ్న జవాబిచ్చుటను తప్పించు కొనుటకు ' అతడు నేరము చేయని యె డల అతనిని మీకు అప్పగించక యుందుము' అన్నారు.

ఫిలాతు వారి ఆలోచనలపై ఉన్న అనుమానము తో మీరే అతనిని తీసుకొని వెళ్లి మీ ధంశాస్త్ర ప్రకారముగా తీర్పు తీర్చుడి' అని చెప్పాడు.

' కాని ఒకనికి మరణశిక్ష వేయుటకు మాకు అధికారము లేదు' అని వారు జవాబిచ్చారు.

యూదులు రాళ్లతో కొట్టి చంపుట అనే శిక్షనే అమలు చేయగలరు, కాని యేసు తాను సిలువ మరణము పొందబోవుచున్నాడని ప్రవచించాడు (లూకా 24 : 6-8) అది ఆయన మన పాపములకు ప్రాయశ్చితముగా చెల్లించవలసిన క్రయధనమైన ఆత్మను అప్పగించుటకు వీలుకల్పించు శిక్షావిధి.

ఫిలాతు ఆ ఖైదీని తీసుకొని రండని తన సైనికులకు ఆజ్ఞాపించెను. యేసు అతని వ ద్దందు నిలువబడగా ' నీవు యూదులు రాజువా'? ( యోహా 18 : 33) అని అడిగాడు.

యేసు ఆ అభియోగములకు ఒప్పుకుంటునట్లున్నారు కాని ఆ యన అపరాధిని అన్నట్లుగానే యుంటూ. ఇదా సాధ్యము? ఎందుకనగా ఆయన రాజ్యము ఈ లోక సంబంధము కానిది. నా రాజ్యము ఇహసంబందమైన దైతే నా సేవకులు పోరాడుదురు. క్రీస్తు రాజ్యము ప్రజల హృదయములో ఉండు రాజ్యము, ఈ రోజుములో ఒక్క రోజునకు భూమి మీద ఉన్న అన్ని దేశముల వారు చేర్చుబడుదురు. అవును యేసు రాజుల రాజు మరియు ప్రభువుల ప్రభువు.

ప్రధాన యాజకులు అసూయ చేతనే యేసును అప్పగించారు కాని ఆయన చేసిన అపరాధముల చేత కాదు అని ఫిలాతు వెంటనే గ్రహించాడు. ( మార్కు 15 : 10) మరలా మరలా యేసును విడిచి పెట్టి వేయాలని పిలాతు తలంచాడు. ఆయన అలాగం చేయ గోరి నట్లు గా లూకా 23 : 20 చెబుతున్నది. యోహాను 19 : 12 ఆయనను విడుదల చేయ యత్నించెను అని ఉన్నది. అ.పో 3 : 13 లో ఆయనను విడుదల చేయ నిశ్చయించు కొనెను అని యున్నది.

పిలాతు యూదులతో యేసును మీరే తీర్పు తీర్చుడి అని చెప్పాడు. ఆయన ప్రయత్నాలు ఫలించక పోవడంతో ఆయన యేసును హేరోదు యొద్దకు పంపాడు. కాని హేరోదు ఆయను తిరిగి పంపివేయగా పిలాతు యూదులకు క్రీస్తునకు బదులుగా బంధిపోటు బరబ్బాను విడుదల చేయనా అన్నాడు కానీ అదికూడా విఫలమయినది.

పిలాతుకు యేసును విడిచిపెట్టగల అధికారము కలదు కాని దాని పర్యవసానమును భరియుటకు అతడు సిద్ధముగా లేడు యూదులు ముందుగానే ఆయనను హెచ్చరించారు ఒక వేళ యేసును సిలువ వేయ నప్పగ్చికుంటే రోమునకు ఫిర్యాదు చేస్తామన్నారు. పిలాతు పై ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందించబడ్డాయి ఇప్పడు ఇదికూడా చేరితే గవర్నరుగా ఉండకుండా అతడు తొలగించ బడును. కనుక తనా లేక

యేసా అన్న పరిస్థితి ఎదురైనది. ఇద్దరిలో ఎవరో ఒకరు క్రిందికి వెళ్లాలి కనుక పిలాతు తను కాకుడదు అని అనుకున్నాడు. అందు

కనే యేసును సిలువ వేయమని ఆజ్ఞాపించెను.

## 18 యేసా లేక బరబ్బానా

యేసు ఎదుర్కోన్న విచారణలన్నియూ అన్యాయమైనవే ప్రతి న్యాయాధికారయే ప్రత్యర్థి మరియు యేసు పక్షముగా మాట్లాడు ఒక్క సాక్షియూ అనుమతించబడలేదు. క్రీస్తును సిలువ వేయనిర్ణయము తీసుకున్న విచారణ సమయము రాత్రి సమయము అధి అన్యాయ విధానము సాధారణముగా పిలాతు న్యాయాధి పతిగా ఉన్న సంధర్భములో విచారించబడు వ్యక్తి నిందించు వ్యక్తిని ముఖ ముఖగా కలుసు కొనును అయితే యేసు విషయములో అలాగున జరుగలేదు.

పిలాతు మంచముపై నుండి ఇంత ఉదయమునే యూదా యాజకులు తన ఇంటికి ఎందుకు వచ్చారో చూచుటకు రాగా అతని భార్యకు కలత పరిచే కల వచ్చినది. ఆమె అది వ్రాసి వార్తహరునితో పిలాతు వద్దకు పంపించినది. ఆ వ్రాత అతనికి అందించబడేటప్పటికి పిలాతు న్యాయ పీఠముపై కూర్చున్నాడు. ఆయన దానిని తెరచి చదవగా ' నీవు ఆ నీతి మంతుని జోలికి పోవద్దు; ఈ ప్రొద్దు ఆయనను నేను కలలో మిక్కిలి బాధపడితినని' వ్రాసి పంపెను.

పిలాతు యేసుని 'నిన్ను విడుదల చేయుటకునూ మరియూ సిలువ వేయుటకునూ నాకు అధికారము కలదని నీకు తెలియదా. అని అడిగెను.అందుకు యేసు ' పై నుండి నీకు ఇయ్యబడి యుంటేనే తప్ప నా మీద నీకు ఏ అధికారమును ఉండదు' అని జవాబిచ్చును. ( యోహాను 19 : 11)

యేసు జవాబు మన యొక్క ఏ సమస్యలోనైనా సమాధాన మిచ్చు విలువైన ముత్యము వంటిది. దేవుని యేసును చూచి నట్లుగానే మనలనూ చూచును. మన తల నుండి రాలు ప్రతీ వెంటుక ఆయనకు తెలిసి యున్నది (మత్తయి 10 : 29-31) ఆయన అనుమతించనిదే ఏదియూ జరుగదు. మనము అనుభవించే ప్రతి సమస్యతో, పరీక్షతో మరియు చిరాకుతో ' పైనుండి నీకు ఇయ్యబడితేనే కాని నీకు నాపై ఏ అధికారమునూలేదు'అని చెప్పి వలెను.

పిలాతు అయిష్టముతోనే చివరి ప్రయత్నము చేయు చున్నాడు. ముగ్గురు బందిపోటులు నరహత్య చేసినందుకు గాను సిలువ మరణము పొందుటకు సిద్ధముగా ఉన్నారు (మార్కు 15 : 7,లూకా 23 : 19) వారినాయకుడు బరబ్బా, అతని పేరునకు అర్థము తన తండ్రి కుమారుడు' యూదుల పండుగలో వారు కోరుకున్న ఒకరిని విడు

దల చేయుట రోమియులకు అలవాటు . పిలాతు దగ్గర ఎన్ను కొనుటకు నలుగురు ఖైదీలు ఉన్నారు. యేసును సిలువ వేయుటకు నాయకులు కోరుతన్నారని ఆయనక ు తెలుసు అయినా ఎక్కువ మంది ప్రజలు యేసును కోరుకొనేట్టు చేయవలెనని అత డు ఆశించాడు.

“ ప్రధానయాజకులు అసూయచేత యేసును అప్పగించిరని పిలాతు తెలిసికొని - నేను యూదుల రాజును మీకు విడుదల చేయ గోరుచున్నారా? జనులు అడుగుకొ నునట్లు ప్రధానయాజకులు వారిని ప్రేరేపించిరి’.

“ అలాగైతే యూదుల రాజని మీరు చెప్పువాని నేనేమి చేయుదునని” పిలాతు వీరి న డిగెను.

“వానిని సిలువ వేయుము ” అనికేకలు వేసిరి .

“ ఎందుకు; అతడే చెడు కార్యము చేసెనని” పిలాతు అడిగెను.

“వానిని సిలువ వేయుమని ” మరి ఎక్కవగా కేకలు వేసిరి.

“ పిలాతు జనసమూహమును సంతోష పెట్టుటకు మనస్సు గలవాడై వారికి బరబ్బ ను విడుదల చేసి యేసును కొరడాలతో కొట్టించి సిలువ వేయ నప్పగించెను” (మా ర్కు15: 9-15).

అక్కడ తీసుకోబడిన నిర్ణయాలు సత్యమును బట్టి మరియు నీతిని బట్టి తీసుకొనబ డలేదు కాని మనుష్యుల ఒత్తిడిని బట్టి ప్రజలు ప్రధాన యాజకుల ఒత్తిడికి తలోగ్గారు , పిలాతు ప్రజల ఒత్తిడికి తలొగ్గలేదు.

మనము సమస్యల వలయములోనికి నెట్టబడినప్పుడు ఏసునకు కాక మానవ అధి కారములకు తలొగ్గుతుంటాము. మనము మనలను రక్షించు కొనుటకు ఏదైన తప ్ప చేయుటకు ఒత్తిడికి చేయబడునప్పుడు మన నిజ నైజము బయట పడుతుంది. అ ట్టి సమయములో మనము తీసుకునే నిర్ణయమే మనము నిజముగా ఎవ్వరమూ తె లియచేస్తుంది.

‘ఈయనను కాదు బరబ్బాను’! అనుకేక వేయుట లోనే మన మానవ నైజము మరి యు దిగజారిన స్థితి అంతము తేట తెల్లము చేయబడును కనుక దానిని ఒకసారి ఆలోచించండి. అది మన హృదయమును గూర్చి ఎమి చెబుతుందో ఆలోచించండి. అది మన హృదయమును గూర్చి ఎమి చెబుతుందో ఆలోచించండి. మనము తీస ుకునే ప్రతి నిర్ణయములోను. మనము మాటల్లాడుటకు ఎంచుకునే మాటలే మనము అపవాది కోసమూ లేక దేవుని కొరకు నిలువబడుచున్నామో తెలియ చేస్తాయి. మ న పనులలో మన చేయాలని తలంచే వాటిలో మనము బరబ్బానా లేక క్రీస్తును ఎ న్నుకుంటున్నమా . ఇక్కడ మధ్యస్థమైనది కాని లేక గోడపై నిలువ బడినట్టి స్థితికాని యుండదు. ‘ నాతో లేనివాడు నావాడు కాడు’ అని యేసు చెప్పెను.

తాను ఉన్న చెరసాల తలుపు గడియ తీయబడినప్పుడు కర్రామని శబ్ధంచేస్తూ తెరు వబడినప్పుడు తనను చంపేవారు వస్తున్నారని బరబ్బా అనుకొని యుండవచు ్చ కాని చంపేవాడు కాదు, ఒక వ్యక్తి చిరునవ్వుతో నిలుబడి ' నీకు విడుదల వచ్చింది' అని అంటే వెంటనే అతనిలో బరబ్బా ' నాతో పరాచకలు ఆడవద్దు అలా ఎలా జర ంగును' అని అడిగి యుండవచ్చు అప్పడతడు 'నజరేయుడైన యేసు నీకు బదులుగా సిలువ వేయబడు చున్నాడు నీవు బయటకు వెళిపోవచ్చు నీవు స్వతంత్రుడవు! అనా ్నడు

ఇక్కడ సువార్త లోని ముఖ్య విషయము దాగున్నది. నీవు మరియు బరబ్బాలము - మన భూలోక తండ్రికి కుమారులము మనము మన పరలోకపు తండ్రికి విరోధము గా మారితిమి కనుక మరణ శిక్షకు అప్పగించబడితిమి.కాని ఒక పాపరహితుడు వ ంన స్థానమున తీసుకొని మనకు బదులు చనిపోవుచున్నారు. ఆయన శ్రమపడి , భాదనసుబవించి, ఆ మరనమును మనము స్వతంత్రులమగుటకొరకు బరించును. మనము నీతి అను మచ్చయు డాగునూ లేని వస్త్రములు ధరించు కొనుటకు క్రీస్తు వ ్ర స్తహీనుడుగా లోనికి వెళ్లెను మనము మహిమ కిరీటము ధరించుకోవలెనని క్రీస్తు ముళ్ల కిరీటము దరించుకొనెను. మన శరీరము మహిమను దరించు కొనులాగున ఆయన శరీరము మహిమను ధరించు కొనులాగున ఆయన శరీరము నలుగగొ ట్టబడి చీల్చబడినది.

ఒక వేళ నీవు విడిపించ బడ్డావు అనే విషయమును నమ్మియుండక పోతే ఏదేమైనా నేను చని పోతాను అని ఒత్తిడి చేస్తే అంతకు మించిన పిచ్చి తన మనమెక్కడైనా చ ూడగలమా? కాని ఆ పిచ్చితనమును ఇప్పడు మనము అన్ని చోట్ల చూడగలము. ల క్షల మంది ప్రజలు ప్రపంచమంతటా యేసు వారికి బదులుగా చనిపోయాడంటే న మ్మము లేదు. లక్షలాది మంది ఈ స్వాత్యమును తృణీకరించి, నిత్యము నిలుచు పర్యవ స్థానమైన మరణమును తమకు తాముగా కొనితెచ్చుకుంటున్నారు. వారు సువార్త ను నమ్మరు వారిని అంతగా ప్రేమించే దేవుని వారు నమ్మరు. ఒక వేళ బరబ్బా ' ఈ క్షమాపనను నేను మంచివాడుగా మారి మంచి పౌరుడుగా అనిపించు కున్నప్పడు తీసుకుంటానంటే వెంటనే ఆ చెరసాల అధికారులు ' వెర్రిగా ప్రవర్తించకు, నీవు సమ ాజానికి ఉపయోగపడే వ్యక్తివి కాకముందే నీవు బయటకు వెళ్ళిపోవాలి' అని అని యుంటారు.

నీవు క్రీస్తుతో సహవాసము కలిగి యుండటానికి ముందు మంచి వ్యక్తివి కావాలి అ ని చెప్పడము సరైన సువార్తకాదు సరైన సువార్త ఏమంటే క్రీస్తును విశ్వాసముతో నీ జీవితము లోనికి ఆహ్వానించుకుంటే అది నీవు మంచి వ్యక్తి మారడానికి ప్రోతా ్సహాన్ని మరియు బలమును ఇస్తుంది.

సైనికులు యేసును బందించి సిలువ వేసే ప్రాంతమునకు నడిపించు చుండగా ' వారు కురేనియుడై సీయోను ఒకని పట్టుకొని, యేసు వెంట సిలువను మోయుట

కు అతని మీద దానిన పెట్టిరి' (లూకా 23 : 26)దీనిలోను దేవుని హస్తమున్నది. సీమోను ఉత్తర ఆఫ్రికాకు చెందిన అన్యుడు, యేసు సిలువ మోయు ఆయనను వెంబడించిన మొదటి వ్యక్తి. అతనికుమారులు, అలక్షాండరు మరియు రూఫసు యేసు వెంబడించి మొదటి సంవత్సరముల సంగములో గొప్ప పేరు పొందినారు ( మార్కు 15 : 21, రోమా 16 : 13) యేసు కేవలము యూదుల కొరకు మాత్రమే కాక 'సర్వలోక' పాపముల కొరకు చనిపోయెను . ( 1 యోహా2: 2).

## 19 సిలువలో యేసు

బరబ్బాతో పట్టుబడిన ఇద్దరు బందిపోటు దొంగలు యేసుతో పాటు కలువరికి నడి పించబడ్డారు వారు కపాలమును చోటికి వచ్చిన తరువాత వారిని యేసునకు కు డి వైపున ఒకరిని మరియు ఎడమ వైపున ఒకరిని సిలువ వేసిరి.యేసు తనను సిల ువ వేసిన వారి కొరకు ప్రార్థించెను. తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు కను క వీరిని క్షమించుము '

(లూకా 23 : 32 - 34).

యేసు ద్వారానే మనము అతి పరిశుద్ధ స్థలములోనికి వెల్లగలుగు చున్నాము హెబ్రీ 4 : 16) కలువరి సిలువ దేవుని సత్యము యొక్క సాక్షాత్కారము. ఇది మనము ఆరా ధించే దేవుని నిజస్వరూపమయిన దేవుని నీతిమంతుడు మరియు పరిశుద్ధుడు వ ాత్రమే కాక మనకొరకు సంపూర్ణముగా బలిగా అర్పించబడుటకు సిద్దపడెను. అని రుజువు చేయుచున్నది. మరి యే దేవుడునూ తన ప్రజల కొరకు బలిగా అర్పించ బ డలేదు. దానికి బదులుగా ఆ దేవుడు తమ ప్రజలనుండి బలులను కోరుకొను చు న్నారు. మన దేవుడు తీర్పునుండి మనలను పూర్తిగా విడిపించుటకు తనుకు తాను గా బలిగా అర్పించబడ్డాడు.

దేవుని గొర్రెపిల్ల సర్వలోక పాపము కొరకై వధించ బడిప నిజమైన బలిపీఠము సి లువ. ధర్మశాస్త్రము యొక్క శిక్ష విధి నుండి నీవు విడుదల పొందుకే ఆయన రక్తము చిందించ బడినది ( యోహాను 3 :18, రోమా 8 :1).

సిలువే దేవుడు పాపముపై శిక్షను విదించిన స్థలము అది అంధికారము, ఉరుములు , భూకంపము, సమాదులు తెరువబడి నీతిమంతులు తిరిగి లేచుట అను వాటిలో వ్యక్తము చేయబడినది (మత్తయి 27 : 50 - 53) యేసు సిలువ ఎలాగైతే ఆయనత ో సిలువ వేయబడిన వారిని రక్షింపబడిన మరియు నశించిన వారిగా విభజించిన దో. అలాగే అది సర్వలోకమునుకూడా రక్షింపబడిన మరియు నశించు వారుగా విబజిస్తుంది .ఒక రోజున మనమందరము యేసును అంగీకరించిన మరియు ని రాకరించిన రీతిని బట్టి వారిరువురిలో ఒకరి వెనుక బారులు తీరి నిల్చుందుము. వారిరువురి వలె మనము మరణమునకు అర్హులము ఉన్న ఒకే వ్యత్యాసము మనలో కొందరు పశ్చాత్తాపము పొందెదరు.

కల్వరిలో ప్రేమ మరియు ద్వేషము కలుస్తున్నవి. సృష్టికర్త తన సృష్టికొరకు తనకు త
ానుగా బలియగుటకు నిశ్చయించుకున్నాడు. మరియు సృష్టి తన సృష్టికర్తను చంపు
టకు నిశ్చయించుకున్నారు. కాని యేసు తన చేతులలోనికి మరియు పాదములలో
నికి శీలలు

దించబడుతున్న ఆ క్షణములో తండ్రీ, వీరిని క్షమించుము...... అని ఆయన ప్రాదేయ
ం పడుచున్నాడు.

మనము ఆరోజున అక్కడ ఉండి యుంటే . ఆయన శరీరములోనికి చీలలను దించు
టకు సుత్తి ఎత్తిన వారమైయుండేవారము. మన పాపనైజమే యేసును సిలువ వేసి
నది. మన పాపములు క్షమించబడుటకే ఆయన చీలలు కొట్టబడ్డాడు.

కలువరి భౌతికముగా మరియు ఆత్మీయ నరకము ఇది ఒక్కటే మానవుడు సృజించి
నది, మరియు క్రీస్తు తన యందు విశ్వాసముంచి వారందరి కొరకు దాని అడుగున
కు వెళ్లి దానిని నాశనము చేసెను. ఒక వేళ యేసు మనకు బదులుగా నరకానికి వె
ళ్లాలి లేక పోతే మనమే అక్కడికి వెళ్లాలి. ఎన్నుకొనుటకు మరొక మార్గము లేదు.

క్రీస్తు సిలువలో ఉండుట వలనే దేవుడు మనపాపములు క్షమించగలిగాడు ఈ కలు
వరిలోనే నిజమైన మతమేదో మనకు అర్థమయినది. ఇది అత్యున్నతమైన ప్రేమను
గూర్చి, ఇది క్షమాపణను గూర్చి, ఇది నీతిని గూర్చి, ఇది అందకారములో నమ్మకము
ను గూర్చి మరియు ఇది మన దు:ఖముపై విజయము ద్వారా సంతోషమును అనుగ్ర
హించేది.

ఒకరు సిలువలో కొండ ప్రసంగము చేసి చూపబడినదని పది ఆజ్ఞలు తెలియ చేయ
ంబడినవని వ్రాసారు. అక్కడే ఆత్మ ఫలము పరిపూర్ణము పరిపక్వ రూపములో చూపి
ంచబడినది. సిలువలో పాపపు ముల్లును యేసు తీసివేశాడు. ఒక వేళ తేనే టీగ ఎ
వరినైనా కుడితే అత తన శరీరములో కొంత భాగము కోల్పోతుంది, మరలా తేనె ే
ఎకరించలేదు కనుక అది దానంతట అదే చని పోతుంది. అందుకే పౌలు వ్రాస్తూ '
ఓ మరణమా నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీముల్లెక్కడ? ( 1 కొరింథి 15 : 55)
యేసు మనకు బదులు మరణపు ముల్లును తీసుకొని మనకు నిత్యజీవమును అను ్ర
గమించెను.

సువార్తలలో వ్రాయబడిన దానిని బట్టి ఈ మూడు సిలువలు ఒక మార్గమునకు స
మీపముగా నిలుప బడినవి. ఆ మార్గములో వెళ్లిచున్న ప్రజలు యేసు వైపు చూచి త
లలూచినారు. తృణీకరించబడిన రాజును చూచి ఎగతాళి చేసిరి. అదే ఇప్పటికినీ అ
నేకులు తమ ప్రయాణములో సిలువ వేయబడిన యేసు దాటి వెళుతున్నప్పుడు ఆయ
ంనను ఎగతాళి చేసి అవమాన పర్చేదరు.

కొందరు అక్కడ ఆగి కారుచున్నరక్తము మరియు చమటపై మహిమ కప్పబడినట్లు
చూసారు . వారు కూడా ఆ శతాధిపతిలో ' ఈయన నిజముగా దేవుని కుమారుడే

' అని ఒప్పుకున్నారు . ఈ రోజున కూడా అలాగే అనేకులు హేళన చేస్తూండగా, క్రైస్త వ్యము మరియు క్రైస్తవులు అంత ప్రాముఖ్యలు లేనప్పుడు , ఎవరో ఒకరు ఈ ముసుగు గుండా దేవుని మహిమను చూచెదరు.

పస్కా పండుగ సమయములో మన ప్రభువు మరణించెను. పదిహేను వందల సంవత్సరాలకు ముందు, మొదటి నెల పద్నాల్గవ దినమున ప్రతికుటుంబము కొరకు మధ్యాహ్నము 3 గంటలకు గొర్రెపిల్ల బల జరిగినప్పుడు యూదా ప్రజల మెస్సియా మరణించునని ప్రవచింపబడినది. అదే నెల, అదే రోజున మరియు అదే సమయములో ' మన పస్కాగొర్రెపిల్ల అయిన క్రీస్తు మనకొరకు సిలువల బలియాయెను ( 1 కొరి 5 : 7) ఆ మొదటి పస్కా పండుగలో చంపబడిన గొర్రెపిల్ల ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించి కనాను మార్గము పై ఉంచినదో, అలాగే ఈ చివరి పస్కాపండుగలో యేసు మరణము మనలను సాతాను బంధకములనుండి విడిపించి పరలోక కానాను మార్గములో ఉంచినది.

క్రీస్తు మౌనముగా సిలువను అంగీకరించుట మనము మార్చలేని విషయాలను గొప్పగా మార్చబడుటకు ఆలాగు చేయలేని విషయాలను గొప్పగా మార్చబడుటకు ఆలాగు చేయ సమర్థుడైన దేవునిపై నమ్మిక యుంచాలి అని నేర్పించు చున్నది, మరియు ఆయన సరైన సమయములో ముళ్ల కిరీటమును మహిమ కిరీటముగా మార్చును.

మన ప్రభువు సిలువలో చీలలు కొట్టబడుటకు ముందు వివస్త్రుడుగా మార్చుబడ్డాడు. ఆయన పరలోకము మరియు భూమిచేత తృణీకరించబడిన వాడుగా గాలిలో వ్రేలాడదీయబడ్డాడు ఇది ఆయన కలిగియున్నది ఏదిలేదని మరియు ఆయనకు దీనిపై అధికారము లేదని తెలియ జేయుచున్నది. ఈ సర్వ సృష్టికి మూలమైనవాడు వస్త్రహీనుడుగా మనము సమస్తమునూ పొందుకొనుటకు ఆయన సమస్తమును విడిచిపెట్టిన దాని ఒక్క సారి ఆలోచించండి.

సిలువ వేయబడుట చనిపోవట కాదు - ఇది ఎంతో సేపు సాగదీయబడే, దు:ఖకరమైన మరణము. జీవితమంతా మనము చనిపోయేంతవరకూ సిలువ శిక్షా. దానిని ఎలా నడిపించాలో మనకు బదులుగా ఆ స్థానములో ఉన్న ఆయనను చూసి నేర్చుకోవాలి.

సిలువ రూపము దేవుని ప్రేమ యొక్క పొడుగు, వెడల్పు, లోతు మరియు ఎత్తును తెలియ జేస్తుంది అది మన ప్రభువు వచ్చిన పరలోకమును చూపిస్తుంది, కాని అది ఆయన విడిపించుటకు వచ్చిన భూమిలో నాటబనది. ఆయన చూపిన చేతులు అందరినీ, చివరికి ఆయనననూ సిలువ వేసినవారిని కూడా రమ్మని ఆహ్వానించే ఆహ్వాన పత్రము మనుష్యులు కోపముగల దేవుని తృణీకరించెదరు కాని వారికొరకే శ్రమపడుటకు సిద్ధపడిన వానిని ఎలా కాదనగలరు.

## 20 యేసు సిలువలో పలికిన ఏడు మాటలు

యేసు సిలువలో వ్రేలాడు చున్నప్పుడు ఏడు మాటలు పలికెను, ఈ ఏడు మాటలు క్రీస్తును వెంబడించువారు చేయవలసిన ఏడు ముఖ్యమై పనులను తెలియజేయుచున్నవి.

మరణ శయ్యపై పలికిన మాటలు ఎంతో ప్రశస్తమైనవి ఒక వేళ అవి దేవుని కుమారుని వైనయేసుక్రీస్తు చనిపోయెముందు పలికిన మాటలైతే అవింకెంత ప్రశస్తము. ఇవిగో అవి:

మొదటిది, తన శత్రువులను క్షమించె మాట : తండ్రీ వీరెమి చేయుచున్నారో వీరెరుగరు కనుక వీరిని క్షమిచుము' (లూకా 23 : 34).

రెండవది, తనతోపాటు మరణ శిక్ష అనుభవిస్తున్న మారుమనస్సు పొందిన వానికి రక్షణ నిచ్చే మాట నేడు నీవు నాతో పరదైసులో నుందువు' (లూకా 23 : 43) .

మూడవది, తన తల్లికి ఆధరణనిచ్చుమాట: ఇదిగో నీ కుమారుడు' తరువాత యోహానుతో యిదిగో నీతల్లి' ( యోహాను 19 : 26 - 27).

నాల్గవది, దేవునికి వేదనకలిగించు మాట : ' నాదేవా, నాదేవా, నన్నేల చేయి విడిచితివి? ( మత్తయి 27 : 46).

ఐదవది, చూచుచున్న వారికి శ్రమను చూపే మాట: ' నేను దప్పిగొను చున్నాను' ( యోహాను 19 : 28).

ఆరవది, తన ప్రజలకు విజయమునిచ్చుమాట : ' సామాప్తమైనది'(యోహాను 19 : 30) .

ఏడవది, తండ్రికి తిరిగి అప్పగించుకొను మాట : తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించు కొనుచున్నాను.! ( లూకా 23 : 46).

1. సిలువలో పలికిన యొదట మాట ప్రాముఖ్యమైనది. అది ' తండ్రి ' మన తండ్రి మన అవసరతలన్ని తీర్చే తండ్రి అని గ్రహింస్తే ఎంత కష్టమైన పనియయినా చేయుటకు పూనుకోవచ్చు ఒక మంచి విషయముకై దేనినైనా భరించ వచ్చు. పిల్లవాడు ఎంత చేదైన మందైనా తన తల్లి దండ్రుల చేతితో ఇస్తే తీసుకుంటాడు. క

—ాని ఒంటరిగా, ద్వేషించబడి ఉపయోగము లేకుండ శ్రమపడుట మనలను నిరు
త్సాహపర్చి ఆపని చేయకుండ ఆ పని చేయకుండ ఆపివేస్తుంది.

యేసు ఏడు మాటలు ఆయన దగ్గర నిల్చున్న స్నేహితులు మరియు శత్రువులను ఉదేశించి మాట్లాడిన మాటలు. పరిశుద్దా గ్రంథములోని మిగిలిన ఏడులలాగ—ానే ఇవికూడా మూడు లేక నాలుగు భాగములుగా విబజింపబడి, మొదటి బాగము పూర్తిగా ఇతరుల అవసరతల కొరకే కేటాయించబడ్డాయి. దీని తరువాత మూడుగంటలు ఆ ప్రాంతమంతటనూ చిమ్మ చీకటి పరుచుకోగా ఆ సమయవములో క్రీస్తు నివబ్ధముగా ఉండిపోయారు. ఈ సమయము చివరిలో యేసు బిగ్గరగా కేకవేసి, నాదేవా, నాదేవా నన్నేల చేయి విడిచితివి? (మత్తయి 27 : 46) అన్నారు. ఆతరువాత ఒక దాని తరువాత ఒకటిగా కొద్ది సమయములోనే మిగిలిన మూడు మాటలు పలికినారు.

రోమా సైనికులు మరియు ఆ దారిలో వెల్లుచుండినవారు సిలువ వేయబడుచున్న ఆ ముగ్గురి నుండి శాపముల వర్షము వస్తుందేమో అనుకున్నారు. రోమీయుడు మరియు తత్వజ్ఞాని అయిన సినేక ప్రకారము సిలువ వేబడేవారు తాము పుట్టిన దినమును, తమ తల్లులను, వారిని సిలువ వేసేవారిని శపించుచూ కొన్నిసార్లు తమక్రింద ఉన్న వారిపై ఉమ్మి ఊస్తూ ఉంటారన్నాడు. కొన్ని సందర్భాలలో సిలువ వేయబడేవారి తిట్టులు మరియు శాపనార్థాలు వినలేక వారి నాలుకలు కత్తిరిచేవారట. దానికి బదులు క్రీస్తు తనను సిలువ వేసినవారిని క్షమించుమని దేవుని వేడుకొనుచు ప్రార్థించారు.

మనము పాతవాటిపై క్షమాపన అనేక తలుపు వేయకుండా సుఖముగా జీవించలేము. మరి తమకు పాపక్షమాపణ అనుభవించకుండా సరిగా జీవించలేరు. ఎలాగైతే ముందు నీవు సొమ్మునుపొందుకోకుండ ఇతరులకు సొమ్మియ్యలేవో అలాగే ముందుగా నీవు క్షమాణను పొందుకోకుండా ఇతరులను క్షమించలేవు. నీవు క్షమించ బడకపోతే నీవు రక్షించబడలేదు. (మత్తయి 6 : 14,15) దేవుని రాజ్యములో ప్రవేశించుటకు క్షమాపణ ఒక వంతెన.

ప్రతీ బాంధవ్యములోనూ క్షమాపణ అవసరము. సరైన భార్యలు, సరైన భర్తలు లేక సరైన ఉద్యోగి కూడా ఎక్కడా ఉండరు. సరైన యజమానుడు మరియు సరైన ఉద్యోగి కూడా ఎక్కాడ ఉండరు. అలాగే ఎక్కడా మంచి స్నేహితులుగాని లక పొరుగు వారు కూడా ఉండరు. దీని కొరకే ఇతరులతో మన సంబందాలలో క్షమాపణ కచ్చితముగా కలిగియుండాలి. ఇది మనము శ్వాసతీసుకున్నంత సాధారణము

2. ఇప్పుడు మనము రక్షణ వాక్యమును ధ్యానించుదుము. పశ్చాత్తాపము పొందిన బందిపోటునకు నిత్యజీవమిచ్చుట ఆ సిలువలో యేసునకు సాధ్యమే - దేవుని యెదుట చెప్పడానికి ఏమాత్రమూ మంచిలేని ఆ వ్యక్తిని - దేవుడు మనలను అం

గీకరిస్తాడా అనే దిగులు ఎవరికైనా యున్నదా? అయితే పదకొండవ ఘడియ వరకు నీ పశ్చాత్తాపమును దాచుకోవద్దు ఎందుకంటే పదిన్నరకే నీవు చనిపోవచ్చు.

యేసును సిలువలో ఎంతో ప్రోత్సాహ మందించే సంగతేమంటే, అప్పటి వరకు శపించుచున్న బందిపోటు దొంగలో ఒకడు ఆశ్చర్యపడుతూ నిశబ్ధముగా యేసు యొక్క వ్యక్తిత్వమును పరిశీలించుట.యేసు సిలువ మరనమునకు స్పందించిన విదానమునకు పూర్తి బిన్నముగా ఉన్నది. అప్పుడతడు యేసును గూర్చి విన్న సంగతులను ఒక్కసారి జ్ఞాపకము చేసుకొని అవి సత్యము అని గ్రమించాడు. ఆ సమయములోనే తను జీవించిన విధానము తలంచుకొని తనకు తానే అసహించుకున్నాడు. ప్రజలను చంపక వారని స్వస్థపర్చిన యేసు వలె ఉండాలను శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవనికి భయపడవా? మనకైతే ఇది న్యాయమే మనము చేసిన వాటికి తగిన ఫలము పొందుచున్నామని ఈయన ఏ తప్పిదమును చేయలేదనెను (లూకా 23 : 40- 41).

ఈ సమయములో ఈ పశ్చాత్తాప పడిన వ్యక్తి అన్నాకన్నా కయఫకన్నా, సన్హెడ్రిసభవారికన్నా, పిలాతు మరియు హేరోతుకన్నా జ్ఞాని అని రుజువు చేసుకున్నాడు.ఆయన న్యాయస్థానములో యేసు పై తీర్పు తప్పు అని చెపాప్పడు. అప్పుడు ప్రభువు వైపు తిరిగి ‘ యేసు, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనుము అని ప్రార్ధించాడు.

ఈ పశ్చాత్తాపపడిన దొంగకు అతని తోటివానికి మద్య వ్యత్యాసము గమనించండి ఆయన ఈ లోకములో జీవితమును కోరుకోలేదు. ఆయన సిలువ నుండి క్రింద దింపబడవలెనని ఆశించలేదు. మొట్ట మొదటిగా తన జీవితంలో దేనికి ప్రధమస్థానమియ్యాలో గ్రహించుకున్నాడు.

యూదులు ఎందుకు యేసును చంపాలనుకున్నారు? ఎందుకంటే ఈ లోక రాజ్యము నిచ్చు మెస్సియాను వారు కోరుకున్నారు కనుక. ఏదేమైనా యేసు వారికి కేవలము దేవుడినే ఇచ్చాడు. మనము మన ఆశలతో వెర్రివానివలె ప్రవర్తిస్తున్నామా? మనము ఈ లోక విషయాలలో కొట్టుకొని పోయుంతగా వాటిని కోరుకుంటున్నాము మరియు దేవునిని బయటకు నెట్టివేస్తున్నాము.

పశ్చాత్తాప పడిన దొంగ మనందరకు రక్షణ పొందుకోనే మార్గము. ఆయన యేసునందు విశ్వాసముతో రక్షింప బడ్డాడు కాని క్రియల వలన కాదు. (ఎఫెస్సీ 2 : 8-9) ఎంత త్వరగా ప్రభువు జవాబిస్తున్నాడో గమనించండి: ‘ నేడు నీవు నాతోకూడా పరదైసులో నిశ్చయముగా నుందువు’ ఈ పశ్చాతాపపడిన వ్యక్తి యేసునందు విశ్వాసముంచిన అదేక్షణములో అతని పేరు క్రీస్తు రాజ్యవారసులు జాబితాలో వ్రాయబడనది క్రీస్తే అతని గమ్యమును తెలియ చేసాడు.

ఈ దొంగ ఎంతటి గొప్పవాడు కాని అంతకు మించిన గొప్ప వ్యక్తి అతని ప్రక్కనే ఉన్నాడు. క్రీస్తు అప్పటికి కొద్దినిముషముల ముందె తనను దూషించిన వారికి నిత్యజీవ మిచ్చాడు. ఇక్కడ కృపను ఎత్తైన, లోతైన, కచ్చితమైన మరియు గొప్పదైన రూపములో చూస్తున్నాము.అంటే మన పాత జీవితము ఎలాంటిదైనా, మనము బలహీనులమైన మరియు చెడ్డవారమైన నిరాశపడనవసరములేదు.మనకు రక్షకుడు ఉన్నారు. నీవు పెద్ద పాపివైతే నీకు అంతకు మించిన రక్షకుడు ఉన్నారు.

మరోక విషయాన్ని గమనించు, నీవు ఎలాంటి పరిక్షలు ఎదుర్కోంటున్నా యేసు ప్రభువు వాటిని మించిన శ్రమలను భరించారు. ఈ మార్పుచెందిన వ్యక్తి మొదటి మరణమునే పొందాడు కాని తనకు ప్రక్కగా సిలువ వేయబడిన యేసు రెండవ మరణమును పొందుకోనైయున్నారు - ఈ మరణము సమాధి దాటిన తరువాత ఏ భవిష్యత్తునూ కలిగియుండలేదు.

3. ప్రభువు సిలువలో పలికిన మూడు మాట తన తల్లిపై ఉన్న ప్రేమను చేపే మాట. ఆమె అక్కడ నిలువబడి ఆ సిలువ భారమును తానే అనుభవిస్తున్నట్లుగా చూస్తున్నది. ఆమె అతని జన్మ సమయములోనె ఖడ్గము నీ కడుపులోనికి దూసికొని పోబడును అన్న మాటను జ్ఞాపకము చేసుకొను చున్నది. ఆమె కుమారుడు తన తండ్రి పని మీద ఉన్నాడనన్న సంగతి అప్పడు ఆమె అర్థము చేసుకోలేదు. ఆయన యోహానుతో స్వంత కుమారుని వలె తన తల్లిని సంరక్షించుమని అడుగుచున్నాడు.

4. సిలువలోని నాల్గవ మాటలో - ' నాదేవా నాదేవా నన్నేల చేయివిడచితివి - క్రీస్తు మరణమునకు గల కారణము చూస్తున్నాము. కాలము మరియు నిత్యమును సంబందించిన వ్రాతలలో ఇట్టి దు: ఖముతో కూడిన మాటలను చూడలేవు. పాపము యొక్క శిక్ష మరణము కాదు దేవునితో వియోగము. జీవమునకు, నమ్మకమునకు సంతోషము మరియు శాంతికి అధిసంబూతుడు ఎవరైనా విడిచి పెట్టివేస్తే అతనిని జీవము, సంతోషము, నమ్మకము మరియు శాంతికోల్పోవును. దేవుడు లేకపోతె భవిష్యత్తులేదు కేవలము నిత్య నాశనమే.

లోకపాపమును మోయు క్రీస్తు ఈ వియోగమును అనుభవించాలి. దేవుడు పాపమను పూర్తిగా తుడిచివేయాలను కున్నాడు, అందుకే ఆ పాపమును తనపై వేసుకున్న క్రీస్తు దీనితో పాటుగా తుడిచివేయబడ్డాడు. క్రీస్తు మనపాపముల కొరకు బలిచేయబడుచున్నాడా లేక మనమే భరిస్తూన్నామా. రెండవ మార్గములేదు.

మనము అంగీకరించబడులాగున యేసు తృణీకరించబడ్డాడు. దేవుడు తనకు తానుగా దేవుని నుండి దూరముగా వెళ్లుట మనలను తనతో ఏకము చేసుకొనుటకు మనము దేవుని కుటుంబములో సభ్యులుగా చేయబడుటకు యేసు ఒం

టరి వాడుగా మార్చబడ్డాడు. మనము నిత్య, జీవము కలవారమగుటకు యేసు మరణమను అనుబవిస్తున్నాడు. అదే మన ప్రభువు మనకొరకు చేసిన బలియాగము. మనము సమస్తమూ సంపాదించుకోవుటకు ఆయన సమస్తమునూ వదిలివేస్తూన్నాడు.

5. తరువాత శ్రమతో నిండిన మాట వస్తుంది ' నేను దప్పిగొని యున్నాను' తన అసౌకర్యమును గూర్చి గాని తన భాదలను గూర్చిగాని నిందతోకూడిన యేసు పెదవులనుండి రాలేదు. తనపై దయతో నిండిన ఒక్క మాటకూడా ఆయన పలుకలేదు. ఆయన కేవలము సత్యముతో నిండిన ఒక్క మాట ను పలుకుచున్నారు. ' నేను దప్పిగొనుచున్నాను' ఆయన త్రాగిన ఆ చిరక మనపాపముల చిరకను చూపుచున్నది (మత్తయి 26 : 39) యేసు లేకనములన్ని నెరవేరునట్లు దానిని పుచ్చుకొనెను.

6. తరువాత యేసుసిలువలో పలికిన ఆరవ మాట ఆరవ ఘడియలో, వారపు ఆరవ రోజున వచ్చెను. ఆయన విజయోత్సాహముతో గట్టిగా ' సమాప్తమైనది' (యోహాను 19 : 30) అనెను.మూలభాషలోఇది ఒకే పదము కాని ఆ ఒక్క పదములో పుస్తకాలు సముదాయమును చూడగలము. ఆ ఒక్క మాట అప్పులు కలవానికి అప్పుపూర్తిగా తీర్చబడినట్లు అర్ధమగును. అదే మాట ఖైదిలో ఉన్నవానికి అతని శిక్ష పూర్తయినది అర్ధమగును. మనకు కూడా ఆలాగే : దేవుని యొద్ద మన అప్పు పూర్తిగా చెల్లించబడినది మరియు మరణ శిక్ష పూర్తి చేయబడినది.

యేసు ఈ మాటచెప్పిన క్షణములోనే దేవాలయపు తెరపై నుండి క్రింది వరకు రెండుగా చినిగెను; ఇది యేసు తన మరణము ద్వారా దేవునికినీ మనిషికినీ వద్య ఉండిన అడ్డుగోడ ను తీసివేసినాడని, ఇప్పుడు ధైర్యముగా మనము ప్రభువు సన్నిధికి వెళ్ల వచ్చునియు తెలియచేయుచున్నది (మత్తయి 27 : 51, హెబ్రి 10 : 19-22) మనము దేవుని సన్నిదిలో ప్రవేశించులాగున ఆయన బయటకు పంపబడెను

7. క్రీస్తు ఏడవమాట తన తండ్రి కొరకు: తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను (లూకా 23 : 46) ఎన్ని శ్రమలు వచ్చినా దేవునిపై విశ్వాసమును విడిచిపెట్టను ఇష్టపడని యోబువలె, యేసు కూడా తన శరీరమునకు అంతము తప్పదని తెలిసినా తండ్రికి తనను తాను అప్పగించుకుంటున్నాడు.

మన ప్రభువు ఈ చివరి మాట, ఆ కొండకు మరోవైపున అర్పించ బడుచున్న వేల కొలది పస్కా గొర్రెపిల్లల అరుపులతో కలిసి పోయినది. కాని మన విశ్వాసము గొర్రెల రక్తముపై కాదుగాని మనకొరకు బలిఅయిన క్రీస్తు అను మన పస్కా పశువు ' రక్తముపై (1 కొరింది 5 :7).

సిలువలో పలికిన ఏడు మాటలు మనకు సుపరిచయము, కాని సిలువ ఏడుమాటలు కలవు ఈ సిలువకు ఏడు మాటలు దారిన వెల్లుచున్న వారి వలన వచ్చినవి ( మత్తయి 27 : 39 - 40) ఎడవ వైపున బందిపోటు దొంగ వలన (లూకా 23 ం 39), కుడివైపున ఉన్న బందిపోటు దొంగవలన(లూకా 23 : 40-42) ప్రధాన యాజకులు, ధర్మశాస్త్రబోదకులు మరియు అధికారుల వలన (మత్తయి 27 : 41-43). సిలువ వద్ద నిలువబడినవారిచే (మార్కు 15 : 35); సైనికులచే ( లూకా 23 : 36 -37) మరియు శతాధిపతి (మార్కు 15 : 39).

ఈ మటలలోని రెంటివలన నూతన జీవవృక్షము ఇప్పటికే పండ్లు కాయుచున్నదని గ్రహించగలము. పశ్చాత్తాపపడిన బంది పోటు దొంగ, మరియు శతాధి పతి - వీరిద్దరూ రక్షింపబన వారి యొక్క రెండు ప్రక్కలను చూపిస్తున్నారు. కాని అనేకులకు సిలువ వెర్రితనము కనిపించింది, నేటికి అది అలాగే కనిపిస్తుంది.

ఒక గుర్తు తెలియని వ్యక్తి వ్రాస్తు ' యేసు పరిచర్య ప్రారంభముతో ఆకలిగొనెను, కాని ఆయన జీవాహారము. యేసు తన పరిచర్యను దహము కలిగియుండి ముగించెను, అయినా ఆయనే జీవజలము. యేసు అలసిపోయెను, అయిన ఆయనే మన ఆశ్రయము యేసు పన్ను చెల్లించెను, అయిన ఆయనే రాజు యేసు దయ్యములు పట్టాన వాడని నిందించబడ్డాడు, అయిన ఆయన మన కన్నీళు తుడుచును. యేసుముప్పై వెండి నాణెములకు అమ్మబడెను, అయిన ఆయనే లోకమును విడిపించెను. యేసు వద్దకు నీ యొద్దకు గొర్రెగా తేబడెను, అయిన ఆయన మంచి కాపరి యేసు మరణించెను, అయిన తన మరణము ద్వారా మరణమునకు గల బలమును నశింప జేసెను.

## 21 సిలువ చుట్టూ ఉన్న ముఖములు

యేసుతో సిలువ వేయబడిన ఇద్దరితో మనము ప్రారంబిద్దాము వారిద్దరూ అగంత కులు. వారి మద్యను సిలువ వేయబడిన యేసు ప్రాపమును తనపై వేసుకున్నారు కాని పాపము ఆయనలో లేదు, కుడి వైపున ఉనన్న వ్యక్తి లో పాపమున్నది కాని వై పున గల వ్యక్తి పాపమును తలలో మరియు పైన కలిగియున్నాడు. ఎందుకనగా అ తడు తన పాపమునకు క్షమాపణ అడుగలేదు కనుక అపరాధము అతనిపై నిలిచి యున్నది.

దీనిని ఈ రోజున మనము ఎలా అర్ధము చేసుకోవాలి? రక్షించబడిన వ్యక్తి తలంచు కోండి. ఆయన మన ప్రభువు యొక్క చివరి సమీప స్నేహితుడు. అతడు తప్పు చేశా డు అని ఒప్పుకోవడానికి ధైర్యము కలిగియున్నాడు. ఆయన ప్రధానయాజకులు మ రియు బోదకులు యేసును గూర్చి చెప్పినది తప్పు అని నిరూపించాడు: ' ఆయన లో ఏ దోషమును లేదు? ఈ మార్పు చెందిన పాపి మార్పు చెందిన పాపులందరినా చ రాపిస్తున్నాడు మనలో ఇంకా పాపము ఉన్నది.దానిని మనము అసహ్యంచుకుటునా ్న కాని అది మనపై లేదు ఎందుకనగా యేసు మనకొరకు పాపమాయెను ( 2 కొరి ంథి 5 : 21) మనము క్షమించ బడ్డాము మరియు మన అపరాధము తొలగించబడి నది.

ఇప్పుడు మరోక అగంతకుడు తన పాపములను యేసునకు ఇవ్వాలి. అతనిని చూ ద్దాము ఆతడు తన లోటివాని వలె యేసుకు అంతే సమీపములో ఉన్నాడు, కాని అ తడు తన హృదయములోని చెడును గుర్తించడము లేదు; ఆయన ఆత్మీయముగా ం ోగి అని ఒప్పుకోవడము లేదు. ఎవరి రోగి అని ఒప్పుకోగలరో వారే వైద్యుని వదద్దకు వచ్చును.

రక్షణ కఠినమా లేక సాదారణమా ? నీవు ఇప్పుడు ఉన్నదానికన్నా మంచి వాడగా కావాలి అని అనుకోకపోతె అది కష్టమే కాదు అసాధ్యముకూడా. అక్కడ అనేకులు ఉన్నారు, మతమును అవలంబించువారు మతము లేని వారు, వారు యేసును నవ ్ముటకన్నా తమను తాము నమ్ముకొంటున్నారు. యేసునకు ఎడమ వైపున ఉన్న మా ర్పు చెందని అగంతకునివలె వారు వారి పాపములోనే మరణించెదరు.

ఇప్పుడు సిలువ చుట్టూ ఉన్న సైనికులను చూద్దాము. మత్తయి 27 : 35 లో వారు ఆయనను సిలువ వేసిన పిమ్మట చీకట్లు వేసి ఆయన వస్త్రములు పంచుకొనిరి. అ

ంతట వారక్కడ కూర్చుండి ఆయనకు కావలి యుండిరి? ఇక్కడ వారు కూర్చుని చీట్లు వేయుచు మరియు కావాలి యుంటున్నారు. వారు చూస్తున్నారు కాని నిజముగా ఎవరిని చూస్తున్నారో సరిగా అర్ధము చేసుకోలేదు. ఒక పిల్లి రాజువైపు చుడవచ్చు కాని ఒక పిల్లి రాజును చూడదు అలాగే ఈ సైనికులు యేసు మరొక అపరాధి మరణ శిక్ష అనుబవిస్తునట్లు గానే చూస్తున్నారు.

సిలువ దగ్గర ఉన్న మరి యొక ముఖము శతాధిపతి ముఖము ఆయన అక్కడ ఎందుకున్నాడంటే అక్కడ సిలువ వేసిన వారిపై అతడు అధికారి కనుక ఆయన యేసు ఎలాంటి వ్యక్తి గమనించాడు, మరియు ఆయన పలికిన ప్రతి మాట విన్నాడు. మూడు గంటల అసాధారణ అంధకారము కమ్ముట మరియు యేసు చని పోయిన అదే సమయములో వచ్చిన భూకంపము ఆ ప్రదేశమునంతటినీ భయంకరముగా కుదిపి వేయుట యేసు సాదారణ వ్యక్తి కాదని అతనికి తెలియజేసినవి.' శతాధిపతి జరిగినది చూచి- ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని దేవుని మహిమ పరచెను' (లూకా 23 : 47) యేసును సిలువ వేయు భాధ్యత తీసుకున్న వ్యక్తి రక్షకుని పై తన విశ్వాసమును ఒప్పకున్నాడు. ఎంతటి అద్బుత సువార్త: ఇది ప్రభువుని సిలువ వేసిన వారి హృదయమును సహితము మార్చును; ఇది శత్రువులను స్నేహితులుగా మార్చి వేయును.

ప్రధాన యాజకులు దర్మశాస్త్రోప దేశకులు మరియు అధికారులు సిలువ వద్దనే ఉన్నారు. ' వారు ఆయనను అపహసిచుచు, 'వీడు ఇతరులను రక్షించెను, తన్ను తానే రక్షించుకోనలేడు ( మత్తయి 27 : 41- 42) వారు నిజమే చెప్పారు. ఒకవేళ యేసు తనను తాను రక్షించుకుంటే ఇతరులను రక్షించలేడు. ఆయన సర్వలోక పాపము కొరకు చనిపోవాలి. వారి మత ఆచారాలు నియమాలపై తమ నమ్మకమును ఉంచువారు, యేసును వ్యతిరేకిస్తున్నారు. వారు అందరూ వినేటట్లుగా గట్టిగా ఇశ్రాయేలు రాజుగదా, ఇప్పడు సిలువ మీద నుండి దిగిన యెడల వాని నమ్ముదుము.వాడు దేవునియందు విశ్వసించెను..... ఆయన ఇప్పడు వానిని తప్పించుసని చెప్పిరి. ( మత్తయి : 27 : 42-42) వారి మాటలు బలములేనివి, ఎందుకనగా ఒక వేళ యేసు మరణమునుండ తప్పించుకున్నా,దేవుడు ఆయనను సమాధి నుండి విడిపించినా వారు ఆయనను నమ్మారు. ఆ తీర్పు దినమున ఎవరు ఈ వేషదారులవలె ఉందురు.

సిలువ వద్ద ఉన్న మిగిలిన వారు ఆయనను ఎరిగిన వారు, వారు గలిలయనుండి ఆయనను వెంబడించిన స్త్రీలు వారు దూరముగానిలుచుండి వీటిని చూచుచుండిరి ( లూకా 23 : 49) యేసు చనిపోవుటకు కొద్ది సమయము ముందు వారు ఆయనను ఆధరించుటకు ముందుకు వచ్చిరి. (యోహాను 19: 25 -26) ఆయన మిగిలిన అన్ని పరీఓలను అధిగమించారు కాని ఎందుకు దీనికి తలవంచెను? ఆయన ఎందుకు తన శక్తిని చూపునట్లు ఆ సిలువ నుండి క్రిందికి దిగకూడదు?

అనేక సార్లు మనము కూడా ఇది ప్రశ్న అడుగుతాము: దేవుడు ఎందుకు ఏదో ఒకటి చేయడు? ఎందుకనగా ఈ గొప్ప చెడుగును ఆయన అనుమతించాడు? దానికి ఒక ఉద్ధేశము ఉన్నది. మనము కేవలము దేవుడు తన సమయములో పని చేయును అని నమ్మాలి. ఆయన పనిచేసినప్పడు అది అన్నిటిని మించిన సరైన సమయము అని మనవరకు అర్ధమగును. కనుక దేవుని యందు విశ్వాసముంచుము, ముఖ్యముగా అంధకారలోయలో పయనించినప్పడు.

# 22 సిలువలోని పాఠములు వ్రాయబడిన వ్రాత

క్రీస్తు తలకు పైగా ఆయన మీద మోయబడిన నేరము వ్రాయబడినది : “యూదుల రాజు” ( మార్కు 15 : 26) ఇది అరమాయి లాటిను మరియు గ్రీకు బాషలలో వ్రాయబడినది (యోహాను 19 : 20) కనుక దారిలో వెళ్లిన వారందరూ దానిని చదువగలరు. ఆ వ్రాత ఒక చిన్న బైబిలువలె యేసును గూర్చిన సత్యము సర్వలోకమునకు తెలిపినది. ఒక వేళ యసు మన కొరకు సిలువలో మరణించకపోతె, ఆయనకు భూమిపై రాజ్యము ఉండేది కాదు. ఆయన మరణమే మన పాపపరిహారార్ధ క్రయధనము చెల్లించి ఆ శాశ్వితమైన సాతాను రాజ్యమునుండి మనలను తప్పించి నిత్యమైన దేవుని రాజ్యములో ప్రవేశపెట్టినది.( కొలస్సీ 1: 13,14) ఆయన మరణముద్వారా మరణ స్థలము నుండి జీవస్థలము నకు వచ్చుటకు ద్వారము తెరచినది ( మత్తయి. 27 : 50,51; హెబ్రి 10 : 19,22)ఎవరైతే గొర్రెపిల్ల రక్తము ద్వారా విడిపించబడతారో వారే అక్కడికి ప్రవేశించగలరు( ప్రక. 7 : 14 ,15) కేవలము క్షమించబడిన వారే పరలోకవారసులు కాగలరు( ప్రక 5 : 9, 10).

<u>ముండ్ల కిరీటము</u>

సైనికులు ఆయనకు ఊదారంగు వస్త్రము తొడిగించి, ముళ్ల కిరీటమును ఆయన తలమీద పెట్టి, - యూదులరాజా నీకు శుభమని చెప్పి ఆయనకు వందనము చేయసాగిరి. మరియు రెల్లుతో ఆయన తలమీద కొట్టి, వందనము చేయసాగిరి. మరియు రెల్లుతో ఆయన తలమీద కొట్టి, ఆయన మీద ఉమ్మివేసి, మోకాళ్లూని ఆయనకు నమస్కారము చేసిరి. (మార్కు 15 : 16-19).

యేసు మన అవమానమును మరియు మేళననూ అనుభవించుట ద్వారా ఆయన పొందవలసిన గౌరవము మరియు ఘనత మనకు ఇచ్చెను.

మనలను ఇబ్బంది పెట్టు ముల్లు ఇక ఉన్నటికీ ఇబ్బంవి పెట్టవు ఎందుకనగా యేసు నిత్యమును ఆ ఇబ్బందులనుండ తొలగించెను. కాని మనము ఈ లోకములో ఉన్నంత కాలము ఈ ముల్లులను ఎదుర్కోవాలి ముల్లులు లేకుడా కిరీటముకానీ , సమస్యలు లేని కుటుంబముకాని , దు:ఖములేని మనవ హృదయముకానీ ఎక్కడా ఉండదు. అపోస్తలుడైన పౌలును కూడా ఈ ముల్లు కలత పర్చినది. అది నా యొద్ద నుండి తొలగి పోవలెనని దాని విషయమై ముమ్మారు ప్రభువును వేడు కొంటిని. అందుకు ‘ నా కృప నీకు చాలాను, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగు చున్నదని ’ ఆయ

న నాతో చెప్పెను (2 కొరింథి 12 : 7 -10) నీ ముల్లు ఏదైనా యేసు కొరకై కృపతో భరించుము, త్వరలో ఒక రోజురానైయున్నది ఆరోజున పాపముతో ఈ లోకానికి వచ్చిన ముల్లులు ( ఆది 3 : 18) దానిని తీసుకొని వచ్చిన పాపముతోసహా అతర్ధాన మగునని జ్ఞాపకముంచుకొనుము.

అంధకారము

ఆరవ ఘడియ నుండి ( మద్యాహ్నము) తోమ్మిదవ గడియ ( సా॥ 3 గంటలు) వరకు ఆ ప్రదేశమంతటా చీకటి కమ్మెను. తొమ్మిదవ గడియ యందు యేసు బిగ్గరగా కేక వేసి, " ఏలీ, ఏలీ, లామా సబక్తానీ?" అనగా " నాదేవా నాదేవా ననెందుకు చెయ్యి విడచితివి" (మత్తయి 27 : 45 -46) .

మధ్యాహ్నమందు, సూర్యుడు ప్రకాశించే సమయములో చిమ్మ చీకటి ఆ దేశమంతా కమ్మెను, సమీపింపరాని తేజస్సుగల దేవుడు ( 1 తిమోతి 6 : 16) యేసును విడిచి పెడుతున్నాడు. తండ్రికి మరియు కుమారునికి మధ్య ఉన్న నిత్య సంబంధము కఠిన ముగా మారిపోయినది వెలుగు చీకటిగా శాంతి బయముగా, నమ్మకము అపనమ్మ కగా సురక్షిత అసురక్షితముగా, జీవము మరణముగా మారిపోవుచున్నది. ఈ చీక టి అనే తెగులు ముగిసి పోయిన వెనుక వెంటనే పస్కా దూత దేవుని ప్రదమ సంతా నము యొక్క ప్రాణము తీయుటకు వచ్చివేసినది. ఆయన మనము జీవించుటకు త న జీవమును ఇచ్చివేసెను.

ఆయన వస్త్రము

సైనికులు యేసును సిలువవేసిన తరువాత ఆయన వస్త్రమలు తీసికొని యొక్క సై నికునికి ఒక్కొక్క భాగము వచ్చునట్లు వాటిని నాలుగు భాగములు చేసిరి, ఆయన అ ంగీనికూడా తీసికొని,ఆ అంగీ కట్టులేక పైనుండి యావత్తు నేయబడినది గనుక. ఎ ారు దానిని చింపక అది అది ఎవనికి వచ్చునో అని దానికొరకు చీట్లు వేయుదుమని యొకరితో ఒకరు చెప్పకొనిరి.

వారు నా వస్త్రములను తమలో పంచుకోని నా అంగీ కోసరము చీట్లు వేసిరి . అను లేకనము నెరవేరునట్లు ఇది జరిగెను ఇందకే సైనికులు ఈలాగు చేసిరి ( యోహా ను 19 : 23 - 24) .

యేసు వివస్త్రుడుగా చేయబడ్డాడు. ఆయన దీనిని 33 సంవత్సరాల క్రితము ప రలోక మహిమను విడిచిపెట్టి భూమిపై బాలుడుగా జన్మించిన యేసు అదే రీతిగా తన పై వస్త్రమును తీసి తన నడుమునకు తువాలు కట్టుకొని తన శిష్యుల పాదము లు కడుగుటలో చేసాడు

యేసు దరించిన కుట్టులేకుండ వేయబడిన వస్త్రము, యాజకులు ధరించు వస్త్రము . ఈ వస్త్రము యేసును సిలువ వేసే సైనికులకు ఇవ్వబడినది. అదే ఇపప్పటికినీ జరు గుచున్నది. మనమే ఆయనను సిలువ వేస్తునాన్నము, మరియు క్రీస్తు నీతి వస్త్రము

మనకే ఇవ్వబడు చున్నది. మనము యేసునందు విశ్వా సముంచినప్పుడు మన పా పము ఆయన నీతి చేత నప్పబడును. యెషయ్యా వ్రాస్తు ఆయన రోణ వస్త్రమును నాకు ధరింపజేసి యున్నాడు, నీతి అను పైబట్టను నాకు ధరింపజేసి యున్నాడు క ాగా యెహోవాను బట్టి మహానందములో నేను ఆనందించు చున్నాను. నా దేవుని బట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది.( మెష 61:10).

<u>చీల్చ బడిన తెర</u>

యేసు మరణ మందు వచ్చిన భూకంపము, దేవుని ఆలయములో పరిశుద్దస్థలము నూ మరియు దేవుని సన్నిది ఉండు అతిపరిశుద్ద స్థలమును వేరుచేయు దళ్చిరి తె రను పై నుండి క్రిందికి రెండుగాచీల్చెను(మత్తయి 27 : 51) అదే భూకంపము విశా ్వసులైన అనేకుల సమాదులను తెరచి నిద్రించిన అనేక మంది పరిశుద్దుల శరీరము లుతెరిచి తరువాత పరిశుద్ద పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి ( మత్తం యి 27 : 52-53).

యేసు మరణమే దేవుని దగ్గరకు మార్గమును మరలా తెరచినది- ఈ మార్గము ఆ దాము ఏదేను నుండి గెంటివేయబడినప్పడు మూయబడినది.(ఆది 3 : 22 -24) బైబిలులో ' సహోదరులారా, యేసు మనకొరకు ప్రతిష్టించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పర చబడినది యునైన మార్గమును, ఆయన రక్తము వలన పరిశుద్దస్తలమున ప్రవేశిం చుటకు మనకు ధైర్యము కలిగి యున్నది." ( హెబ్రీ 10 : 19,20).

దేవునికిని మరియు మనకునూ మధ్య తెర ఆయన నుండి మనలను దూరము చేసి న పాపమును సూచిస్తుంది, కాని యేసు మన పాపములను తన పై వేసుకొనప్పడ ు ఆ తెర ఆన శరీరముగా మారిపోయినది. మేలు దేమము సిలువలో చీలంచబడిన ప్పడు దేవాలయపు తెరకూడా చినిగిపోయింనది. మన పాపములు ఆయనను మ రనమునకు అప్పగించిగా, దేవునికినీ మనకునూమధ్య అడ్డు తెర తోలగించబడిన ది. ఆయన మరణము దేవునికి మనకును మద్య మార్గమును తిరిగి తెరచినది.

ఆత్మీయముగా పాపమును బట్టి చనిపోయిన మనము యేసు మనకొరకు చనిపో వుట వలన జీవించినాము. ఆయన పునరుత్థానమ వలన మనము ఆ పరిశుద్ధప ట్టణములో ప్రవేశించి దేవుడు , యేసు మరియు పరలోక దూతల సమక్షములో ఆ నందించెదను ( హెబ్రీ 12 : 22 -24).

<u>రక్తము మరియు నీరు</u>

రోమా సైనికుల ఆదీనములోనుండి ఎవరైనా ఖైదీలు పారిపోతే ఆ సైనికుడు చంప బడతాడు (అపొ 12 : 18 - 19) అది వారి నియమము. ఒకవేళ సిలువ వేయబడిన ఖైదీ ఆ సిలువ నుండి క్రిందకు దించే సమయములో పారిపోయె స్థితిని తప్పించుక ోవాడానికి వారిని అక్కడే చంపి వేస్తారు (అపొ 27 : 42) అది ధృఢ పర్చుకోవడా

నికి యేసు చనిపోయాడా లేదా అని చూడటానికి ఒక్క బల్లెము తీసుకుని ఆయన ప్రక్కలో పొడవగా వెంటనే నీరు మరియు రక్తము వారినది ( యోహా 19 : 34) సైనికులు సిలువ వేయుటలో నిశ్నార్థులు వారు ఏ గాయము తట్టు కొనబడినవో ఏ యాగములు ప్రాణహీనియో ఎరిగినవారు.యేసు పొందిన గాయము ప్రాణహానిన తపిప్పంచుకోనలేదు.

ఏసు రక్తము మనలను నీతిమంతులుగా తీర్చను, యేసు రక్తమే మనలను దేవునితో పాటుగా మంచివానిగా నిలుపును నీరు, యేసు ఆత్మ మనలో నివసించులాగున శుద్ధిచేయునది; అది మనలను వాక్యమనే నీటితో కడగి వేయును ( ఎఫె. 5: 25).

నీతిమంతులుగా తీర్పు తీర్చబడుట ఒక నిమిషములో జరుగుపని మనము యేసునందు విశ్వాసముంచిన క్షణమునే దేవునితో పాటుగా మంచి వారముగా మర్చబడందరు (రోమా 3 : 21 -24, 28) అదే సమయములో నిత్యజీవమనే బహుమానవు పొందుదము ( యోహా. 5 : 24). మరియు అదే సమయములో దేవుని నీతి మనకు అనుగ్రహింపబడును తప్పిపోయిన కుమారుడు పాపములో నివసించినా మరుమనస్సు పొందినప్పుడు నివసించినా మారుమనస్సు పొందినప్పుడు ఇంటిలో చేర్చుకొనబడినప్పుడు ప్రభువు కూడా మారుమనసు పొందినప్పుడు ఇంటిలో చేర్చుకొనబనప్పుడు, ప్రభువు కూడా మారుమనస్సు పొంది న పాపిని తన తిరిగి ఆహ్వానించుకొని పరిశుద్ధా వస్త్రమును మన బుజములపై కప్పను.నీతి మంతులుగ తీర్చుతీర్చబడినప్పుడుమనము పూర్తిగా నీతి మంతులు (2 కొరింది 5 : 21 ) ఈ నీతి మనలో లేదు అది యేసులో ఉన్నది. మనము యేసును కలిగియుంటే దేవుడిచ్చు పరిపూర్ణ నీతి ఉచితముగా యుందుము.

# 23 యేసు సమాధిలో విశ్రమించుట

మొదటి 500 సంవత్సరములకాలములో సగంము,ఈస్టరు సందర్భములో యేసు సమాధిలో విశ్రమించిన దినమును మహాసబ్బాతు దినముగా ఆయరించినది. యేసు సిలువలో మరణము ద్వారా సంపాదించిన విజముగా ఈ విశ్రాంతి దినమున ం ఆయచరించే వారు హెబ్రీ పత్రికా కారుడు, మనము ఆ విశ్రాంతిలో ప్రవేశించుచున్నాను అని వ్రాసెను ( హెబ్రీ 4 : 3).

ఐగుప్తు బానిసత్వమునుండి విడిపించబడనది హెబ్రీయులు వాగ్ధాన దేశములోనికి వెళ్లునప్పడు విశ్రాంతిని కానాను వారినిఅందిచలేదు.ఆ వాగ్ధాన విశ్రాంతి భవిష్యత్తులో జరుగవలెను యోహోషువా వారికి విశ్రాంతి కలుగ జేసేను విశ్రాంతిని కానాను వారికి అందిచలేదు.

యేసులోనే మన సమస్యలన్నిటికీ విశ్రాంతి దొరును.యేసు సిలువలో మనకొరకు మరణించెనని అంగీకిస్తే మన బుజములపై ఉన్న అపరాధము క్రిందుకు దొర్లిపోయి ం కొండ పై నుండి ఆయన సమాదిలోనికి పడిపోయి ఇప్పటికీ తిరిగి రాకుండా సమాదిచేయబడును. అప్పడు మనము నిజ విశాంత్రిని మనము అనుభవించెదము.

ప్రభువు సృష్టి పని అంతటినీ ముగించిన తరువాత, ఇది మంచిది, ఇది సమప్తమనది. అని చెప్పి, సబ్బాతు దినము విశ్రమించెను ( అది 2 : 1-3) మరియు ఆదాము, అవ్వకూడా విశ్రమించెను. ఆయన సృషిని అభివృద్ధి చేయగలిగినది ఏదీ లేదు, దానికి వారు చేయదగిన ఏదిలేదు. వారు చేయదగలిగినదాల్లా దానిని బట్టి దేవుని స్థుతిఁచి, అనుబవించి మరియు విశ్రంమించుటే.

సబ్బాతు ఎలాగు పనిచేయనవసరములేని విశ్రాంతిదినమో అలాగే యేసునందు విశ్వాసముంచిన వారు ఆయన పూర్తిచేసిన పనిలో విశ్రమించెదరు. రక్షణను పొందుటకు మనము చేయగలిగినది ఏది లేదు ఎందుకనగా యేసు దాని కొరకు చేయవలసిన దెల్లా మనకొరకు చేసివేసెను. మనము చేయగలిగినది ఈయన పూర్తి చేసిన పనిలో విశ్రమించుటే. అదే నిజమైన విశ్రాంతి.

# 24 యేసు యొక్క కాలీ సమాధి

ఈ భూమంతా లక్షల మంది సమాదులు గల స్మశానము ఈ ప్రపంచము మనము కొద్దిగా సంతోషములు విడిచి, మృతుల ప్రక్కపరుండు పెద్ద స్మశాన వాటికిజీవితవ ు మన స్వంత భూస్థాపన కొరకు వెల్లి ప్రయానము. మానవుడు అనేకమైన వాటిని జయించాడు.కాని మరణాన్ని కాదు.

ప్రపంచములో అనేక మత నాయకులు కలరు కానీ వారందరూ మరణము దగ్గర ఓడిపోయారు. కేవలము ఒక్కరే మరణము నుండి తిరిగి జీవించారు ఆయన యేసు క్రీస్తు మన ప్రభువు మరణము నుండ తిరిగి లేచినప్పడు పాపము మరియు మరణముల పట్టికలను మార్చి వేసెను. రక్షింపబడిన వారు ఇపడు పాడే పాట 'ఓమరణమా నీముల్లెకడా' ఓ మరణమా నీ విజమెక్కడ.

పౌలు ఈ పత్రికు క్రీస్తు మరణ పునరుత్థానములు జరిగిన 25 సంవత్సరములకు కొరింధులో ఉన్న సంఘమునకు వ్రాసేటప్పటికి పునరుత్థానుడైన క్రీస్తును చూచిన వందలమంది ఇంకా బ్రతికే యున్నారు. ఈ లోకములో జీవించి మరియు మరణించిన మరే వ్యక్తి గురించి అయినా ఇలాగున చెప్పబదు.ఒక వేల ఒక వ్యక్తి ఒక చేతిలో సారాయి రెండవ చెతిలో సిగరెట్టు కూడా ప్ర భావ వంతముగా అని పించును.

మరణము జయించ బడినది, మరియు మూడవరోజన మరణము నుండి లేచిన యేసు తనకు వెంబండించు వారితో 'నేనుజీవించి యున్నాను కనుక మీరునూ జీవించెదరు ( యోహా 14 : 19) అని అంటునారు. ఆయన మరలా, నేను జీవించు వాడను, మృతుడవైతివి గాని ఒదిగో యుగయుగములు సజీవుడపై యున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వధీనములో ఉన్నవి. ( ప్రక 1: 18) ఆరాభటముతోను ప్రధాన దూత శబ్ధములోను దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు తిరిగివచ్చును, క్రీస్తు నందుండి మృతులైనవారు మొదటలేతురు. ( 1 థెస్సలో 4 :16)

పరివుద్దగ్రంధమంతటా యేసు పునరుత్థానమును గూర్చి చిన్నచిన్న విషయాలు చెప్పబడుచునే యున్నవి. ఆధికాండము 22 ఇస్సాకు కధలో ఆయన మూడురోజులు మరణ శిక్ష క్రింద ఉన్నాడు కాని ఆయన పునరుత్థానమైనట్లుగా ఆయన మరనము నుండి రక్షించబడ్డాడు(మెబ్రి 11 :19).

అదే అదికాండములో యోసేపు కథలో మిగిలిన ఇద్దరితోపాటుగా యేమని తప్పుకై నిందించబడి శిక్షించబడాడడు. యేసును పోలినట్లుగా అతనితో ఉన్న ఇద్దరిలో ఒ కరు రోఇంచబడ్డారు మరోకరు నశించి పోయారు. యోసేపు తరువాత ఆ గుంట నుండి లేపబడి గొప్పరాజు సముఖమునకు హెచించబడ్డారు ఆప్రదేశమునుండి ఆ యన తన ప్రజలందరికీ రక్షణను అందించాడు.

యోన కూడా పునరుత్థాన అనుబవమును కలిగియున్నాడు లతని దేవుని కోపము ను బలియాగముతో తగ్గించాడు, మరియు ఆయన మూడువ రోజు తిరిగి జీవము ను పొందుకున్నాడు. దానియూలు కు కూడాపునరుత్థాన అనుబవమును కలిగి య ంనానడు.దౌషముతో ఆయన ఆకలిగొనిన సింహాల బోనులో వేయబడి దానిపై మ ంద్ర వేయబడినది కాని ముద్ర తొలగించబడినది మరియుఆయన సజీవుండుగా బ యటకు వచ్చివేసాడు.

యేసు ఉంచబడన సమాజదికూడా ముద్రవేయబడి కాపలా పెట్టిబడినది ( మత్తయి ం 27 : 62 - 66) కాని మూడవ రోజున ‘ ఇదిగో ప్రబువు అప్పుడు పరలోకమునుం డి దిగివచ్చి, రాయి పొర్లించి దాని మీర కూర్చుండెను, అప్పుడు మమా భూకంపమ ం కలిగెను. ఆ దూత స్వరూపము మెరుపు వలె నుండెను, అతని వస్త్రము హిమమం త తెల్లగా ఉండెను. అతనికి భయపడుట వలన కావలివారు వణికి చచ్చిన వారివ లె నుండిరి. 9 మత్తయి 28 : 2-4)

యేసు తన మరణ పునరుత్థానముల ద్వారా మనకొరకు దేవుని యొద్దకునూ మర లా జీవమునకు మార్గమును తిరిగి తెరిచెను. అందుకనే ఆయన మరణమునుండి లేచిన తరువాత - సమాధులలో నుండి బయటకు వచ్చి ఆయన లేచిన తరువాత పరివుద్ద పట్టనములో ప్రశేశించిరి( మత్తయి 27 : 53) యేసు మరణ మరయు పు నరుత్థానములు దేవునితో మనకు నిత్య గృహమును అనుగ్రహించును. రోము పట్ట ణము నకు 15 మీటర్లు అడుగున భూమిలో దాదాపు 1000 కిలో మీటర్ల సొరంగవ ు కలదు. అవి పట్టన నిర్మాణము చేయుటకు కావలసిన రాళ్లకొరకు చేయబడినవి. ఈ సొరంగములలో క్రైస్తవులు తమవారు చనిపోయినప్పుడు పాతిపెట్టుటకు ఉప యోగించేవారు. రోమీయులు తమ చనిపోయిన వారిని కాలి వేసేవారు కాని క్రైస్త వులు అంత్యదినమున పునరుత్థానము కలదనే విశ్వాసమును సూచించే విధముగా భస్థాపన చేసేవారు రోమా క్రింద ఉన్న 42 స్మవానములో ఆ స్మశానము చివర 6 0 మీటర్ల ఎడములో ఒక ప్రార్థనా స్థలము ఏర్పర్చుకొని అక్కడి రహస్యముగా ర క్షిం చబడే క్రైస్తవులు దేవునికి స్తుతి గానములు వారందరూ ఒక్కసారిగా ఆయన తిరిగి లేచెను అని అరిచేవారు.

# 25 గలిలయలో యేసు

ఆయన పునరుత్థానము వెంటనే యెరూషలేములోని మేడగదిలో యేసు తన శిష్యులను కలిసెను, మరియు సర్వలోకమునకు సువార్తను తీసుకొని వెల్లుడని ఆజ్ఞాపించెను కాని వారు ఇతరులకు రోణను అందించుటకు ముందు వారు దానిని గుర్చి చేసుకొనుటకు, ప్రభువు వారితో ' మీకు సమాధానము కలుగునుగాక' అని చెప్పి వారకి తన చేతులను మరియు ప్రక్కను చూపెను ( యోహాను 20 :20).

మనకు శాంతి మొదట, మనము యేసు గాయములన చూచి ఆయన మన పాపములకొరకు సిలువ వేయబడి మరణించెనని అర్ధము చేసుకున్నప్పుడు వచ్చును. ' మనము పాపులమై యుండగా, క్రీస్తు మనకొరకు మరణించెను' ( రోమా 5 : 8) యేసు తమ పాపముల కొరకైన క్రయధనమును పూర్తిగా చెల్లించనని ఎవరు తెలుసుకుంటారో వారికి సమాదానము కలుగును. వారు దేవుని శిక్షా విధి క్రింద ఎంతమాత్రము లేరుకనుక వారి హీదయములలో సమాధానము కలుగును గాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నాను' అని చెప్పెను ( యోహాను 20 : 21.).

యేసు మొదట ఇచ్చు సమాధానము లోతైన సమాధానమ ఈ రెండవ సాధానము మిమ్మును ఇంకా లోతునకు తీసుకొని వెల్లును,ఎందుకనగా నీ స్నేహితులు మరియు బందువులు దానిలో లేకుండా నీకు మాత్రమే వచ్చు రోణ అనే మొదటి ఎ సమాదానము అనుబవించుటకు కష్టముగా నుండును. మొదటి సమాదానము నీవు ఇతరులకు ఈ రక్షను పంచినప్పుడు వచ్చేది. యేసు ఒక్కడ వెల్లి ఈ రక్షణను ఇతరులకు పంచుము అని ఆజ్ఞపిచున్నాడు.

కాని నీవు నాకు ఇతరులకు సువార్త నుంచే బలములేదని మరియు ఏమి చెప్పాలో నాకు తెలియదని అడ్డు చెప్పచున్నావు మరియు ఏమా చెపాలో నీకు తెలియదని అడ్డు చెప్పచున్నావు.

అది యేసుకు తెల్సు అందకే నీ పరిచర్యకు కావలసిన పరలోక వక్తిని అనుగ్రహిస్తున్నారు ఆయన నీపై గాలిని ఊది; పరిశుద్దాత్మను పొందకొనుము అని అటున్నారు

దేవుని ఆత్మ నీలో నిండి యుండి రక్షణ ను ఇతరులకు అందించుటకు సమరించులాగున ప్రార్ధించండి. ఎప్పడైతే నీవు యేసుకొరకు ఆత్మలను రక్షిస్తావో అప్పడు నీ

హృదయములో సంతోష సమాధానములు పొర్లిపారును. యేసు ఇంకా చెబుతూ మీరు ఎవరి పాపములు క్షమితురో అవి వారికి ఓఇంపబడును, ఎవరి పాపములు మీరు నిలిచియుండనిత్తురో అవినిలిచియుండును'( యోహాను 20 : 23).

నీకు తెలిసిన వారికి యేసు ప్రజలందరి పాపములనిమిత్తము సిలువలో మరణించె నని చెప్పినప్పుడు వారు అంగీకరిస్తే వారు ఓమించబడుదురని యేసుఇక్కడ చెబుత ఎన్నారు. దానిని మరోక వైపున నీకు తెలిసిన వారికి దేవుని క్షమాపనను గూర్చిన స ంవార్తను నీవు చెప్పక పోతే వారు మరెవరి వలననూ వనలేరు కనుక వారి పాప ములు క్షమించబడవు. ఈ భాధ్యత నీదే ప్రభువు ఇచ్చిన బలముతో వెల్లుము మరియ ు ఆయన మందలోనికి ప్రజలను చేర్చుము.

యేసు పునరుత్థానము తర్వాత తన శిష్యులతో ఆరు వారములు భూబిపైనే ఉన్నారు . దానిలో ఎక్కు సమయము తాను శరీరము తో ఉన్నప్పుడు ఎక్కువ పరిచర్య చేసిన గలిలయలో గడిపెను. యేసు తాను పునరుత్థానుడైనాడని అందరూ విశ్వసించుట కు అవసరమైనంత కాలము భూమిపై యున్నారు.

మొదటిగా యేసు తన పదకొండు మంది శిష్యులమధ్య విడిపోయిన బంధములను కలప వలసి యున్నది.ఆ సమూహములో ముఖ్యమైన సువార్తకుడుగా ఉండుటకు ఎన్నుకొనబడిన పేతురు పూర్తిగా తప్పిపోయాడు. మూడు పర్యాయములు నేను యే సును ఎరుగనని అది నిరూపించుటకు ఒట్టుకూడా పెట్టు కోవడానికి సిద్దపడ్డాడు. వెంటనే తాను చేసిన దానికి పేతురు పశ్చాత్తాపపడి బిగ్గరగా ఏడ్చాడు. గలలయల ో యేసు కొరకు ఎదురు చూచెప్పుడు పేతురు, యోహాను, యాకోబు, తోమ, నతా నియేలు మరియు ఇద్దరు శిష్యులు రాత్రివేళ చేపల వేటకు వెల్లారు కాని ఏది వారికి దొరకలేదు. ( యోహ 21)

తరువాత రోజు ఉదయమునే ఒకరు ఒడ్డునుండి, ఏవైనా చేపలు కలవా అని అడు గగా లేదు అని వారు జవాబిబ్బారు. ఒడ్డున ఉన్న వ్యక్తి దోనే కుడిప్రక్కను వల వేయు డి మీకు దొరుకునని చెప్పెను. ఆ జాలరులు ఒకరి ముఖము ఒకరు చూచుకున్నారు, మరియు దోనె కుడి వైపున వలలు వేసారు. వారు కోల్పోయే దేమీలేరు. వారిన ఆశ ్చర్యపర్చే రీతిగా వల చినిగిపోయే రీతిలో పెద్ద చేపలును వారు పట్టుకున్నారు.

యెహాను ఒడ్డున వున్న వ్యక్తిని చూపుతూ పేతురుతో ఆయన ప్రభువు సుమీ అన్నాడ ు వెంటనే పేతురు నీలిలోనికి దూకి ఒడ్డునకు ఈదుకుంటూ వచ్చెను. ఒక వేళ ఆయ న రక్షకుని విడిచివేసినా, ఆయనతనను కోపగించుకొనడు అనే గొప్ప నమ్మకము ను పేతురు కలిగియున్నాడు. పేతురు ఒడ్డునకు వచ్చినప్పుడు యేసు ఆహారము తీస ుకొనుము అని ఆహ్వానిచారు.

వారందరూ తిన్న తరువాత, పేతురు బ్లెడ్ షుగరు సరిచేయబడిన తరువాత యేసు పేతురుని మూడు సార్లు యేసును ఎరుగనని చెప్పాడు అని అడిగెను. పేతురు మ

ాడు సార్లు యేసును ఎరుగని చెప్పాడు, ఇప్పుడు మూడుసార్లు యేసుపై తనకున్న ప్రే
ఎమను ఒప్పుకోవడముద్వారా ప్రభువుతో తన సంబంధమును తిరిగి సరిచేసుకొ
నుటకు గొప్ప అవకాశము దొరికినది. మొదటి సారి ఒప్పుకున్న తర్వాత పేతురుతో
యేసు ' నా గొర్రెపిల్లలను మేపుము ' అన్నారు, రెండవసారి తర్వాత ఆయన, నాగొర్రె
ంలను కాయుము అన్నాడు, మూడుసారి తర్వాత ఆయన నా గొర్రెలను మేపుము అ
న్నారు. పేతురు మరలా నియమింపబడ్డాడు మరియు పండ్రెండు మందిలో మరలా
ఒకడుగా చేర్చబడ్డాడు.

శిష్యులు వలను ఒడ్డునకు లాగిన తర్వాత చేపలను లెక్కపెట్టిరి. అవి 153. ఆ సమయ
ంములో ప్రపంచములోని రారాల ప్రజలను సంగము తన రాజ్యమనే వలలో పట్టుకో
నున్నదని తెలియ చేస్తున్నది. ( మత్తయి 13 : 47)

మీ జీవితములు కొన్ని సందర్భములలో ఒడ్డునకు వచ్చేప్పటికి నీ కష్టమును ఇతరుల
కు చూపడానికీ ఏదీ ఉండదు.కాని అక్కడ గుర్తు తెలియనవ్యక్తి నీకొరకు ఎదురు చ
ూస్తున్నారు. ఆయన నీవు ఏమి చెయ్యాలో చెబుతారు, ఆయన మాటను నీవు వెంబ
డించినట్లయితే నీ జీవితములో అత్యున్నతమైన స్థానము పొందుకుంటావు. అప్పుడు
నీవు ఆ గుర్తుతెలియని వ్యక్తి యేసే అని గ్రహించుకుంటావు. ఆయన తనతో భోజ
నము చేయుటకు రమ్మని ఆహ్వానిస్తారు. ఆయన నీవు ఎంతో కష్టపడ్డావని మరియ
ు ఆలసిపోయావని ఎరిగిన వాడు నీవు తిని మరియు విశ్రమించిన తర్వాత ఆయన
ను వెంబడించమని ఆలోచనలు కలిగియున్నారని కలతపడవలసిన అవసరములే
దు, నీ పని ఆయనను వెంబడించుటే.

పరిపూర్ణమైన మరియు సుఖవంతమైన జీవితమును జీవించుట లోని రహస్యము
యేసును వెంబడించుటే. దానికి నీవు చెల్లించవలసినది పేతురు చెల్లించిన ( యో
హ 21 : 18. 19; 2 పేతురు 1: 13-15) - నీవు చెల్లించేది నీకు వచ్చు నిత్యమైన బహు
మానముతో పోల్చితే చాలా తక్కువ.